# సూర్య

జాతీయ తెలుగు దినపత్రిక

తెలుగు

CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | మంగళవారం 04 మార్చి, 2025 | సంపుటి : 04 / సంచిక : 31/ పేజీలు : 8 / వెల : రూ.5/-




ఈఏపీసెట్‌కు ఏపీలో పరీక్ష కేంద్రాలు ఔట్..



## ప్రమాదంలో... ప్రజాస్వామ్యం..!!

గ్లోబల్ ర్యాంకింగ్స్ విడుదల.. భారత్‌లో లోపభూయిష్టం!

- 167 దేశాల్లో ప్రజాస్వామ్యాన్ని కొలిచి "డెమోక్రసీ
- ఇండెక్స్ 2024" జాబితా రూపొందించింది
- ఆసియా దేశాల్లో బలహీనంగా ప్రజాస్వామ్యం..
- యుద్ధంతో ప్రజాస్వామ్యం పతనం..

ప్రపంచంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడింది. "ది ఎకనమిస్ట్" కు చెందిన ఎకనమిస్ట్ ఇంటెలిజెన్స్ యూనిట్ ఈ విషయాన్ని వెల్లడించింది. ప్రతియేటా ఈ సంస్థ ప్రపంచంలోని 150కి పైగా దేశాల్లో వివిధ విధానాలను అనుసరించి ఆయా దేశాల్లో ఉన్న ప్రజాస్వామ్యాన్ని కొలిచి.. అక్కడున్న పరిస్థితుల ప్రకారం ర్యాంకులు ప్రకటిస్తోంది.

2006 నుంచి కొనసాగిస్తున్న ర్యాంకులు ప్రకటిస్తున్న ఈ సంస్థ గత ఏడాది 167 దేశాల్లో ప్రజాస్వామ్యాన్ని కొలిచి "డెమోక్రసీ ఇండెక్స్ 2024" జాబితా రూపొందించింది. సున్నా నుంచి 10 వరకు స్కోర్ పెట్టి అత్యధిక స్కోర్ సాధించిన దేశాలకు ఉత్తమ ప్రజాస్వామ్యం కల్గిన దేశాలుగా టాప్ ర్యాంక్ ఇచ్చింది. గత 16 ఏళ్లుగా మొదటి ర్యాంకులో కొనసాగుతున్న నార్వే ఈసారి కూడా 9.81 పాయింట్లు సాధించి మొదటి స్థానంలో నిలవగా, ఆ తర్వాతి స్థానంలో న్యూజీలాండ్, స్వీడన్ దేశాలు నిలిచాయి. అలాగే ఇండెక్స్‌లో తక్కువ స్కోర్ చేసిన దేశాలను చెత్త ప్రజాస్వామ్య దేశాలుగా పేర్కొంది. ఆ జాబితాలో భారత పొరుగు దేశాలు పాకిస్తాన్, బంగ్లాదేశ్, అఫ్ఘనిస్తాన్ ఉన్నాయి. ఈ దేశాల్లో ప్రజాస్వామ్య విలువలు నానాటికీ క్షీణిస్తున్నాయని కూడా ఈ నివేదిక పేర్కొంది. ..2లో..

## గంజాయి నిర్మూలన కోసమే ప్రత్యేకంగా..
# 'ఈగల్' వ్యవస్థ..!!

గత ప్రభుత్వ హయాంలో గంజాయి సాగు, రవాణా విచ్చలవిడిగా జరిగింది

- ఐజీ స్థాయి ఐపీఎస్ అధికారిని విభాగాధిపతిగా నియమించి..
- 'ఈగల్'కు బడ్జెట్‌లో ప్రత్యేక కేటాయింపులు చేశాం
- రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి జిల్లాలో ఒకటి చొప్పున 26 నార్కోటిక్ సెల్స్ ఏర్పాటు చేశాం
- 11వేల ఎకరాల గంజాయి సాగును 100 ఎకరాలకు నియంత్రించాం
- రాష్ట్రవ్యాప్తంగా 7 మండలాల్లోని 375 గ్రామాల్లో 20 హాట్‌స్పాట్‌లను గుర్తించాం
- 359 కుటుంబాలు ఇప్పుడు గంజాయికి బదులు ఇతర పంటలను పండిస్తున్నారు
- ఏపీలో గంజాయి సాగు కన్నా రవాణా ఎక్కువగా జరుగుతోంది
- అంతర్గత సమన్వయ సమావేశం కోసం స్టేట్ లెవల్ కమిటీ ఏర్పాటు చేశాం
- విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఆధ్వర్యంలో స్కూళ్లలోనూ ఈగల్ కమిటీలను ఏర్పాటు
- ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో ఏపీలో 44 డీఎడిక్షన్ సెంటర్లు ఉన్నాయి
- ఏపీ హెూంశాఖ మంత్రి వంగలపూడి అనిత

2లో



**అమరావతి:** గత ప్రభుత్వ హయాంలో గంజాయి సాగు, రవాణా విచ్చలవిడిగా జరిగిందని ఏపీ హెూంశాఖ మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమయంలో గంజాయి, డ్రగ్స్‌ను నియంత్రించేందుకు తీసుకుంటున్న చర్యలపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఆమె సమాధానమిచ్చారు. గంజాయి నిర్మూలన కోసమే ప్రత్యేకంగా 'ఈగల్' వ్యవస్థను ఏర్పాటు చేశామన్నారు. ఐజీ స్థాయి ఐపీఎస్ అధికారిని విభాగాధిపతిగా నియమించి.. 'ఈగల్'కు బడ్జెట్‌లో ప్రత్యేక కేటాయింపులు చేశామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి జిల్లాలో ఒకటి చొప్పున 26 నార్కోటిక్ సెల్స్ ఏర్పాటు చేశామని అనిత తెలిపారు. "11వేల ఎకరాల గంజాయి సాగును 100 ఎకరాలకు నియంత్రించాం. రాష్ట్ర వ్యాప్తంగా 7 మండలాల్లోని 375 గ్రామాల్లో 20 హాట్‌స్పాట్‌లను గుర్తించి సాగు లేకుండా చేశాం. గంజాయి సాగుకు అలవాటుపడిన కుటుంబాలకు




## ఊళ్లు కట్టడం కాదు..
# నిధులు ఊడ్చేశారు

- జగనన్న కాలనీలకు విద్యుత్ పనుల టెండర్లలో ఇష్టారాజ్యం
- రూ.500 కోట్ల మేర దుర్వినియోగమైనట్లు అంచనా
- ఇప్పటికే గుత్తేదారులకు రూ.1,815 కోట్ల చెల్లింపు
- మెటీరియల్ ధరల్లో గరిష్ఠంగా ఐదు రెట్లు అదనం



'కాలనీలు కాదు.. ఊళ్లే వస్తున్నాయి' జగన్ అధికారంలో ఉన్నప్పుడు ఆయన నోటివెంట పదేపదే వినిపించిన మాటలివి. జగనన్న హౌసింగ్ కాలనీలకు (జేహెచ్‌సీ) విద్యుత్ వెలుగులు కల్పించే పనుల్లో రూ.500 కోట్ల మేర దుర్వినియోగమైనట్లు ప్రాథమికంగా అధికారులు అంచనావేశారు.

**అమరావతి** : 'కాలనీలు కాదు.. ఊళ్లే వస్తున్నాయి' జగన్ అధికారంలో ఉన్నప్పుడు ఆయన నోటివెంట పదేపదే వినిపించిన మాటలివి. జగనన్న హౌసింగ్ కాలనీలకు ..2లో..



## తమిళనాడుపై కత్తి వేలాడుతోంది..!

వెంటనే పిల్లల్ని కనండి!

తమిళ ప్రజలకు సీఎం స్టాలిన్ పిలుపు

తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్, కేంద్రం చేపడుతున్న లోక్‌సభ స్థానాల పునర్విభజన వల్ల రాష్ట్రానికి నష్టం వాటిల్లే అవకాశం ఉందని హెచ్చరించారు. జనాభా ఆధారంగా సీట్ల పునర్విభజన జరిగితే తమిళనాడుకు సీట్లు తగ్గే ప్రమాదం ఉందని, దీన్ని నివారించేందుకు కొత్తగా వివాహం చేసుకున్న వారు వెంటనే పిల్లలను కనాలని కోరారు. ఈ డీలిమిటేషన్‌పై చర్చించేందుకు మార్చి 5న అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేశారు.

కొత్తగా పెళ్లైన వాళ్లు వెంటనే పిల్లల్ని కనాలని తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ పిలుపునిచ్చారు. తమిళనాడుపై కత్తి వేలాడుతోందని, పిల్లల్ని ఎక్కువగా కనకపోతే రాష్ట్రం రాజకీయంగా తీవ్రంగా నష్టపోతుందని కూడా స్టాలిన్ తమిళ ప్రజలను హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం లోక్‌సభ స్థానాల పునర్విభజన చేపడుతున్న నేపథ్యంలో స్టాలిన్ ఈ వ్యాఖ్యలు చేశారు. జనాభా ప్రతిపదికన లోక్ సభ నియోజకవర్గాలను పునర్విభజన చేయాలని కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం భావిస్తోంది. కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న ఈ లోక్ సభ నియోజకవర్గాల డీలిమిటేషన్ వల్ల ..2వ పేజీలో

## త్వరలో మెగా డీఎస్సీ ద్వారా...
# 16,347 టీచర్ పోస్టుల భర్తీ

మన బడి-మన భవిష్యత్తు.. నినాదంతో ఉపాధి హామీ కింద దశల వారీగా వాటిని నిర్మించేందుకు చర్యలు తీసుకుంటాం.

రాష్ట్ర వ్యాప్తంగా స్కూళ్ల ప్రహరీ గోడలను పూర్తిచేయాలంటే రూ.3వేల కోట్లు ఖర్చు అవుతుంది

మన బడి-మన భవిష్యత్తు.. నినాదంతో ఉపాధి హామీ కింద దశల వారీగా వాటిని నిర్మించేందుకు చర్యలు తీసుకుంటాం

- డ్రగ్స్ వద్దు బ్రో'.. అనే క్యాంపెయిన్‌ను ఈ ప్రభుత్వం చేపట్టింది...ప్రతి పాఠశాల, కాలేజీల్లో 'ఈగల్' బృందాలు ఏర్పాటు
- పేరెంట్-టీచర్ మీటింగ్‌లో ఇచ్చిన స్టార్ రేటింగ్ ఆధారంగా మౌలిక సదుపాయాల కల్పనకు ప్రణాళికలు వేస్తున్నాం
- గత ప్రభుత్వం హయాంలో 117 జీవోతో నిరుపేదలకు విద్యను దూరం చేశారు
- దీనికి ఓ ప్రత్యామ్నాయంపై సభ్యులతో చర్చించాలని నిర్ణయించాం..సభ్యుల సలహాలు తీసుకుని ముందుకు వెళతాం
- రంపచోడవరం నియోజకవర్గంలో 80 పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నాం
- పాఠశాలల వద్ద సీసీ టీవీలు, లైటింగ్ ఏర్పాటు చేస్తాం.. : విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్

ఏపీ అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల్లో భాగంగా పాఠశాలల్లో ప్రహరీల నిర్మాణం, డీఎస్సీపై సభ్యులు అడిగిన పలు ప్రశ్నలకు విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ సమాధానమిచ్చారు.

**అమరావతి :** ఏపీ అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల్లో భాగంగా పాఠశాలల్లో ప్రహరీల నిర్మాణం, డీఎస్సీపై సభ్యులు అడిగిన పలు ప్రశ్నలకు విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ సమాధానమిచ్చారు. మెగా డీఎస్సీ ద్వారా 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి త్వరలోనే ప్రకటన విడుదల చేస్తామని చెప్పారు. "రాష్ట్ర వ్యాప్తంగా స్కూళ్ల ప్రహరీ గోడలను పూర్తిచేయాలంటే రూ.3వేల కోట్లు ఖర్చు అవుతుంది. మన బడి-మన భవిష్యత్తు.. నినాదంతో ఉపాధి హామీ కింద దశల వారీగా వాటిని నిర్మించేందుకు చర్యలు తీసుకుంటాం. 'డ్రగ్స్ వద్దు బ్రో'.. అనే క్యాంపెయిన్‌ను ఈ ప్రభుత్వం చేపట్టింది. ప్రతి పాఠశాల, కాలేజీల్లో 'ఈగల్' బృందాలను ఏర్పాటు చేస్తున్నాం. పేరెంట్-టీచర్ మీటింగ్‌లో ఇచ్చిన స్టార్ రేటింగ్ ఆధారంగా మౌలిక సదుపాయాల కల్పనకు ప్రణాళికలు వేస్తున్నాం. గత ప్రభుత్వం హయాంలో 117 జీవోతో నిరుపేదలకు విద్యను దూరం చేశారు. దీంతో 12 లక్షల మంది విద్యార్థులు విద్యకు దూరమయ్యారు. దీనికి ఓ ప్రత్యామ్నాయంపై సభ్యులతో చర్చించాలని నిర్ణయించాం. సభ్యుల సలహాలు తీసుకుని ముందుకు వెళతాం. రంపచోడవరం నియోజకవర్గంలో 80 పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నాం. పాఠశాలల వద్ద సీసీ టీవీలు, లైటింగ్ ఏర్పాటు చేస్తాం. 'లెర్నింగ్ ఎక్స్‌లెన్స్ ఆఫ్ ఏపీ' కింద సీఎస్ఆర్ (కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ) నిధులు తెచ్చి అభివృద్ధి చేయాలనుకుంటు న్నాం. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఎలా సీ ఎస్ఆర్ ద్వారా అభివృద్ధి చేస్తున్నారో.. అలా మనం కూడా చేద్దాం" అని లోకేశ్ పిలుపునిచ్చా రు. మెగా డీఎస్సీపై వైకాపా సభ్యులు అడిగిన ప్రశ్నపై మంత్రి నారా లోకేశ్ స్పందిస్తూ.. ఆ పార్టీ సభ్యులు హాజరుకానప్పటికీ తాను సమా ధానమిస్తానని సభాపతి స్థానంలో ఉన్న డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజుకు తెలిపారు. దీనిపై రఘురామ స్పందిస్తూ టీవీలో అయినా వైకాపా సభ్యులు సమాధానం చూసుకుంటారని చెప్పగా.. "అలా చేస్తే టీవీలు పగిలిపోతాయి" అని లోకేశ్ నవ్వుతూ వ్యాఖ్యానించారు.



# ఊళ్లు కట్టడం కాదు.. నిధులు ఊడ్చేశారు

**(మొదటిపేజి తరువాయి)** (జేహెచ్‌సీ) విద్యుత్ వెలుగులు కల్పించే పనుల్లో రూ.500 కోట్ల మేర దుర్వినియోగమైనట్లు ప్రాథమికంగా అధికారులు అంచనావేశారు. మూడు డిస్కంలు ఒకే ధరకు సామగ్రి కొనలేదు. గుత్తేదారులకు పనులను కేటాయించడంలో ఒక పద్ధతి లేదు. కాంట్రాక్టర్లు.. అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరించారు. ఈ పథకం మాటున అప్పట్లో జరిగిన దుర్వినియోగం చూస్తే ఎవరైనా విస్తుపోవాల్సిందే. ఎవరూ ఉండని కాలనీలకు విద్యుత్ కనెక్షన్లు ఇచ్చి ఉపయోగం ఏంటి? సరైన రోడ్లు లేని లేఔట్లలో వీధిదీపాలు ఏర్పాటుచేసి ప్రయోజనం ఏంటి? కాలనీల్లో ఎవరూ లేకపోవడంతో విద్యుత్‌తీగలు, వీధిదీపాలు చోరీ అవుతున్నాయి. విద్యుత్ మౌలిక సదుపాయాలు కల్పించేందుకు డిస్కంలు పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ నుంచి సుమారు రూ.3వేల కోట్ల అప్పులు తెచ్చాయి.

**మెటీరియల్ ధరల ధగధగలు..** కేంద్ర విద్యుత్ పంపిణీ సంస్థ (సీపీడీసీఎల్) పరిధిలోని ఉమ్మడి ప్రకాశం, గుంటూరు, కృష్ణా జిల్లాల పరిధిలోని కాలనీల్లో విద్యుత్ మౌలిక సదుపాయాల కల్పనకు అప్పటి సీఎండీ తొమ్మిది దఫాలుగా టెండర్లు పిలిచారు. కొద్దిరోజుల వ్యవధిలో టెండర్లు పిలిచినా.. మెటీరియల్ ధరల్లో భారీ వ్యత్యాసం ఉంది. అవి చూస్తే.. 8 మీటర్ల సిమెంటు స్తంభాలకు కనిష్ఠంగా రూ.4,600, గరిష్ఠంగా రూ.6,851 పేర్కొన్నారు. 55 స్క్వేర్ ఎంఎం ట్రిపుల్-ఎ కండక్టర్ కిలోమీటరుకు ఒకదాంట్లో రూ.31,479 కోట్ చేస్తే, ఇంకోదాంట్లో రూ.68,597 అన్నారు. 11 కేవీ హార్న్ గ్యాప్ ఫ్యూజ్ కోసం ఒక టెండరులో కనిష్ఠంగా రూ.2,382 కోట్‌చేయగా, మరోటెండరులో ఏకంగా రూ.12,948 చెప్పారు. ఇలా చాలా అంశాలకు సంబంధించి మెటీరియల్ ధరలను పెంచి చెల్లించడంతో.. లేబర్ పనులు పూర్తిచేయకుండానే



గుత్తేదారులకు భారీ లబ్ధి చేకూరింది. అంచనా విలువ కంటే 15-23% అధిక ధరలకు గుత్తేదారులు పనులు దక్కించుకున్నారు. సీపీడీసీఎల్ పరిధిలో 2,769 లేఔట్లలో రూ.770 కోట్లకు గుత్తేదారులతో డిస్కం ఒప్పందాలు కుదుర్చుకుంది. గుత్తేదారులకు అదనంగా ప్యాకేజీలను కేటాయించడంతో.. తుది అగ్రిమెంట్ విలువ రూ.1,052 కోట్లకు పెరిగింది. ఏపీఈఆర్‌సీ మాత్రం.. 9.1 మీటర్ల సిమెంటు స్తంభానికి రూ.3,292బీ 8 మీటర్ల స్తంభానికి రూ.2,180 చొప్పున మాత్రమే ప్రతిపాదించింది. జేహెచ్‌సీ ప్రాజెక్టులో సీపీడీసీఎల్ ప్రతిపాదించిన ధరలకు.. కమిషన్ ఖరారుచేసిన ధరలకు పొంతన లేదు. దీన్నిబట్టి ప్రాజెక్టులో అక్రమాలు ఏ స్థాయిలో జరిగాయో తెలుస్తుంది. సీపీడీసీఎల్ కొద్దిరోజుల వ్యవధిలో 9సార్లు టెండర్లు పిలిచింది. ఒక్కో టెండరులో మెటీరియల్ ధరలు ఒక్కోలా మారిపోయాయి. అంచనాల తయారీలో గుత్తేదారుకు 'ఉన్నత' స్థాయి నుంచి వచ్చిన సిఫారసు ఆధారంగా మెటీరియల్ ధరలను ఇష్టారాజ్యంగా అప్పటి డిస్కం సీఎండీ ప్రతిపాదించారు. సిమెంట్ స్తంభాల కొనుగోలులో కనిష్ఠ, గరిష్ఠ ధరల మధ్య రెట్టింపు వ్యత్యాసం ఉండటం గమనార్హం.

**ఎస్‌పీడీసీఎల్ పరిధిలో..** జేహెచ్‌సీ లే ఔట్లలో విద్యుత్ మౌలిక సదుపాయాల కోసం 11 కేవీ లైన్లు 599.10 కి.మీ., 63 కేవీ లైన్లు 240.46 కి.మీ., ఎల్‌టీ లైన్లు 4,551.02 కి.మీ., 6వేల పంపిణీ ట్రాన్స్‌ఫార్మర్లు కొనుగోలు చేసింది. సామగ్రి సరఫరా, ఎరక్షన్ ఛార్జీల కింద కాంట్రాక్టర్లకు రూ.321.95 కోట్లు డిస్కం చెల్లించింది. కాలనీలకు విద్యుత్ మౌలిక వసతుల కోసం 16 సబ్‌స్టేషన్లను రూ.27.41 కోట్లతో ప్రతిపాదించగా, వాటిలో 15 పూర్తయ్యాయి. డిస్కం పరిధిలో 427 కాలనీల్లో విద్యుత్ మౌలిక సదుపాయాల పనులు పూర్తిచేసినా.. ఇళ్ల నిర్మాణం పూర్తికాకపోవడంతో ఒక్క కనెక్షన్ కూడా మంజూరు చేయలేదు.

ఈపీడీసీఎల్ పరిధిలో ఈపీడీసీఎల్ పరిధిలో 3,942 కాలనీల్లో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు 1,29,122 విద్యుత్ స్తంభాలను వినియోగించినట్లు లెక్కలు చూపింది. 6,616 పంపిణీ ట్రాన్స్‌ఫార్మర్లు, 33 కేవీ సబ్‌స్టేషన్లు 55 నిర్మించినట్లు లెక్కలు చూపింది. అన్ని కాలనీల్లో పనులు పూర్తిచేసినట్లు డిస్కం రికార్డుల్లో ఉంది. అడ్డగోలు అంచనాల్లో మచ్చుకు కొన్ని 9.1 మీటర్ల సిమెంటు స్తంభాలకు కనిష్ఠంగా రూ.7,355, గరిష్ఠంగా రూ.15,455 చొప్పున కోట్‌చేశారు. 100 ఎంఎం ట్రిపుల్-ఎ కండక్టర్ కిలోమీటరుకు ఒక టెండరులో రూ.54,300 కోట్ చేస్తే, మరోదాంట్లో ఏకంగా రూ.1,11,800 పేర్కొన్నారు. ట్రాన్స్‌ఫార్మర్ల దిమ్మె నిర్మాణానికి ఒకసారి రూ.6,142 కోట్ చేస్తే, మరో టెండరులో ఏకంగా రూ.41,490 పేర్కొన్నారు.

### గంజాయి నిర్మూలన కోసమే ప్రత్యేకంగా
## 'ఈగల్' వ్యవస్థ

**(మొదటిపేజి తరువాయి)** కౌన్సెలింగ్ చేసి ప్రత్యామ్నాయ పంటలు వేసుకు నేలా ప్రోత్సహించాం. అలా 359 కుటుంబాలు ఇప్పుడు గంజాయికి బదులు ఇతర పంటలను



పండిస్తున్నారు. ఏపీలో గంజాయి సాగు కన్నా ర వాణా ఎక్కువగా జరుగుతోంది. హోం శాఖ, ఈ గల్ ఆధ్వర్యంలో అంతర్గత సమన్వయ సమా వేశం కోసం స్టేట్ లెవల్ కమిటీ ఏర్పాటు చేశాం. విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఆధ్వర్యంలో స్కూళ్లలోనూ ఈగల్ కమిటీలను ఏర్పాటు చేశాం. గంజాయి సమాచారం అందిన వెంటనే టీచర్లు, ప్రధానోపా ధ్యాయుల నేతృత్వంలో డీఎడిక్షన్ సెంటర్లలో చేర్పించే ఏర్పాట్లు చేశాం. ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో ఏపీలో 44 డీఎడిక్షన్ సెంటర్లు ఉన్నాయి" అని మంత్రి వివరించారు.


### తమిళనాడుపై కత్తి
## వేలాడుతోంది..!

**(మొదటిపేజి తరువాయి)** తమిళనాడుకు లోక్ సభ సీట్లు తగ్గుతాయని, దాంతో రాజకీయంగా తమిళనాడు ప్రాధాన్యత కోల్పోతుందని సీఎం స్టాలిన్ అన్నారు. గతంలో తాము జనాభా నియంత్రణ కోసం ఎంతో కృషి చేశామని, ఇప్పుడు అదే తమకు ముప్పులా మారే అవకాశం ఉందని అన్నారు. ఇప్పుడు కేంద్ర ప్రభుత్వ జనాభా సంఖ్య ఆధారంగా లోక్ సభ నియోజకవర్గాలను పునర్విభజిస్తే.. ఉత్తరాది రాష్ట్రాల్లో ముఖ్యంగా బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో లోక్ సభ సీట్ల సంఖ్య పెరిగి, బీజేపీయేతర పార్టీ, ప్రాంతీయ పార్టీలు బలంగా ఉన్న రాష్ట్రాల్లో లోక్‌సభ సీట్ల సంఖ్య తగ్గే అవకాశం ఉందని ఇప్పటికే దక్షిణాది రాష్ట్రాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో స్టాలిన్ ఇచ్చిన పిలుపు చర్చనీయాంశంగా మారింది. ఈ డీలిమిటేషన్‌పై చర్చించేందుకు మార్చ్ 5న అఖిలపక్షం ఏర్పాటు చేస్తామని స్టాలిన్ వెల్లడించారు. ఇది ఎవరి వ్యక్తిగత సమస్య కాదని, ఇది రాష్ట్ర భవిష్యత్తుకు సంబంధించిన సమస్య అని అన్నారు. ఈ అఖిలపక్ష సమావేశానికి ఎన్నికల కమిషన్ వద్ద నమోదైన 40 రాజకీయ పార్టీలను ఆహ్వానించినట్లు సీఎం తెలిపారు. అహం పక్కనపెట్టి ఈ సమస్యపై అంతా కలిసి రావాలని కూడా పిలుపునిచ్చారు. అఖిలపక్ష నిర్వహించిన తర్వాత అందరి అభిప్రాయాలు తీసుకొని, ఈ లోక్‌సభ నియోజకవర్గాల డీలిమిటేషన్‌పై ముందుకు వెళ్తామని స్టాలిన్ వెల్లడించారు.

# ప్రమాదంలో ప్రజాస్వామ్యం..!!

**ఆసియా దేశాల్లో బలహీనంగా ప్రజాస్వామ్యం..** భారత్ పొరుగున ఉన్న మూడు దేశాలతో పాటు ఈ నివేదిక ప్రకారం మయన్మార్ (166), ఉత్తర కొరియా (165), చైనా (145), లావోస్ (160), వియత్నాం (133) వంటి ఇతర ఆసియా దేశాలు కూడా చెత్త ప్రజాస్వామ్య దేశాలుగా ఇండెక్స్ ర్యాంకింగ్‌లో స్థానం సంపాదించాయి. ఇండెక్స్‌లో ఆఫ్ఘనిస్తాన్ కేవలం 0.25 పాయింట్లను మాత్రమే సాధించి అట్టడుగు స్థానంలో నిలిచింది. అంటే 167 దేశాల జాబితాలో ఆ దేశం సాధించిన ర్యాంక్ 167. తాలిబాన్ పాలనలో ప్రజాస్వామ్య వ్యవస్థలు దాదాపుగా కుప్పకూలినందున 2021 నుండి ఆఫ్ఘనిస్తాన్ అత్యల్ప స్థానంలో కొనసాగుతూ వస్తోంది. పౌర హక్కుల అణచివేత, మహిళల విద్య, పని ప్రదేశాల్లో మహిళల భాగస్వామ్యంపై ఆంక్షలు, మీడియా స్వేచ్ఛ లేకపోవడం వంటి అంశాలు ఈ దేశాన్ని అత్యల్ప స్థానంలో నిలబెట్టాయి. డెమోక్రసీ ఇండెక్స్ ర్యాంకులను విడుదల చేయడం మొదలుపెట్టినప్పటి నుంచి పాకిస్తాన్ ర్యాంక్‌ను గమనిస్తే.. 6 స్థానాలు దిగజారింది. ప్రపంచంలోని మొత్తం 167 దేశాల్లో ఆ దేశం 124వ ర్యాంకు సాధించింది. ప్రజాస్వామ్యం విషయంలో అధ్వాన్నమైన పనితీరు ప్రదర్శిస్తున్న టాప్ 10 దేశాల్లో పాకిస్తాన్ ఒకటిగా చేరింది. అంటే ఆ దేశంలో ప్రతియేటా ప్రజాస్వామ్య విలువలు నానాటికీ క్షీణిస్తున్నాయని అర్థం. రాజకీయ అస్థిరత, ఎన్నికల ప్రక్రియలో మోసాలు, పాలనలో సైనిక జోక్యం పాకిస్తాన్‌లో ప్రజాస్వామ్యాన్ని బలహీనపరుస్తున్నాయి. ప్రతిపక్ష పార్టీలపై అణిచివేత, పత్రికా స్వేచ్ఛ లేకపోవడం, పారదర్శకత లేకపోవడం వల్ల ఆ దేశ పరిస్థితి నిరంతరం క్షీణిస్తోంది. జూలై 2024లో దేశంలో ప్రారంభమైన రాజకీయ అస్థిరత అంతమయ్యే సంకేతాలను చూపించకపోవడంతో బంగ్లాదేశ్ 100వ స్థానంలో ఉంది. ప్రధాన మంత్రి షేక్ హసీనా దేశం విడిచి పారిపోవాల్సి వచ్చిన తర్వాత, నోబెల్ బహుమతి గ్రహీత ముహమ్మద్ యూనస్ నాయకత్వంలో తాత్కాలిక ప్రభుత్వం ఏర్పడినప్పటికీ.. పరిస్థితిలో సానుకూల మార్పులేవీ లేకపోగా ప్రజాస్వామ్య విలువలు మరింత దిగజారాయి. హిందువులపై జరిగిన దాడులు, హింస, ప్రపంచ స్థాయిలో బంగ్లాదేశ్ ప్రతిష్టను దెబ్బతీశాయి. చివరికి ప్రజాస్వామ్య సూచిక 2024 నివేదికలో ఆ దేశ ర్యాంకింగ్‌ను ప్రభావితం చేశాయి. 2023తో పోలిస్తే బంగ్లాదేశ్ 25 పాయింట్లు దిగజారినట్టు తాజా ర్యాంకింగ్ స్పష్టం చేస్తోంది.

**లోపభూయిష్ట ప్రజాస్వామ్య దేశాల జాబితాలో భారతదేశం, అమెరికా, ఫ్రాన్స్..** ఆసియా దేశాల్లో భారత్ మెరుగైన స్థానంలోనే ఉన్నప్పటికీ.. ప్రపంచవ్యాప్తంగా తయారు చేసిన జాబితాలో 41వ స్థానంలో నిలించింది. మెరుగైన ర్యాంకింగ్‌తో పాటు ప్రతియేటా ప్రజాస్వామ్య విలువలను



పెంపొందించుకుంటూ ముందుకెళ్లే దేశాలను సంపూర్ణ ప్రజాస్వామ్య దేశాలుగా వర్గీకరిస్తారు. అలాకాకుండా ప్రజాస్వామ్య విలువల్లో తేడా వచ్చి ర్యాంకు తగ్గితే.. లోపభూయిష్ట ప్రజాస్వామ్య దేశాలుగా వర్గీకరిస్తారు. ప్రస్తుతం భారతదేశం లోపభూయిష్ట ప్రజాస్వామ్య దేశాల జాబితాలో ఉంది. ఈ నివేదిక భారతదేశంలో ప్రజాస్వామ్యం గురించి ఆందోళన వ్యక్తం చేస్తోంది. ఫ్రాన్స్‌ను సంపూర్ణ ప్రజాస్వామ్య దేశాల జాబితా నుంచి లోపభూయిష్ట ప్రజాస్వామ్య దేశాల కేటగిరీకి తగ్గించగా, 28వ ర్యాంకు పొందిన అమెరికా కంటే 26 పాయింట్లతో కాస్త మెరుగ్గా ఉంది. ఆసియాలో దక్షిణ కొరియా కూడా సంపూర్ణ ప్రజాస్వామ్య కేటగిరీ నుంచి వైదొలిగి సూచికలో 32వ ర్యాంకును పొందింది. యూరోపియన్ సెంటర్ ఫర్ పాపులిజం స్టడీస్ (ECPS) ప్రకారం, ఎన్నికలు న్యాయబద్ధంగా, స్వేచ్ఛగా జరిగుతూ, ప్రాథమిక పౌర హక్కులను గౌరవిస్తున్నప్పటికీ.. మీడియా స్వేచ్ఛ లేకపోవడం, రాజకీయ ప్రత్యర్థులను, విమర్శకులను స్వల్పంగా అణచివేయడం వంటి పరిస్థితులు ఉంటే ఆ దేశాలను లోపభూయిష్ట ప్రజాస్వామ్య దేశాలుగా వర్గీకరిస్తారు. అలాగే ఈ దేశాల్లో రాజకీయ సంస్కృతి అభివృద్ధి చెందకపోవడం, రాజకీయాల్లో తక్కువ భాగస్వామ్యాన్ని కలిగి ఉండడం, పాలన పనితీరులో సమస్యలు కలిగి ఉండడం వంటివి ప్రజాస్వామ్యం గణనీయమైన లోపాలుగా నివేదిక చెబుతోంది.

**యుద్ధంతో ప్రజాస్వామ్యం పతనం..** గత కొన్నేళ్లుగా యుద్ధం చేస్తున్న దేశాల్లో ప్రజాస్వామ్య సూచిక క్షీణించింది. రష్యా - ఉక్రెయిన్ మధ్య 2022 నుంచి యుద్ధం కొనసాగుతున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం రష్యా డెమోక్రసీ ఇండెక్స్‌లో 150వ స్థానంలో నిలవగా, ఉక్రెయిన్ 92వ స్థానంలో నిలిచింది. రష్యాను నియంతృత్వ దేశంగా పేర్కొనగా.. ఉక్రెయిన్‌ను హైబ్రిడ్ పాలన అమలవుతున్న దేశంగా ఈ నివేదిక వర్గీకరించింది. ఇరాక్ సహా అనేక అరబ్ దేశాలను నిరంకుశ పాలన అమలవుతున్న దేశాలుగా నివేదిక పేర్కొంది. ఈ దేశాల్లో 2012 నుంచి స్కోర్ తగ్గుతోందని.. ఆయా దేశాల్లో సంపూర్ణ రాచరికాలు, నిరంకుశ పాలనతో పాటు కొన్ని దేశాల్లో అంతర్గత ఘర్షణల కారణంగా ఈ పరిస్థితి తలెత్తింది. మధ్యప్రాచ్యం, ఉత్తర ఆఫ్రికా దేశాల్లో ప్రజాస్వామ్యంలో ప్రజల ప్రాతినిధ్యం అత్యంత అరుదు అని నివేదిక స్పష్టం చేస్తోంది. ఇరాక్ 2018లో 4.1 స్కోరుతో ఉండగా.. అది 2024 నాటికి 2.8కు క్షీణించి 167 దేశాల్లో 126వ స్థానంలో నిలిచింది.

**ర్యాంకింగ్ ప్రక్రియ ఎలా ఉంటుందంటే?...** డెమోక్రసీ ఇండెక్స్ రూపొందించేందుకు EUI స్కేలుగా 0 నుంచి 10 వరకు నిర్ణయించింది. ఇందులో అత్యుత్తమ ప్రజాస్వామ్య విలువలు పాటిస్తూ, ప్రజాస్వామ్య విధానాలు అమలు చేస్తున్న దేశాలకు మెరుగైన స్కోరు దక్కుతుంది. ఇందుకోసం ఆయా దేశాల్లో ఎన్నికల ప్రక్రియ, ప్రభుత్వ పనితీరు, రాజకీయ భాగస్వామ్యం, రాజకీయ సంస్కృతి, పౌర హక్కులు, స్వేచ్ఛ ప్రమాణాలను పరిగణనలోకి తీసుకుంటారు. దేశాలను నాలుగు వర్గాలుగా విభజించారు. ఆ ప్రకారం..

సంపూర్ణ ప్రజాస్వామ్య దేశాలు
(8 కంటే ఎక్కువ స్కోర్ చేసిన దేశాలు)
లోపభూయిష్ట ప్రజాస్వామ్యాలు
(6 - 8 మధ్య స్కోర్ చేసిన దేశాలు)
హైబ్రిడ్ పాలన కల్గిన దేశాలు
(4 నుంచి 6 మధ్య స్కోర్ చేసిన దేశాలు)
నిరంకుశ / నియంతృత్వ దేశాలు
(4 లేదా అంతకంటే తక్కువ స్కోర్ కల్గిన దేశాలు)

గత 2 దశాబ్దాల్లో ప్రపంచ సగటు కూడా తగ్గుతోందని నివేదిక గుర్తించింది. 2015లో ప్రపంచ సగటు స్కోరు 5.55గా ఉండగా.. అది 2024 నాటికి 5.17కు చేరుకుంది. ప్రపంచ జనాభాలో కేవలం 6.6 శాతం మంది మాత్రమే ఇప్పుడు సంపూర్ణ ప్రజాస్వామ్య దేశాల్లో నివసిస్తున్నారు. పదేళ్ల క్రితం వారి సంఖ్య ప్రపంచ జనాభాలో 12.5 శాతంగా ఉండేది. ప్రపంచ జనాభాలో ఎక్కువ భాగం, అంటే ప్రతి ఐదుగురిలో ఇద్దరు %-% నిరంకుశ పాలనలో జీవిస్తున్నారని తాజా గణాంకాలు వెల్లడిస్తున్నాయి.

## ఫాస్ట్ ఛార్జింగ్ వల్ల ప్రయోజనాలు ఉన్నా..
### నష్టాల గురించి మీకు తెలుసా?

**తాజా స్మార్ట్‌ఫోన్‌లలో అందుబాటులో ఉన్న ఫాస్ట్ ఛార్జింగ్ ఫీచర్ అందరికీ నచ్చుతుంది ఎందుకంటే ఇప్పుడు మీరు ఫోన్‌ను గంటల తరబడి ఛార్జింగ్‌లో ఉంచాల్సిన అవసరం లేదు. మీ ఫోన్ కొన్ని నిమిషాల్లోనే ఛార్జ్ అవుతుంది. కానీ సూపర్‌ఫాస్ట్ వేగం..**



ఫాస్ట్ ఛార్జింగ్ అంటే ఎవరికి ఇష్టం ఉండదు. అందరికి ఇష్టమే. ఫోన్ కొనేముందు ఫోన్ ఎంత వేగంగా ఛార్జ్ అవుతుందో, ఎన్ని నిమిషాల్లో ఫోన్ పూర్తిగా ఛార్జ్ అవుతుందో చూసుకుంటారు. ప్రతి నాణేనికి రెండు వైపులా ఉంటాయని అంటారు. అందరికీ ప్రయోజనాలు తెలుసు కానీ మిమ్మల్ని మీరు ఈ ప్రశ్న వేసుకోండి. ఫాస్ట్ ఛార్జింగ్ వల్ల కలిగే నష్టాల గురించి తెలుసుకుందాం. తాజా స్మార్ట్‌ఫోన్‌లలో అందుబాటులో ఉన్న ఫాస్ట్ ఛార్జింగ్ ఫీచర్ అందరికీ నచ్చుతుంది ఎందుకంటే ఇప్పుడు మీరు ఫోన్‌ను గంటల తరబడి ఛార్జింగ్‌లో ఉంచాల్సిన అవసరం లేదు. మీ ఫోన్ కొన్ని నిమిషాల్లోనే ఛార్జ్ అవుతుంది. కానీ సూపర్‌ఫాస్ట్ వేగం మీ ఫోన్‌ను ఎలా ప్రభావితం చేస్తుందో మీరు ఎప్పుడైనా ఆలోచించారా? రోడ్డు మీద నడుస్తున్నప్పుడు 'ఆలస్యం అనేది ప్రమాదం కంటే మేలు' అని రాసి ఉంటుంది. అలాగే వేగం అతి ప్రమాదకరం అనే బోర్డులు చూసి ఉంటారు. వేగం కంటే ఆలస్యం మేలు. నేడు సూపర్‌ఫాస్ట్ వేగం ప్రయోజనాలు కనిపిస్తున్నాయి కానీ దీర్ఘకాలంలో ఈ సూపర్‌ఫాస్ట్ వేగం ప్రతికూలతలు కూడా మొబైల్ ఫోన్‌లలో కనిపించడం ప్రారంభిస్తాయని టెక్ నిపుణులు చెబుతున్నారు.


**ఫాస్ట్ ఛార్జింగ్ వల్ల కలిగే నష్టాలు:** ఫాస్ట్ ఛార్జింగ్ మంచిది కాదని చెప్పడం లేదు. కానీ కానీ ఫాస్ట్ ఛార్జింగ్ బ్యాటరీపై ప్రభావం చూపుతుంది. అలాగే దీర్ఘకాలంలో సూపర్ ఫాస్ట్ స్పీడ్‌లో ఛార్జ్ చేయబడిన ఫోన్ బ్యాటరీ లైఫ్ తగ్గడం ప్రారంభమవుతుంది. ఇది మాత్రమే కాదు, మీరు గమనించే మరో ప్రతికూలత ఏమిటంటే ఫోన్ ఎంత వేగంగా ఛార్జ్ అవుతుందో, అంత ఎక్కువగా వేడెక్కడం ప్రారంభమవుతుంది. ప్రతి ఫోన్ కొంత వేడిని ఉత్పత్తి చేస్తుంది. కానీ వేగంగా ఛార్జింగ్ చేయడం వల్ల కూడా ఓవర్ హీటింగ్ జరుగుతుంది. దీని కారణంగా ఫోన్ పేలిపోయే ప్రమాదం ఉంది. కొత్త ఫోన్ అయినప్పుడు అది ప్రారంభంలో వేగంగా ఛార్జ్ అవుతుంది. కానీ కొన్ని నెలల తర్వాత ఫోన్ ఛార్జింగ్ సమయం పెరిగినట్లు మీరే గమనించవచ్చు. ఉదాహరణకు.. కొత్త ఫోన్ కొన్న తర్వాత ఫోన్‌తో పాటు అందించిన ఛార్జర్ మీ ఫోన్‌ను 40 నిమిషాల్లో పూర్తిగా ఛార్జ్ చేస్తుంటే, 6 నెలలు లేదా ఒక సంవత్సరం తర్వాత ఛార్జింగ్ సమయం పెరిగి ఉండేది. ఛార్జింగ్ సమయం పెరగడానికి కారణం అర్థం కాలేదు. ఇది ఎలా జరిగిందో, 40 నిమిషాల్లో ఫోన్ పూర్తిగా ఛార్జ్ అవుతుందని కంపెనీ తెలిపింది. ఛార్జింగ్ సమయం పెరగడానికి అతిపెద్ద కారణం ఏమిటంటే, బ్యాటరీపై చెడు ప్రభావం కారణంగా ఛార్జ్ చేయడానికి మునుపటి కంటే ఎక్కువ సమయం పడుతోంది. ఇది చాలా మంది గమనించరు. మొదటి ప్రయోజనం ఏమిటంటే, వేగవంతమైన ఛార్జింగ్ కారణంగా ఇప్పుడు మీరు మీ ఫోన్‌ను గంటల తరబడి ఛార్జింగ్‌లో ఉంచాల్సిన అవసరం లేదు. గతంలో గంటలు పట్టే ఈ పని ఇప్పుడు కొన్ని నిమిషాల్లో పూర్తవుతుంది. రెండవ ప్రయోజనం ఏమిటంటే మీరు ఎప్పుడైనా అత్యవసర పరిస్థితిలో ఫోన్ బ్యాటరీ పూర్తిగా డిశ్చార్జ్ అయితే, ఈ సందర్భంలో మీ దగ్గర ఫోన్ ఛార్జర్ ఉంటే, మీ ఫోన్ త్వరగా ఛార్జ్ అవుతుంది.

**పొరపాటున కూడా ఈ తప్పు చేయకండి:** ఫోన్‌తో వచ్చే ఒరిజినల్ ఛార్జర్ లేదా కేబుల్ పాడైతే, మార్కెట్‌కి వెళ్లి స్థానిక కంపెనీ నుండి ఫాస్ట్ ఛార్జింగ్ అడాప్టర్ లేదా కేబుల్ కొనుగోలు చేసే పొరపాటు చేయకండి. మీరు చేసే ఈ చిన్న పొరపాటు ఫోన్‌లో పేలుడుకు కారణమవుతుంది. అంతేకాదు బ్యాటరీ మరింత దెబ్బతింటుందని గుర్తించుకోవాలని టెక్ నిపుణులు సూచిస్తున్నారు.

## ఈఏపీసెట్‌కు ఏపీలో పరీక్ష కేంద్రాలు ఔట్..
### ఇక ఎవరికివారే యమునాతీరే!

తెలంగాణ ఈఏపీసెట్ ఆన్‌లైన్ దరఖాస్తులు శనివారం నుంచి ప్రారంభమైన సంగతి తెలిసిందే. అయితే ప్రతీయేట ఆంధ్రప్రదేశ్‌లో పరీక్ష కేంద్రాలను కేటాయించే జేఎన్టీయే ఈ సారి మాత్రం ఏపీలో పరీక్ష సెంటర్లను అధికారులు తొలగించారు. ఈఏపీసెట్‌లో ఏపీ కోటా సీట్లను నిలిపివేసిన నేపథ్యంలో సెంటర్ల రద్దు నిర్ణయం తీసుకున్నారు..

హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర సర్కార్ మరో షాకింగ్ నిర్ణయం తీసుకుంది. ఇటీవల ఈఏపీసెట్‌కు సంబంధించి కన్వీనర్ కోటా సీట్లను నిలిపివేసిన సంగతి తెలిసిందే. దీంతో



ఇంజినీరింగ్, ఫార్మసీ, అగ్రికల్చర్ కోర్సుల్లో 100 శాతం సీట్లను రాష్ట్ర విద్యార్థులకే రిజర్వుచేస్తూ జీవో జారీ చేశారు. అయితే తాజాగా ఏపీలో ఈ పరీక్ష సెంటర్లను కూడా రద్దు చేస్తూ అధికారులు నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు ప్రవేశ పరీక్షను నిర్వహిస్తున్న హైదరాబాద్‌లోని జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ.. ఆంధ్రప్రదేశ్‌లో పరీక్ష కేంద్రాలను తొలగిస్తున్నట్లు ప్రకటన జారీ చేసింది. తొలుత ఏపీలోని విజయవాడ, కర్నూలు జిల్లాల్లో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయాలని ప్లాన్ చేసింది. అయితే ఏపీ విద్యార్థులు పోటీపడేందుకున్న 15 శాతం స్థానికేతర సీట్లను రాష్ట్ర ప్రభుత్వం తొలగించిన తర్వాత.. పరీక్ష కేంద్రాల రద్దు నిర్ణయం తీసుకుంది. ప్రతీయేట తెలంగాణ, పొరుగు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి ఇంజనీరింగ్, వ్యవసాయం, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాలకు దాదాపు 55 వేలకుపైగా అప్లికేషన్లు వచ్చేవి. ఏపీ నుంచి 3 వేలకు పైగా దరఖాస్తులు వచ్చేవి. అధిక మొత్తంలో ఏపీ విద్యార్థుల నుంచి రిజిస్ట్రేషన్లు వస్తున్నందున కర్నూలు, విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి, గుంటూరులలో కేంద్రాలతో పరీక్షను నిర్వహిస్తూ వచ్చింది. ఈఏపీసెట్ ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణ శనివారం ఉదయం నుంచి ప్రారంభమయ్యాయి. తొలిరోజు మొత్తం 5,010 మంది దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో ఇంజినీరింగ్‌కు 3,116 మంది, అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ విభాగానికి 1891 మంది, రెండు పరీక్షలకు హాజరయ్యేందుకు ముగ్గురు చొప్పున విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నట్టు ఈఏపీసెట్ కన్వీనర్ ప్రొఫెసర్ డీన్‌కుమార్ తెలిపారు. ఎలాంటి ఆలస్య రుసుము లేకుండా ఏప్రిల్ 4 వరకు దరఖాస్తు చేసుకునే అవకాశముందని వెల్లడించారు. ఆన్‌లైన్ దరఖాస్తుల సవరణలకు ఏప్రిల్ 6 నుంచి 8 వరకు అవకాశం ఇస్తారు. అభ్యర్థులు రూ.250 ఆలస్య రుసుముతో ఏప్రిల్ 9వరకు. రూ.500 ఆలస్య రుసుముతో ఏప్రిల్ 14 వరకు, రూ.2,500 ఆలస్య రుసుముతో ఏప్రిల్ 18 వరకు, రూ.5 వేల ఆలస్య రుసుముతో ఏప్రిల్ 24 వరకు దరఖాస్తులు స్వీకరిస్తారు. ఇక వ్యవసాయ, ఫార్మసీ ప్రోగ్రామ్‌లలో ప్రవేశాలకు ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 29, 30 తేదీలలో జరుగుతుంది, ఇంజనీరింగ్ ప్రవేశ పరీక్ష మే 2 నుంచి 5 వరకు ఉంటుంది. హాల్ టిక్కెట్లను ఏప్రిల్ 19 నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

### నాటు సారాయి వల్ల కలిగే అనర్థాలుపై

# అవగాహన సదస్సు

**చింతలపూడి మార్చి 03 సూర్య న్యూస్** డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రోహిబిషన్ & ఎక్సైజ్ ఏలూరు, శ్రీలత, డిస్ట్రిక్ట్ ప్రోహినబిషన్ & ఎక్సైజ్ ఆఫీసర్ (DPEO) ఏలూరు జిల్లా ఏ



ఆవులయ్య ఆదేశాలు ప్రకారం నవోదయం 2.0 కార్యక్రమం లో భాగంగా చింతలపూడి ప్రొహిబిషన్ & ఎక్సైజ్ స్టేషన్ పరిదిలో గల చింతలపూడి మండలం పంతంగలగూడెం గ్రామములో నాటు సారాయి వల్ల జరిగే అనర్థాలు గురించి గ్రామ ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించి , నాటు సారాయి తయారీ , కలిగి ఉండుట , విక్రయించుట, రవాణా చేయుట ఎక్సైజ్ నేరము తెలుపుతూ అట్టి వారు ఎవరైనా ఉంటే వారి వివరములను టోల్ ఫ్రీ నెంబర్ 14405 కు గాని ఎక్సైజ్ స్టేషన్ చింతలపూడి సెల్ నెంబర్ 9440902428గాని తెలిపినచో సమాచారము ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచి వెంటనే సదరు గ్రామము లో నాటు సారాయి స్థావరాలు పై దాడులు నిర్వహించి ,వారి పై కేసులు నమోదు చేయబడును మరియు అందరి చే ప్రతిజ్ఞ చేయడమైనది.ఈ కార్యక్రమములో స్థానిక చింతలపూడి ఎక్సైజ్ ఎస్.ఐ.లు ఆర్.వి.ఎల్.నరసింహా రావు, అబ్దుల్ ఖలీల్ మరియు ఎక్సైజ్ పి.అశోక్, సిబ్బంది పాల్గొన్నారు.

### లూర్దు మాత ఆలయమును ప్రారంభించిన...

## శాసనసభ్యులు సొంగ రోషన్ కుమార్

**కామవరపుకోట మార్చి 03 సూర్య న్యూస్** మండల పరిధిలో ని తడికలపూడిలో జరుగుతున్న లూర్ధుమాత మహోత్సవాలలో ముఖ్య అతిథిగా పాల్గొన్న చింతలపూడి



శాసన సభ్యులు సొంగా రోషన్ కుమార్ శాసన సభ్యుల వారిని మర్యాదపూర్వకంగా ఆహ్వానిం చిన పుణ్యక్షేత్ర డైరెక్టర్ మరియు విచారణ కర్తలు డాక్టర్ రెవరెండ్ ఫాదర్ నాతానియేలు, సిస్టర్స్ మరియు ఉపదేశీ మాస్టర్ నూత నంగా నిర్మించిన లూర్దుమాత ఆలయం ప్రారంభించి శాసనసభ్యులు మాట్లాడుతూ భక్తుల కోరిక తీర్చేటువంటి తల్లి లూర్ధామాత అని అలాగే ఆ తల్లి సన్నిధిలో నేను ఈరోజు ఇక్కడికి రావడం చాలా అదృష్టమని భక్తులందరూ కూడా చింతలపూడి అభివృద్ధి కొరకు ప్రార్థించాలని చెప్పి అందర్నీ కోరడం జరిగింది.ఈ కార్య క్రమంలో మండల కూటమి నాయకులు, కార్యకర్తలు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### ఓపెన్ ఇంటర్ ఎగ్జామ్స్ ను అత్యంత

# పకడ్బందీగా నిర్వహిస్తాం

**: డిఈఓ సుబ్బారావు**

**ఎన్టీఆర్ బ్యూరో మార్చి 03 సూర్య న్యూస్** జిల్లా వ్యాప్తంగా నేడు ప్రారంభమైన ఓపెన్ ఇంటర్ ఎగ్జామ్స్ 17 సెంట్లర్లలో 3033 మంది విద్యార్థులు ఎగ్జామ్స్ రాస్తున్నట్లు డిఈఓ తెలిపారు.ఈ ఎగ్జామ్స్ విజయవాడలో నాలుగు సెంటర్లకు గాంధీ విద్యా లయం, గాంధీ మున్సిపల్ హైస్కూల్ మరియు మరో రెండు స్కూల్లలో అదేవిధంగా మైలవరంలో రెండు సెంటర్ల మరియు తిరువూరులో మూడు సెంటర్లు, జగ్గయ్యపేట నందు నాలుగు సెంటర్లు అంతేకాకుండా నందిగామ నందు మూడు సెంటర్లు( జడ్పీహెచ్ స్కూల్ మరియు శ్రీ విద్యా స్కూల్ ) మరొక స్కూల్ నందు ఓపెన్ ఇంటర్ ఎగ్జామ్స్ నిర్వహిస్తున్నట్లు డిఈఓ యు.వి సుబ్బారావు తెలిపారు.ఓపెన్ ఇంటర్ ఎగ్జామ్స్ సెంటర్ల నిర్వాహకులు మాస్ కాపీయింగ్ చేయిస్తామని విద్యార్థులను నమ్మబలికించి డబ్బులు వసూలు చేస్తే నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకుంటామని డిఈఓ తెలిపారు, అత్యంత పకడ్బందీగా ఓపెన్ ఇంటర్ ఎగ్జామ్స్ ను కట్టుదిట్టంగా డిఈఓ ఆధ్వర్యంలో నిర్వహిస్తుంటే ఆయనపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని డిఈఓ దృష్టికి వెళ్ళగా ఎవరెన్ని తప్పుడు ప్రచారాలు చేసిన నా పందా మారదు. విద్యార్థుల భవిష్యత్తే నాకు ముఖ్యమని ఓపెన్ ఇంటర్ ఎగ్జామ్స్ ను అత్యంత పకడ్బందీగా నిర్వహిస్తాము.

## జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందించిన జయన్న

**గుంతకల్లు మార్చి 03 సూర్య న్యూస్ :** జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ కి గుంతకల్లు పట్టణం లోని యువశక్తి కంప్యూటర్ శిక్షణ సంస్థ డైరెక్టర్ టి.జయన్న వినతి పత్రం



సమర్పించారు.నేను గత 17 సంవత్సరాలు గా అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ చాలా మంది పేద విద్యార్థులకు (అమ్మ నాన్న) లేని విద్యార్థులకు ఉచితంగా కంప్యూటర్ శిక్షణ ను అందిస్తూ చదువుకోవాలన్నా ఆశక్తి ఉన్న విద్యార్థుల కు తన వంతు సహాయంగా ఆర్థిక సహాయం చేస్తూ ముందుకు వెళుతున్నాను.మా సొంత ఊరు యర్రగుంట గ్రామం కుందుర్పి మండలం లో తన పొలం ను కబ్జా చేశారు.తన వద్ద నా పొలానికి సంబంధించిన పట్టా పాసు పుస్తకాలు ఉన్నప్పటికీ దౌర్జన్యం చేసి ఆక్రమించారని ఆవేదన వ్యక్తంచేశారు.తనకు న్యాయం చేయాలని కలెక్టర్ ని కోరగా పరిశీలించి తప్పకుండా న్యాయం చేస్తామని కలెక్టర్ తెలిపినట్లు జయన్న ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమంలో వసంత్ కుమార్, రాజేష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

### తెలంగాణ అసెంబ్లీ సందర్శనకు...

## ఎమ్మెల్యే యార్లగడ్డ విజ్ఞప్తి

**గన్నవరం మార్చి 03 సూర్య న్యూస్ :** గన్నవరం నియోజకవర్గ ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ తన చిన్ననాటి కలను నెరవేర్చుకున్న సందర్భంగా భావోద్వేగంగా



స్పందించారు. అసెంబ్లీకి హాజరయ్యే కోరిక తన 9వ తరగతి నుంచి ఉండేదని తెలిపారు.ఈ కోరికను గన్నవరం ప్రజలు నెరవేర్చా రని ఆయన పేర్కొన్నారు నన్ను ఎమ్మెల్యేగా గెలిపించిన ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడానికి కృషి చేస్తున్నాను, అని ఆయన అన్నారు. చిన్ననాటి రోజుల్లో హైదరాబాద్ అసెంబ్లీనే తనకు గుర్తు వస్తుందని రాష్ట్ర విభజన అనంతరం ఆ కల ఇక్కడ నెరవేరింది. అని ఎమ్మెల్యే యార్లగడ్డ పేర్కొన్నారు. తెలంగాణ అసెంబ్లీని సందర్శించే అవకాశం కల్పించా లనని స్పీకర్, ముఖ్యమంత్రిని యార్లగడ్డ కోరారు.

# వచ్చాం...హాజరు సంతకం పెట్టాం...వెళ్ళిపోయాం...!

### ప్రజాస్పందన కార్యక్రమంలో అధికారుల తీరు...!...అధికారుల అలసత్వంతో నీరు గారుతున్న ప్రజా స్పందన

**హొళగుంద మార్చి 03 సూర్య న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రతి సోమవారం ప్రభుత్వంలోని అన్ని శాఖల అధికారులు ఒకే చోట ఏకీకృతమై ప్రజల చేత వచ్చే ఫిర్యాదులకు సత్వర పరిష్కారం అందించేందుకు ప్రజా స్పందన కార్యక్రమాన్ని ప్రవేశపెట్టింది. అయితే ప్రజాస్పందన కార్యక్రమాన్ని మండలంలో పలు శాఖల అధికారులు నీరుగారిస్తున్నారు. ఇందులో భాగంగా సోమవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో చేపట్టిన ప్రజా స్పందన కార్యక్రమంలో అధికారులు నామమాత్రంగా హాజరు కావడం ఇందుకు నిదర్శనంగా మారింది. ఎంపీడీవో కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రజాస్పాందన కార్యక్రమం బాహాటంగానే జరుగుతున్న ఆయా శాఖల అధికారులు మాత్రం హాజరు కాకపోవటం చూస్తుంటే ఈ కార్యక్రమం లక్ష్యం నెరవేర్చటంలో అధికారుల మక్కువ ఎంత ఉందో వారు హాజరయ్యే స్థితిని బట్టి తెలుస్తోందని పలువురు ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎంపీడీవో కార్యాలయంలో చేపట్టిన ప్రజాస్పందన కార్యక్రమంలో సోమవారం స్థానిక ఎంపీడీవో, రెవిన్యూ అధికారి ముకుందరావు, అగ్రికల్చర్ శాఖ నరసింహులు, మరో శాఖ నుండి ఒక అధికారి తప్పనిస్తే మిగతా శాఖలో కొంతమంది అధికారులు హాజరు పట్టికలో సంతకాలు చేసి తిరిగి వారి వారి కార్యాలయాలకు వెళ్లిపోయారు. అంతేకాకుండా మరికొంతమంది అయితే ఏకంగా హాజరు కాకపోవటం చూస్తుంటే ప్రజాస్పాందనకు అధికారుల స్పందన ఎంత ఉందో వారి హాజరు శాతాన్ని చూస్తే





తెలిసిపోతుంది. అయితే ఎంతోమంది ప్రతి సోమవారం జరిగే ప్రజాస్పాందన కార్యక్రమానికి ఎన్నో ఆశలతో తమ ఫిర్యాదులను అందిస్తే, రోజువారి ప్రత్యేకంగా ఇచ్చే ఫిర్యాదు కన్నా త్వరగా తమ సమస్యలు పరిష్కారం అవుతాయని అందుకే రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ ప్రజా స్పందన కార్యక్రమానికి రాష్ట్రంలోనే ఎంతో ప్రత్యేకత ఉంటుంది. అయితే మండలంలో మాత్రం ఇలాంటి ప్రత్యేకత ఉన్న ప్రజాస్పందన కార్యక్రమాన్ని మాత్రం అధికారులే నీరుగారుస్తున్నారని, ఫిర్యాదులు ఇవ్వటానికి వచ్చిన కొంతమంది మాట్లాడుకొచ్చారు. అంతేకాకుండా ప్రజా స్పందన కార్యక్రమానికి వచ్చి హాజరు పట్టికలో తమ సంతకాలు చేసి మరి తిరిగి వెళ్ళటం దేనికి నిదర్శనమని వారు అధికారుల తీరుపై ప్రశ్నిస్తున్నారు. అయితే సంతకాలు చేసిన అధికారులు కార్యాలయ పనులకు తిరిగి వెళ్లారా లేదా అన్న అనుమానాలు కూడా లేకపోలేదు. ఏది ఏమైనప్పటికీ ప్రభుత్వం ఎంతో ఆదర్శంగా ప్రజా సమస్యలపై ఏర్పాటు చేసిన ప్రజా స్పందనకు అధికారులు ఉన్న లేకపోయినా సమస్యలు పరిష్కరిస్తే చాలని మరి కొంతమంది ప్రజలు వాపోతున్నారు. ఏది ఏమైనప్పటికీ ప్రజాస్పందన కార్యక్రమం పకడ్బందీగా చేపట్టి వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించి, ప్రజాస్పందన కార్యక్రమాన్ని సైతం అధికారులు ఆదరించి, ప్రజలకు ఫిర్యాదులే లేకుండా చేయాలని పలువురు వారి అభ్యర్థనను వెలిబుచ్చారు. మరి ఇప్పటికైనా ప్రజాస్పందన కార్యక్రమాన్ని అధికారులు పకడ్బందీగా చేపడతారా లేదా అన్నది వేచి చూడాలి మరి...!

### సుంకాలు వసూలు చేసే కాంట్రాక్టర్లు మున్సిపాలిటీ

## గెజిట్ ప్రకారం వసూలు చేయాలి

**మున్సిపల్ కమిషనర్ సిఐటియు ఆధ్వర్యంలో వినతి పత్రం**


**ధర్మవరం మార్చి0 3 సూర్య న్యూస్ :** పట్టణం లో మున్సిపల్ కార్యాలయం సిఐటియు మండల కన్వీనర్ జె వి రమణ, కో కన్వీనర్స్ టి.అయూబ్ ఖాన్, ఎల్ ఆదినారాయణ




మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలో తోపుడు బండ్లకు ,గంప వ్యాపారస్తులకు, ఆటోల మీద చేసే వ్యాపారస్తులకు, ప్రతిరోజు సంత మార్కెట్ కు కూరగాయలు తెచ్చే రైతులకు, ఇతరాత్ర స్ట్రీట్ వెండర్స్ కు సుంకాల కాంట్రాక్టర్లు మున్సిపల్ గెజిట్ ప్రకారం సుంకాలు వసూలు చేయకుండా వారి ఇష్టానురాజ్యంగా సుంకాలు వసూలు చేస్తూ. రైతులకు. పట్టణంలోని చిరువ్యాపారస్తులకు అధిక సుంఖాలతో ఇబ్బందులకు గురి చేస్తున్నారని. రోజు వారినుంచి అధికంగా సుంకాలు వసూలు చేయడమేకాకుండా. సోమవారం జరిగే వారాంతపు సంతదినం అయితే కూరగాయలు అమ్మే వారి దగ్గర 50 రూపాయల దగ్గర నుంచి దాదాపు 300 రూపాయల వరకు అందిన కాడికి దండుకుంటున్నారనిముఖ్యమైన పండుగలకు, పట్టణంలో జరుగు ఉత్సవాలకు చిరువ్యాపారస్తుల దగ్గరనుండి అధికంగా డబ్బులు వసూలు చేస్తున్నారని, గతంలో అనేక పర్యాయాలు మున్సిపాలిటీ చట్టంలోని గెజిట్ ప్రకారం వసూలు చేయాలని విజ్ఞప్తి చేశామని అయినప్పటికీ, మున్సిపల్ అధికారులు వారిపై ఎటువంటి చర్యలు చేపట్టలేదని, భవిష్యత్తులో చిరు వ్యాపారస్తులు, రైతులు, ఇతర చిన్న వ్యాపారస్తులతో అధిక సుంఖాలు వసూలు చేస్తే సిఐటియు తోపుడు బండ్ల కార్మిక సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని మున్సిపల్ కమిషనర్ గారికి విజ్ఞప్తి చేస్తూ, వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

## ఘనంగా ఎమ్మెల్యే బుడ్డా జన్మదిన వేడుకలు

**మహానంది మార్చి 03 సూర్య న్యూస్:** శ్రీశైలం నియోజకవర్గం శాసనసభ్యులు బుడ్డా రాజశేఖర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను మహానంది మండలంలోని తెలుగుదేశం అధ్యక్షుడు



ఉల్లి మధు ఆధ్వర్యంలో ఘనం గా నిర్వహించారు. మొదట మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో సోమవారం శ్రీ గంగా కామేశ్వరి సైతం మానం దీశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహానంది లోని ఏస్ వి ఆర్ లాడ్జిలో బుడ్డ రాజశేఖర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. ఈ సందర్భంగా ఉల్లి మధు మాట్లాడుతూ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో మహానంది మండలాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు నరాల మౌలీశ్వర్ రెడ్డి , సుదర్శన్ రెడ్డి, లక్ష్మి నారాయణ యాదవ్, తెలుగు గంగా కెనాల్ అధ్యక్షులు చింతము క్రాంతి కుమార్ యాదవ్, పాశం రాజు, పాణ్యం అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యే



**మహానంది మార్చి03 సూర్య న్యూస్ :** మండల పరిధిలో ని మసీదుపురం గ్రామంలో గత నాలుగు నెలల నుంచి ఎస్సీ కాలనీలో మంచినీళ్ళ బోరు చెడిపోయి త్రాగునీరు రాక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మహానంది తహసిల్దార్ కార్యాలయం వద్ద ఫిబ్రవరి నెల 27వ తేదీన నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో, శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి దృష్టికి మసీదుపురం టీడీపీ నేత నరాల చంద్రమౌళీశ్వర్ రెడ్డి తీసుకెళ్లారు. దీంతో స్పందించిన ఎమ్మెల్యే ఎస్సీ కాలనీలో నీటి సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. సోమవారం అధికారులు స్పందించి బోరును మరమ్మత్తులు చేసి త్రాగునీరు కష్టాలు తీర్చడంతో, ప్రజలు ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపారు.

### మున్సిపల్ పంచాయతీ కార్మికులకు

# ఉచిత వైద్యశిబిరం

**జగ్గయ్యపేట మార్చి03 సూర్య న్యూస్ :** ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా మార్చి 8వ తేదీ శనివారం జగ్గయ్యపేట పట్టణంలోని ఉక్కు కళా వేదికలో సామినేని విమలా భాను ఫౌండేషన్ చైర్మన్ సామినేని విమలభాను ఆధ్వర్యంలో జగ్గయ్య పేట నియోజక వర్గ మున్సిపల్ కార్మికులకు,గ్రామ పంచాయతీ కార్మికులకు విజయ వాడలోని ప్రముఖ డాక్టర్లతో మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తు న్నారు.ఈ ఉచిత వైద్య శిబిరాన్ని మున్సిపల్ కార్మికులు, గ్రామ పంచాయతీ కార్మికులు, మున్సిపల్ కార్యాలయం సిబ్బంది. వినియోగించు కోవా ల్సిందిగా విమలాభాను ఫౌండేషన్ తెలియజేసింది.




# ఏఐకెఎస్ జాతీయ మహాసభలను జయప్రదం చేయండి

### - కౌలు రైతు జిల్లా కార్యదర్శి తిమ్మయ్య

**హొళగుంద మార్చి 03 సూర్య న్యూస్:** ఏఐకేఎస్ ఆధ్వర్యంలో ఈనెల 15 16 17 వ తేదీలలో కర్నూలులో జరగబోయే మహాసభలను జయప్రదం చేయాలని కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి తిమ్మయ్య అన్నారు.ఈ సందర్భంగా సోమవారం మండల కేంద్రంలో మహాసభల కరపత్రాలను రైతులకు పంచుతూ రైతు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ దేశానికి రైతు వెన్నెముక అని చెబుతూనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు నట్టేట మంచుతున్నారని, అలాగే రైతు వ్యతిరేక కార్యకలాపాలను చేస్తూ రైతు లేనిదే రాజ్యము లేదు అని మాయ మాటలు చెబుతూ రైతును నిండా ముంచుకున్నారని మండిపడ్డారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకువస్తున్న నూతన చట్టాల ద్వారా రైతు వ్యవసాయం చేయకుండా కూలీగా మారుతున్నాడని అంతేకాకుండా రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించడంలో విఫలమవడంతో వలసలతో వలస కూలిగా మారి తమ జీవనాన్ని గడుపుతున్నారని అన్నారు. ఇది ఇలానే కొనసాగితే మునుముందు వ్యవసాయం పూర్తిగా నాశనమై, కార్పొరేట్ల పెత్తనం చలామణి అవుతుందని దీంతో రైతు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలన్న కార్పొరేటర్ లే



బ్రోకర్లుగా మారి రైతు నడ్డి విరుస్తారని అన్నారు. అంతేకాకుండా ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయంలో అనుసంధానం చేసి ప్రతి ఎకరాకు 50 మంది కూలీలను ఉపాధి హామీ పథకం ద్వారా ప్రభుత్వమే ఖర్చు భరించేలా నూతన ప్రకరణలు తీసుకువచ్చి రైతుకు మేలు కలిగించేలా చర్యలు చేపట్టాలని అలాగే అన్నదాత సుఖీభవ పేరుతో ప్రభుత్వం ప్రతి రైతుకు 20వేల రూపాయల పెట్టుబడి సాయం కింద ఇస్తామని ఇంతవరకు ఇవ్వకపోవడం ఏంటని ప్రశ్నించారు. అందుకే ఇలాంటి సమస్యలన్నీ మార్చి 15వ తేదీన కర్నూలులో జరగబోయే జాతీయ రైతు మహాసభల కార్యక్రమంలో ప్రతి ఒక్క రైతు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేస్తూ రైతు వ్యతిరేక విధానాలను వెంటనే కేంద్రం వెనక్కు తగ్గేలా చర్యలు చేపట్టాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి కృష్ణయ్య, సీనియర్ నాయకుడు ఇబ్రహీం, కురువ కాదు లింగప్ప శివమ్మ కే సిద్దయ్య కే సిద్ధప్ప మరి స్వామి హనుమంతు మల్లికార్జున గోవిందరాజులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
మంగళవారం 04 మార్చి, 2025

# వెయిట్ లిఫ్టింగ్‌లో సిల్వర్ మెడల్

**కర్నాటి నాగ రామలక్ష్మి**

**తూర్పుగోదావరి /రాజానగరం మార్చి 03 సూర్య న్యూస్:** ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ ఉమెన్ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్షిప్ 87 కేటగిరిలో ఆదికవి నన్నయ



విశ్వవిద్యాలయం విద్యార్థిని కర్నాటి నాగ రామలక్ష్మి సిల్వర్ మెడల్ సాధించారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయంలో సోమవారం విసి ఆచార్య ఎస్ ప్రసన్న శ్రీ నాగరామలక్ష్మిని సన్మానించి మెడల్ ను, ట్రోఫీని ప్రదానం చేసి అభినందించారు. దీనికి సంబంధించిన వివరాలను వీసీ తెలియజేస్తూ ధర్మశాల హిమాచల్ ప్రదేశ్ లో ఫిబ్రవరి 14 నుండి 17వ తేదీ వరకు జరిగిన ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ ఉమెన్ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్షిప్ లో ఆదికవి నన్నయ యూనివర్సిటీ భీమవరం డిఎన్ఆర్ కాలేజ్ విద్యార్థిని కర్నాటి నాగ రామలక్ష్మి సిల్వర్ మెడల్ సాధించారని అన్నారు. చక్కని ప్రతిభ కనబరిచి విశ్వవిద్యాలయానికి పథకం సాధించిన విద్యార్థిని అభినందించారు. ఏప్రిల్ నెలలో గోవాలో జరిగే ఖేలో ఇండియా పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు. రామలక్ష్మి గత ఏడాది జూనియర్ నేషనల్ పోటీలలో సిల్వర్ బ్రాంచ్ మెడల్స్ సాధించారని మరింత పట్టుదలతో భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకునేందుకు ప్రయత్నం చేయాలని తెలియజేశారు. భవిష్యత్తులో అంతర్జాతీయ స్థాయిలో సత్తాచాటి, ప్రభుత్వ ఉద్యోగం సాధించాలని ఆశీర్వదించారు. రామలక్ష్మి ని ప్రోత్సహించిన తల్లిదండ్రులు కళాశాల మరియు విశ్వవిద్యాలయం అధ్యాపకులకు, కోచ్ లను అభినందించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య జి సుధాకర్, ప్రిన్సిపాల్ డా.కె.సుబ్బారావు, టీం మేనేజర్ ఎం.వి.ఎస్.ఎస్. మూర్తి, కోచ్ ఎం. రమేష్, రమణ లు పాల్గొన్నారు.

# వివాహేతర సంబంధం.. ప్రియుడే యముడయ్యాడు..!

**భర్తలేని టైమ్‌లో ఇంటికొచ్చి ప్రాణాలు తీసిన ప్రియుడు..!**

**ఈ మధ్య కాలంలో వివాహేతర సంబంధాలు చాలా ఎక్కువ అయిపోతున్నాయి..?**

**వాటి కారణంగా పచ్చటి కాపురాల్లో చిచ్చులే కాకుండా కొన్ని సార్లు జీవితాలే బలవుతున్నాయి**

**ఎన్టీఆర్ బ్యూరో మార్చ్ 03 సూర్య న్యూస్:–** తాజాగా వివాహేతర సంబంధం ఓ మహిళ ప్రాణాలు తీసింది. చక్కగా భర్త, పిల్లలు ఉన్న ఆమె జీవితంలోకి స్నేహం పేరుతో ఎంట్రీ



ఇచ్చి, ఆ తర్వాత వివాహేతర సంబంధంగా మారి. చివరి ఆమె ప్రాణాలు తీసే కాల యముడు కూడా అతనే అయ్యాడు. సమాచారం మేరకు విజయవాడ నిడమనూరు కావ్య రెయిన్‌బో హాస్పిటల్ లో గతంలో ఆయా గా పని చేసింది. సమయంలోనే నిడమానూరుకు చెందిన వాసు అనే వ్యక్తితో ఆమెకు పరిచయం ఏర్పడింది. ఆ పరిచయం కాస్త స్నేహంగా, ఆ తర్వాత ప్రేమగా మారింది. తరువాత కొంతకాలం ఫోన్లో మాట్లాడుకుంటూ అప్పుడప్పుడు కలుస్తుండేవారు. ఈ విషయం కావ్య భర్త ప్రకాష్‌కు తెలిసిందే. భార్య చేస్తున్న ఈ పనికి ఎంతో బాధపడిన ప్రకాష్.. ఇలా చేయడం సరికాదని, ఇకనైనా మంచిగా ఉండాలంటూ ఆమెను మందలించి, ఆ హాస్పిటల్లో ఆయా ఉద్యోగం మాన్పించి ఇంటి వద్దే ఉంచాడు. కొన్ని రోజులు బాగానే ఉన్నా.. మళ్లీ ప్రియుడు వాసు తరచూ ఫోన్లు చేస్తూ.. తనతో ఫోన్లో మాట్లాడాలని, వివాహేతర బంధం కొనసాగించాలని ఒత్తిడి తెచ్చాడు. అయితే భర్త భయంతో ఆమె వాసును దూరం పెట్టడంతో ఈ విషయంలో తీవ్రంగా ఆగ్రహించిన వాసు అనేక మార్లు నాతో ఫోన్ మాట్లాడమని లేకుంటే చంపేస్తానని బెదిరించాడు. ఇక చివరికి ఆదివారం అంటే మార్చ్ 2, 2025 తెల్లవారు జామున ప్రకాష్ ఇంట్లో లేని సమయంలో కావ్య ఇంటికి వెళ్లాడు వాసు. నీతో కాస్త ఏకాంతంగా మాట్లాడలని, ఆమెను బెడ్‌రూమ్‌లోకి తీసుకెళ్లాడు. ఆ తర్వాత కొద్ది సేపటికి ఏమైందో ఏమో కానీ, ఆమె మెడకు చున్నీతో గట్టిగా బిగించి, చంపేశాడు. ఆ తర్వాత అక్కడి నుంచి పారిపోయాడు. ఈ ఘటనపై మృతురాలి భర్త ప్రకాష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# కోచింగ్ సెంటర్ల పై చర్యలు తీసుకోవాలి



**ఎమ్మిగనూరు మార్చి 03 సూర్య న్యూస్** పట్టణంలో గుర్తింపులేకుండా నిర్వహి స్తున్న టాపర్ గురు కోచింగ్ సెంటర్లు చర్యలు తీసుకోవాలని పిఎస్యు జిల్లా కార్యదర్శి సురేష్ సోమవారం స్పందన కార్యక్రమంలో ఆదోని సబ్ కలెక్టర్ మౌర్యభద్వాజ్ ఉప విద్యాశాఖ అధికారి వెంకటరమణ రెడ్డి కి వినతిపత్రం అందజేశారు. విద్యాలయం నుండి 30 వేల నుండి 70 వేల వరకు అధిక ఫీజులు వసూలు చూస్తున్నారని ప్రభుత్వ అనుమతులు లేకుండా హాస్టల్స్ లేకపోయినా నిబంధనలను తుంగలో తొక్కి అదేచ్ఛంగా సెంటర్ లను నడుపుతున్నారని అన్నారు.

## ప్రశాంతంగా ప్రారంభమైన రెండవ సంవత్సరం ఇంటర్మీడియట్ పరీక్షలు

**హొళగుంద మార్చి 03 సూర్య న్యూస్:** మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు రెండవ సంవత్సరం ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయని కళాశాల ప్రిన్సిపల్ ప్రవీణ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె సోమవారం మాట్లాడుతూ రెండవ సంవత్సరం విద్యార్థులకు తెలుగు హిందీ కన్నడ పబ్లిక్ పరీక్షలతో ప్రారంభమయ్యాయని ఇందులో మొత్తం 166 మంది విద్యార్థులు హాజరుకాగా ముగ్గురు విద్యార్థులు గైర్ హాజరయ్యారని వారు తెలిపారు. పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభించడం కోసం పోలీసులు ప్రత్యేక భద్రతను కల్పించారని, కళాశాల చుట్టూ 144 సెక్షన్ తో భద్రతను కల్పించినట్లు పోలీసులు తెలిపారు.

# ఘనంగా సీనియర్ జర్నలిస్ట్ మరియు పుట్టినరోజు వేడుకలు

**పాత్రికేయ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా-సీనియర్ జర్నలిస్ట్ మర్రి రెడ్డయ్య**

**రైల్వే కోడూరు మార్చి03 సూర్య న్యూస్:** రైల్వే కోడూర్ రెడ్ వుడ్ పార్కు నందు సీనియర్ జర్నలిస్ట్ జి వి ఆర్ సెవెన్ స్టాఫ్ రిపోర్టర్ మరి రెడ్డయ్య పుట్టినరోజు వేడుకలను పాత్రికేయులంతా కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రైల్వే కోడూరు నియోజకవర్గ వ్యాప్తంగా పలువురు ప్రింటింగ్ మరియు ఎలక్ట్రానిక్ పాత్రికేయ మిత్రులంతా కేక్ కట్ చేసి పూలమాలతో ఘనంగా సన్మానించారు సందర్భంగా సీనియర్ జర్నలిస్ట్ మర్రి రెడ్డయ్య మాట్లాడుతూ పుట్టిన వేడుకకు హాజరై శుభాకాంక్షలు తెలిపిన పాత్రికేయ మిత్రులందరికీ కృతజ్ఞతలు తెలిపారు అన్ని రంగాల్లో పనిచేసిన వారికి కచ్చితంగా జీతాలు ఉంటాయని అన్నారు ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారదులుగా ఉంటూ ప్రతినిత్యం ఎప్పుడు ఎటువంటి సంఘటన జరిగిన పాత్రికేయులు అక్కడికి చేరుకుని నలుమూలలో సమాచారాన్ని సేకరించి సమాజానికి తెలియజేయడంలో పాత్రికేయలంతా త్యాగపూరితంగా శ్రమించడం జరుగుతుందన్నారు పాత్రికేయులు సొంత నిధులతో ఆయా ప్రాంతాలకు వెళ్లి ఎంత సమయమైనా హెచ్చించి పూర్తి సమాచారాన్ని సేకరించడంలో పకలూరి నిర్విరామంగా క్షమించి న్యూస్ కవర్ చేయాల్సి ఉంటుందని ఉందని సమాజంలో ఫోర్త్ ఎస్టేట్ అయిన పాత్రికేయుల సమస్యలు మాత్రం తీరడం లేదన్నారు రైల్వే కోడూరు






నియోజకవర్గ వ్యాప్తంగా దశాబ్ద కాలంగా పాత్రికేయ మిత్రులు సొంత ఇంటికి కూడా నోచుకోలేదని ఈ సందర్భంగా తెలియజేశారు త్వరలోనే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్లి పాత్రికేయుల సంక్షేమ అభివృద్ధికి నియోజకవర్గం వ్యాప్తంగా ఉన్న పాత్రికేయ మిత్రులందరికీ ఇంటి స్థలాలు జర్నలిస్ట్ కాలనీ నిర్మాణానికి కృషి చేస్తానన్నారు అంతేకాకుండా ఎప్పుడు ఏ సమస్యలు వచ్చినా ప్రతి పార్టీకి వాళ్ల వాళ్ల పార్టీ నాయకులు అధినాయకుల సహాయ సహకారాలు ఉంటాయని పాత్రికేయుల పిల్లలకి పాత్రికేయులకి అనారోగ్య సమస్యలు తలెత్తితే ఎవరు పట్టించుకునే పాపాన పోలేదని త్వరలోనే పాత్రికేయులకు భరోసా ఇచ్చే విధంగా పాత్రికేయుల సంక్షేమ నిధి ఏర్పాటు చేసి చర్యలు చేపట్టే విధంగా అగ్ర అగ్ర నేతల దృష్టికి తీసుకువెళ్లి తెలియజేస్తానన్నారు. కార్యక్రమంలో పి జె ఎఫ్ ఫోరం కన్వీనర్ డాక్టర్ బియ్యాల రమణ, సీనియర్ జర్నలిస్ట్ బైసాని కిరణ్, కుమార్ రెడ్డయ్య, పులి, వెంకటేష్, వరుణ్ కుమార్, ప్రసాద్ మహేష్, హరి, గొంజిపల్లి, తుంగ భాస్కరరావు, జనసేన నాయకులు అంకి శెట్టి మని నగిరిపాటి మహేష్ పాత్రికేయ మిత్రులు పాల్గొన్నారు.

## ఘనంగా జరిగిన పార్లమెంట్ మాజీ స్పీకర్ జిఎంసి బాలయోగి వర్ధంతి వేడుకలు

**చింతలపూడి మార్చి 03 సూర్య న్యూస్** చింతలపూడి నగర పంచాయతీ ప్రధాన కార్యదర్శి బోడా నాగభూషణం, చింతలపూడి నియోజకవర్గ నాయకులు డా.మారుమూడి థామస్ మాట్లాడుతూ బాలయోగి ఐ.పోలవరం మండలం ఎదుర్లంక గ్రామంలో దళిత



కుటుంబంలో జన్మించారనీ, ఈయన పేద కుటుంబంలో పుట్టి, ఉన్నత చదువులు చదువుకొని తొలి దళిత లోకె సభ స్పీకర్ గా,1998 మార్చి 24 న ప్రమాణ స్వీకారం చేశారని అన్నారు. ఈయన పార్లమెంట్ సభ్యుడిగా కాకుండా శాసనసభ్యుడిగా కుడా, ఉన్నత పదవిని అధిరోహించారని అన్నారు. ఐటిడిపి చింతలపూడి నియోజకవర్గ అధ్యక్షులు బోడ అనీష్ కుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో 38వ స్పీకర్ గా 24 పార్టీల సంకీర్ణ ప్రభుత్వ పక్షంలో సభ నిర్వహణ ప్రతిక్షణం సాంప్రదాయాలు క్షుణ్ణంగా గ్రహించి అన్ని పక్షాల ప్రశంసలను బాలయోగి అందుకున్నారని , తెలుగుదేశం పార్టీ దళితులకు పెద్దపీట వేస్తుందనట%శీ% లో సందేహం లేదని, దళితులందరూ ఆయన చూపిన బాటలో నడిచి అభివృద్ధి చెందాలని అనీష్ ఆకాంక్షించారు. అదేవిధంగా ఆనాటి అమెరికా అధ్యక్షుడు భారతదేశ పార్లమెంటు ఉభయ సభల సంయుక్త సమావేశం కి హాజరై బాలయోగి ని ఉద్దేశించి ఆయన సామర్థ్యాన్ని, నిజాయితీని కొనియాడారని అనీష్ గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో టౌన్ టిడిపి ఎస్సీ సెల్ కార్యదర్శి బోడా సాగర్, పీక నాగేంద్ర, కందికొండ రాజు, సరిపల్లి రాజేష్ తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

## మున్సిపల్ చైర్మన్ ,లేపాక్షి ఆలయ చైర్మన్లకు ఘన సన్మానం

**హిందూపురం మార్చి 03 సూర్య న్యూస్** స్థానిక వాల్మీకి సంఘం అధ్యక్షులు వెంకటరమణ ఆధ్వర్యంలో శివరాత్రి బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించినందుకు చైర్మన్



రమానంద స్వామికి ప్రత్యేకంగా శాలువాతో సన్మానించి సత్కారం చేశారు. సోమవారం స్థానిక మున్సిపల్ చైర్మన్ స్వగృహంలో వాల్మీకి సంఘం నాయకుల ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ డి. ఈ. రమేష్ కుమార్ కు,లేపాక్షి ఆలయ చైర్మన్ రమానందన్ కు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సంఘం నాయకులు ఆదినారాయణప్ప ,ఆకుల సూరి ,రిటైర్డ్ ఏఎస్ఐ లోకేష్, రాజు ,తదితరులు పాల్గొన్నారు.

## రెగ్యులర్ తహశీల్దార్ ను నియమించండి

**సిపిఎం నాయకులు**

**చిలమత్తూరు మార్చి 03 సూర్య న్యూస్ :** మండల కేంద్రంలోని కార్మిక కర్షక కార్యాలయంలో సిపిఎం నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా



కమిటీ సభ్యులు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ చిలమత్తూరు మండలం జిల్లాలోనే అతి పెద్ద మండలం మండలంలో భూ సమస్యలు ఇతరత్రా సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. రెగ్యులర్ తాసిల్దారుని కార్యాలయంలో లేకపోవడంతో కార్యాలయం చుట్టూ తిరుగుతూ అనేక ప్రజల సమస్యలు పరిష్కారం కాలేక పోతున్నాయి. ఇన్చార్జి తహశీల్దార్ గా ఉన్నప్పుడు అనేక అక్రమాలు జరిగాయని ఆరోపణలు ఉన్నాయి. ప్రజలు పాసు పుస్తకాలు కోసం, సంతకాల కోసం, 1 బి లాక్ అయినప్పుడు తహశీల్దార్ లేకపోవడంతో ఒక్క రోజులో సమస్య పరిష్కారం అయ్యే సమస్య వారం రోజులు అయిన సమస్య పరిష్కారం కావడం లేదు. అప్పుడప్పుడు చుట్టపు చూపుగా ఆఫీసు లకు వస్తున్నారు చిలమత్తూరు మండలానికి తహశీల్దారు ఉన్నట్టా లేన్నట్టా అని ప్రజలు చర్చించుకొంటున్నారు. రెగ్యులర్ తాసిల్దారుని నియమించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బాలపురం వెంకటేష్, నాయకులు రామచంద్ర, నరసింహులు, రైతు సంఘం నాయకులు సదా శివ రెడ్డి, నాగరాజు, వెంకటేష్ నాయక్, ఆనంద్ నాయక్, ఆదినారాయణప్ప తదితరులు పాల్గొన్నారు.

## శ్రీలేఖ మృతిపై స్పందించిన నారా లోకేష్

**సి.బెళగల్ మార్చి 03 సూర్య న్యూస్** మండలంలోని పోలకల్ గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత శుక్రవారం ఫిబ్రవరి 28 పాఠశాలలో సైన్స్ డే జరుపుతున్న





నేపథ్యంలో చెట్టు విరిగి 8 మంది విద్యా ర్థులకు గాయాలైన సంగతి తెలిసిందే, కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ, నిన్నటి దినమున 8వ తరగతి చదువుతున్న శ్రీలేఖ మృతి చెందింది. ఈ విషయాన్ని తెలుసు కున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ శాఖ మరియు విద్యాశాఖ మంత్రి వర్యులు నారా లోకేష్ స్పందిస్తూ ఎక్స్ ఖాతాలో, వాట్సాప్ ఖాతాలలో ఈ క్రింది విధంగా స్పందించారు. కర్నూలుజిల్లా సి.బెళగల్ మండలం పోలకల్ జిల్లాపరిషత్ హైస్కూలు ఆవరణలో ఇటీవల దురదష్టవశాత్తు చెట్టు విరిగిపడిన ఘటనలో గాయాలపాలై చికిత్సపొందుతూ 8వతరగతి విద్యార్థిని శ్రీలేఖ (14) మృతి చెందడం నన్ను తీవ్రంగా కలచివేసింది. చిన్నారి శ్రీలేఖ మృతితో ఆమె తల్లిదండ్రులకు కలిగిన నష్టం తీర్చలేనిది. శ్రీలేఖ కుటుంబానికి ప్రభుత్వం అన్నివిధాలా అండగా నిలుస్తుంది అంటూ నారా లోకేష్ స్పందించారు.

# రాష్ట్రాలు దాటిన ఆశయం ఆశయానికి దూరం అడ్డుకాదు

**రాష్ట్రం దాటి వెళ్లి వృద్ధురాలికి పెన్షన్ పంపిణీ చేసిన ఎనర్జీ అసిస్టెంట్ వెంకట్ ప్రతాప్**

**రైల్వే కోడూరు మార్చి 03సూర్య న్యూస్ :** కొర్లకుంట గ్రామానికి చెందిన ముక్కా సరస్వతి అనే వృద్ధురాలు అనారోగ్య కారణంగా హైదరాబాద్ నిజాంపేట సర్దార్ నగర్ లో నివాసం ఉంటున్నారు అనారోగ్య కారణంగా ఆస్పత్రి చికిత్స నిమిత్తం హైదరాబాదులో నివాసం ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందని బాధితురాలు ఎనర్జీ అసిస్టెంట్ కొర్లకుంట సచివాలయానికి చెందిన వెంకట్ ప్రతాప్ కి తెలపగా బాధితురాలు విజ్ఞప్తి మేరకు పెన్షన్ అందించాలని తెలంగాణ రాష్ట్రానికి వెళ్లి ఎన్టీఆర్ భరోసా వృద్ధాప్య పెన్షన్ మూడు నెలలకు గాను 12వేల రూపాయలు ఆదివారం ఉదయం 8 గంటలకి బాధితురాలికి అందజేయడం





జరిగింది. ఈ సందర్భంగా ఎనర్జీ అసిస్టెంట్ ప్రతాప్ మాట్లాడుతూ వృద్ధురాలు అనారోగ్య కారణంగా ఉన్నందున చికిత్స నిమిత్తం హైదరాబాదులో ఉంటున్నట్లు తెలిపారని ఇటువంటి క్లిష్ట పరిస్థితుల్లో ప్రభుత్వం ఇచ్చే పింఛన్ ఆర్థికంగా బాధితురాలికి చేయూతనిచ్చే విధంగా దోహదపడుతుందని భావించి వృద్ధురాలు వద్దకు వెళ్లి పెన్షన్ 3 నెలల పెన్షన్ 12 వేల రూపాయలు అందించడం జరిగిందన్నారు ఆశయానికి దూరం అడ్డు కాదనిభావించి పెన్షన్ అందించాలన్న సంకల్పంతోనే రాష్ట్రం వేరైనా ఆశయం నెరవేర్చేందుకు బాధ్యత తీసుకుని వెళ్లానని అన్నారు ఏది ఏమైనా రాష్ట్రం దాటి వెళ్లి పెన్షన్ పంపిణీ చేసి ప్రతాప్ అందరికీ ఆదర్శంగా నిలిచారని పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

### పదవ తరగతి విద్యార్థినలకు...

# పరీక్ష సామాగ్రి అందించే కార్యక్రమం

**ముఖ్య అతిథులుగా విచ్చేసిన కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ మంజునాథ్ గౌడ్,కాలవ భరత్**

**రాయదుర్గం మార్చి 03 సూర్య న్యూస్** శ్రీరామ్ ఫౌండేషన్ అనూష, అంజి ఆధ్వర్యంలో ప్రముఖ ద్వారకమాయి క్లినిక్ కటారి పశుపతినాథ్ రెడ్డి, డాక్టర్ యువచంద్రిక వారి



సహకారంతో రాయదుర్గం శాసనసభ్యులు కాల్వ శ్రీనివాసులు తనయుడు కాల్వ భారత్, మరియు కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ రాయదుర్గం జనసేన ఇంచార్జ్ కారేగౌడ్ర మంజునాథ్ గౌడ్ ముఖ్య అతిథులుగా సోమవారం రాయదుర్గం పట్టణంలోనే బళ్లారి రోడ్డులో శ్రీ బాల గంగాధర్ తిలక్ హై స్కూల్ లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకుపరీక్ష సామాగ్రి అందించారు.ఈ సందర్భంగా కాలవ భరత్,కారేగౌడ్ర మంజునాథ్ గౌడ్ మాట్లాడుతూ శ్రీరామ్ పౌండేషన్ సంస్థ అధ్యక్షురాలు ఒక మహిళ అయ్యుండి కూడా ఎన్నో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ మహిళలకు ,యువతకు ఆదర్శంగా నిలుస్తూ ఇంతటి బహు గొప్ప కార్యక్రమాన్ని నిర్వహించినందుకు అభినందనలు తెలియజేస్తున్నామన్నారు. అలాగే ప్రతి సమస్యకు తన అండ దండలు అందిస్తూ సమాజ సేవలను ప్రోత్సహిస్తున్న ద్వారక మాయి క్లినిక్ పశుపతి నాథ్ రెడ్డి కి అభినందనలు తెలియజేశారు.అలాగే మీరు రాసే పరీక్షలలో ఉత్తీర్ణత ర్యాంకు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం సేవా భారత్ ట్రస్ట్ వ్యవస్థాపకులు గంగారామ్, తదితరులు పాల్గొన్నారు.

### పిజిఆర్ఎస్ లో రీ ఓపెన్ దరఖాస్తులను

# తక్షణమే పరిష్కరించండి

**పిజిఆర్ఎస్ కు 196 దరఖాస్తులు : జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**నంద్యాల మార్చి 03 సూర్య న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా స్వీకరించి రీ ఓపెన్ అయిన దరఖాస్తులను తక్షణమే పరిష్కరించేందుకు ప్రత్యేక శ్రద్ధ






తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా నలుమూలాల నుంచి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ రాముని నాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు జిల్లా అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ పిజిఆర్ఎస్ లో రీ ఓపెన్ అయిన దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించి ఎప్పటికప్పుడు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సరైన రీతిలో ఎండార్స్ చేయకపోవడం వల్లే పదేపదే దరఖాస్తులు వస్తున్నాయని... సానుకూల దృక్పథంతో ఆలోచించి పరిష్కరిం చేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. నంద్యాల, ఆత్మకూరు, డోన్ డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే ల లాగిన్ లలో 8, డోన్ ఆర్డిఓ లాగిన్ లో 4, డిఐజి లాగిన్ లో 3, డీఎస్ఓ లాగిన్ లో 3, డిపిఓ లాగిన్ లో 2 దరఖాస్తులు రీ ఓపెన్ అయ్యాయని సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో విచారించి పరిష్కార మార్గాలు చూపాలని కలెక్టర్ ఆదేశించారు. సిఎంఓ గ్రీవెన్స్ లకు సంబంధించి బియాండ్ ఎస్ఎల్ఏ లో వున్న 37 దరఖాస్తులు, పెండింగ్ లో ఉన్న 4 రీ ఓపెన్ ధరఖాస్తులు తక్షణమే పరిష్కరించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఏళ్ల తరబడి పరిష్కారం కాని భూ సమస్యలకు రెవిన్యూ అధికారుల సమన్వయంతో పరిష్కరిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.

**పిజిఆర్ఎస్ ద్వారా స్వీకరించిన కొన్ని సమస్యలు...** 1) దొర్నిపాడు మండలం గుండుపాపుల గ్రామ కాపురస్తురాలు రజినీ తనకు వివాహమై ఏడు సంవత్సరాలు అయిందనీ నా భర్త ప్రమాదవశాత్తు ఆక్సిడెంట్ లో మరణించాడని తనకు మూడు సంవత్సరాల కొడుకు ఉన్నాడని జీవనాధారం కోసం వితంతు పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు ను సమర్పించుకున్నారు. 2) నందికొట్కూరు మండల కేంద్రంలోని ఎబిఎం పాలెంకు చెందిన రాజేంద్ర ప్రసాద్ తనకు మద్దిగట్ల గ్రామ పొలిమేరలో సర్వే నంబర్ 58 లో 3.50 ఎకరాల భూమి పూర్వపు పెద్దల నుండి సాగులో ఉందని ఇందుకు సంబంధించి ఆన్లైన్లో నమోదు చేసి పట్టాదారు పాసుపుస్తకాలు మంజూరు చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు ను సమర్పించుకున్నారు. 3) పగిడ్యాల మండలం ఎన్.ఘణపురం గ్రామానికి చెందిన శివలీల తనకు పోలియో వలన రెండు కాళ్ళు లేవని ఎలాంటి ఆధారం లేని నాకు మూడు చక్రాల బండిని మంజూరు చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు ను సమర్పించుకున్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో 196 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ కు అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ వితిన్ ఎస్ఎల్ఏ లోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

### కే.హెచ్. ప్రభుత్వ డిగ్రీ కళాశాల...

# విద్యార్థులకు బహుమతులు

**ధర్మవరం మార్చి 03 సూర్య న్యూస్** పట్టణం లో కె.హెచ్. ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో





ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా.బి.గోపాల్ నాయక్. అధ్వర్యంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కె ప్రభాకర్ రెడ్డి. అధ్యక్షతన సంఘసేవకురాలు డా. మారు గారి సేవలకు గుర్తుగా రక్తదానం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నేత్రదానం డా.మారు సేవలు వృద్ధుల ఆరోగ్యం సంరక్షణ అనే అంశంలపై వ్యాసరచన పోటీ నిర్వహించడం జరిగింది.అందులో పాల్గొన్న విద్యార్థులకులకు సంఘ సేవకులు బహుమతి ప్రదాత కేత లోకేష్. కౌన్సిలర్ విద్యార్థులకు బహుమతులను అందిచడం జరిగింది.ఈ కార్యక్రమంలో మొదటి బహుమతులు వచ్చినవారిలో ఎస్.షమీమ్. ఎస్.జి. ఆసిఫ్.బి.ఎ. మొదటి సంవత్సరం ఎ. నవ్య,ఎస్. సాయి నిఖిల్.బి.ఎస్.సి.మొదటి సంవత్సరం లకు ఇండియన్ రెస్ క్రాస్ సొసైటీ ధర్మవరం వైస్ చైర్మన్ పోల ప్రభాకర్,ఎన్జీఓ కోఆర్డినేటర్ సత్య నిర్ధారన్,బహుమతిలను అందిచడం జరిగింది.ఈ కార్యక్రమంలో అధ్యాపక మరియు అధ్యాపకేతరులు, విద్యార్థులు పాల్గొన్నట్టు డా.కె.ప్రభాకర్ రెడ్డి తెలిపారు.

# దూర ప్రాంతాల ఓపెన్ ఇంటర్ విద్యార్థులకు తప్పని ఇక్కట్లు

**జగ్గయ్యపేట మార్చి03 సూర్య న్యూస్ :** పట్టణంలో ప్రభుత్వ బాలుర,బాలికల ఉన్నత పాఠశాలలు, తపోవన్,చేగు,చైతన్య ప్రైవేటు పాఠశాలలో మొత్తంగా 674 మంది విద్యార్థులు ఓపెన్ ఇంటర్ పరీక్షలు వ్రాయాల్సి ఉంది.వీరిలో 108 మంది విద్యార్థులు హాజరు కాలేదు.566 మంది విద్యార్థులు మాత్రమే పరీక్షకు హాజరు అయ్యారు.ఇప్పటికే సరైన సమాచారం లేక పరీక్ష ఫీజులు సైతం కట్టలేని పేదలు జిల్లాలో వందల మంది విద్యార్థులున్నట్లు తెలుస్తోంది. ఒంగోలు, గుంటూరు, మంగళగిరి, ఏలూరు, గన్నవరం, కంకిపాడు, విజయవాడ, తిరువూరు సుదూర ప్రాంతం నుండి పరీక్షల కోసం వచ్చే అభ్యర్థులను వ్యయ ప్రయాసలకు వారిని గురిచేయడం వెనుక ఆంతర్యం ఏమిటని వచ్చిన వారు ప్రభుత్వ విధానం పట్ల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పరీక్ష నిబంధనలు పక్కదారి పట్టాయని వాదనలు వినిపిస్తున్నాయి.పరీక్షల తరగతి గదుల సమీపంలోనే పాఠ్య పుస్తకాలు కనబడుతున్నాయి.ఎగ్జామ్ నిర్వహించే సెంటర్ సమీపంలో జిరాక్స్ సెంటర్ సైతం తెరచి ఉంది.ఎగ్జామ్ జరుగుతున్న సెంటర్లకి కొన్ని చోట్ల గేట్లకి తాళాలు వేసి ఉండటం గమనార్హం.కొన్ని చోట్ల సిసి కెమారాల కళ్ళు పరీక్షలు పూర్తి అయ్యేవరకు మూసుకొని ఉంటున్నాయనే వినికిడి.దీనితో ఎగ్జామ్ గదులలో విద్యార్థులకు ప్రశ్నా పత్రానికి పరీక్షలు నిర్వహించే వారే ఆన్సర్ చెప్పుతున్నట్లు



కొందరు బహిరంగంగానే అంటున్నారు.పరీక్షలకు ముందు చదువుకొనుటకు బుక్స్ సైతం కొందరి విద్యార్థులకు అందించలేదని బాధను వ్యక్తం చేస్తున్నారు.దూరం ప్రాంతం నుండి వచ్చే వారికి ఎగ్జామ్ సెంటర్ ఎక్కడో అర్థంకాక అవస్థలు పడామని కొందరు తెలియజేశారు.ఫ్లాయింగ్ స్కాడ్ అధికారి ఏ శ్యాంసుందరావు మాట్లాడుతూ అంతా ప్రశాంతంగా పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని,చైతన్య స్కూల్ మాత్రం ఇరుకు గదులు, ఇరుకు బల్లల మధ్య విద్యార్థులు అవస్థలు పడుతున్నట్లు తెలియజేశారు. ఓపెన్ విద్యార్థులను సుదూర ప్రాంతాల విద్యార్థులను దూర ప్రాంతాలుగా పరీక్ష కేంద్రాన్ని వేయడంతో విద్యార్థులను వారి బంధువులు ఇబ్బందులకు గురికావడం వల్ల వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మరో పక్క ఇదే అదునుగా అధికారుల సైతం వారి పనికానించుకోవడం కోసం అనుమతులు పొందిన ప్రైవేటు కాలేజీల యాజమాన్యం వారితో కుమ్మక్కై విద్యార్థుల వద్ద అయిన కాడికి దోచుకొని ఓపెన్ ఇంటర్ కొరకు వస్తున్న విద్యార్థులను మోసగిస్తున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.ఇప్పటికైన ఓపెన్ ఇంటర్ అప్లికేషన్ ఎంటర్ అయిన దగ్గర నుండి పరీక్షల వ్రాసే వరకు విద్యార్థులకు ఎన్ని క్లాస్ లు జరుగుతున్నాయి.అవి ఎక్కడ జరుగుతున్నాయి.వారికి సకాలంలో బుక్స్ అందుతున్నాయా లేదా,ఓపెన్ ఇంటర్ లో ప్రభుత్వ ఉపాధ్యాయుల పాత్ర పై ప్రభుత్వం ప్రత్యేక విచారణ చేపడితే తప్ప,ఓపెన్ ఇంటర్ అసలు విద్యార్థులు నష్టపోయ్యే పరిస్థితులే కనబడుతున్నాయని, అలా జరగకుండా ప్రభుత్వం చూడాలని ప్రజలు కోరుతున్నారు.

### నూతన హెూటల్ నుప్రారంభించిన తెలుగుదేశం పార్టీ

# మండల కన్వీనర్ రుద్రమ నాయుడు

**యాడికి మార్చి 30 సూర్య న్యూస్** మండల కేంద్రంలోని కుంటలో హెూటల్ యజమాని షేక్షావలి( లల్లు) ప్రత్యేక ఆహ్వానం మేరకు సోమవారం నూతన హెూటల్ ను టిడిపి






మండల కన్వీనర్ రుద్రమ నాయుడు చేతులమీదుగా రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. అనంతరం షేక్షావలి రుద్రమ నాయుడు ను పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కో ఆప్షన్ సభ్యులు హాల్దీ సులేమాన్ తెలుగు యువత నాయకుడు కోడూరు నీలకంఠేశ్వర్ రెడ్డి , జె.సి. అభిమాని సెల్ పాయింట్ చాంద్ బాషా ,రహంతుల్లా, శ్రీనివాసులు, మల్లి, మహ్మద్, నబి రసూల్ కోటవీధి షేక్షా, ఫైబర్ చందు, వాల్మీకి పాండు,తదితరులు పాల్గొన్నారు.

### వీఆర్వో ప్రభాకర్ ను వెంటనే సస్పెండ్ చేయాలని

# ఆదోని సబ్ కలెక్టర్ కు వినతి

**ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు గుండు పోగుల నేపాల్**

**మంత్రాలయం ఫిబ్రవరి 03 సూర్య న్యూస్** మండల పరిధిలో ని చిలకలడోణ గ్రామం నందు సమయం పాలన మరియు అధికార దుర్వినియోగం చేస్తున్న విఆర్ఓ ప్రభాకర్ ను



వెంటనే సస్పెండ్ చేయాలని ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు గుండుపోగుల నేపాల్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమయ పాలన అందించుకున్నటువంటి చిలకలడోణ లో ఉన్న గ్రామంలోని ప్రజలకు అందుబాటులో లేకపోవడంతో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారని అందువలన విఆర్ఓ ను వెంటనే సస్పెండ్ చేసి తగిన న్యాయం చేయాలని చిలకలడోణ ప్రజలు ఎన్నో సమస్యలపై వస్తుంటారని కానీ ఈయన మాత్రం అందుబాటులో లేకపోవడంతో చానా ఇబ్బందులకు గురవుతున్నారని ఆయనకు ఫోన్ చేసి ఫోన్ ద్వారా సార్ ఎక్కడున్నారని అడిగితే నేను ఎమ్మార్వో ఆఫీస్ దగ్గర ఉన్నాను ఎందుకు నిమిత్తం వెళ్లారు సార్ మా గ్రామంలో ఉన్నటువంటి సమస్యలను పరిష్కరించకుండా ఇష్టం సారంగా తిరుగుతున్నారు. మూమెంట్ లెటర్ ఉందా అని అడగగా నీకెందుకు అంటూ అవన్నీ మీకు చెప్పాల్సిన అవసరం లేదు నేను వెళ్ళగా అక్కడే ఉన్నటువంటి విఆర్ఓ ను ప్రభాకర్ సార్ మీకు మూమెంట్ లెటర్ ఏమైనా ఇచ్చారా అని అడగగా మాకు ఏమీ ఇవ్వలేదని సమాధానం దాటి వేస్తున్నారు.పదకొండు గంటల సమయం కావస్తున్న రాకున్నటువంటి ఇలా ఎన్నిసార్లు చెప్పినా కూడా సమయం పాలన పాటించినటువంటి విఆర్వో పై అధికారులు స్పందించి వేంటనే తగిన చర్యలు తీసుకోవాలని ఆదోని సబ్ కలెక్టర్ భరద్వాజ్ కి ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు గుండు పోగుల నేపాల్ విన్నవించుకున్నారు. లేనియెడల ప్రజా సంఘాలను కలుపుకొని ప్రజల ద్వారా పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని వారు తెలియజేశారు.ఈ కార్యక్రమాల్లో శక మహానంది,సల్మాన్, ఏపీ ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బాలయోగికి ఘన నివాళులు

**రాయదుర్గం మార్చి 03 సూర్య న్యూస్** టిడిపి నాయకులు దళిత నేత జిఎంసి బాలయోగి వర్ధంతి సందర్భంగా టిడిపి నాయకులు బిఎం నాదల్ పుష్పగుచ్ఛాలతో ఘనంగా నివాళులర్పించారు.ఆయన మాట్లాడుతూ



తెలుగుదేశం పార్టీ గర్వించే నాయకులు దేశంలోనే అత్యున్నతమైన లోక్ సభ తొలి దళిత స్పీకర్ గా సేవలందించి దేశ రాజకీయాల్లో తనదైన ముద్రవేసిన కోనసీమ ముద్దుబిడ్డ, టీడీపీ నేత స్వర్గీయ జీఎంసీ బాలయోగి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పిస్తున్నాను. బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి అహర్నిశలు కృషిచేసిన మహెూన్నత వ్యక్తి బాలయోగి సామాన్య కుటుంబంలో జన్మించి అత్యున్నతమైన లోక్ సభ స్పీకర్ గా ఎదిగిన బాలయోగి గారి జీవితం స్ఫూర్తిదాయకం అని రాష్ట్రానికి, దేశానికి ఆయన చేసిన సేవలను స్మరించుకుంటూ బాలయోగి ఆశయసాధనకు ప్రతిఒక్కరం పునరంకితమవుదాం అన్నారు.

### వైసిపి బూత్ కమిటీ జోనల్ అధ్యక్షుడిగా

# తల్లం భరత్‌కుమార్ రెడ్డి

**రైల్వే కోడూరు మార్చి 03 సూర్య న్యూస్:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బూత్ కమిటీ జోనల్ అధ్యక్షుడిగా తల్లెం భరత్ కుమార్ రెడ్డిని నియమిస్తూ తాడేపల్లి వైయస్సార్ పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి నియామక పత్రాన్ని జారీ చేశారు వైయస్సార్ పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ కార్యకర్తలకు నాయకులకు అందుబాటులో



ఉంటూ పని చేస్తున్న తల్లెం భరత్ కుమార్ రెడ్డిని బూత్ కమిటీ జోనల్ అధ్యక్షుడుగా నియమించడం పట్ల పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా తల్లం భరత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి నాపై నమ్మకంతో కేటాయించిన పదవికి వన్నె తెచ్చే విధంగా పార్టీ శ్రేణులతో కలిసి పని చేస్తానన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డికి అన్నమయ్య జిల్లా అధ్యక్షులు ఆకేపాటి అమర్నాథ్ రెడ్డికి మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు కృతజ్ఞతలు తెలిపారు.

# అభాగ్యలకు అన్న వితరణ కార్యక్రమం

**ధర్మవరం మార్చి 03 సూర్య న్యూస్** పట్టణం లో రజిని ట్రస్టు /రక్త బంధం ట్రస్ట్ ఆధ్వర్యంలో ధర్మవరం పట్టణానికి చెందిన రాధా రంగ మండలి సత్యసాయి జిల్లా అధ్యక్షులు. బిజెపి నాయకులు మిరియాల అంజి పుట్టినరోజు సందర్భంగా వారి కుటుంబ సభ్యులు సహకారం తో ధర్మవరం రైల్వే స్టేషన్ చుట్టుపక్కల నిరాశ యాత్రీకులకు అన్నదానము చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కన్నా వెంకటేష్ మాట్లాడుతూ పుట్టినరోజు సందర్భంగా అన్నదానం చేయడం జరిగింది. అభాగ్యులకు అన్నదానంచేయడం




గొప్పదానం ఇలాంటి కార్యక్రమాలు చేయడం చాలా సంతోషంగా ఉంది. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు సమాజ సేవకులు నాగరాజు మాట్లాడుతూ మన ఇంట్లో జరిగే ఫంక్షన్లకు కానీ వర్ధంతి కానీ మనకు ఉన్నదాంట్లో కొంతైనా పేదవారికి పంచడం చాలా సంతోషకరమని తెలియజేశారు ట్రస్ట్ సభ్యులు సురేష్. మాట్లాడుతూ అన్నదానము రక్తదానం చేయాలనుకున్నవాళ్లు 9391553146- 9731135903 ఫోన్ నెంబర్ సంప్రదించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు కేత లోకేష్, కన్నా వెంకటేష్, నాగరాజు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# హత్య కేసులో వీడిన మిస్టరీ

**రెండు రోజుల్లో నిందితుడిని పట్టుకున్న పోలీసులు...వివరాలు వెల్లడించిన డిఎస్పి రవీంద్ర రెడ్డి**

**మణుగూరు మార్చి 03 సూర్య న్యూస్:** సింగరేణి ఏరియా దుర్గా ఇన్ఫ్రా మైనింగ్ ప్రవేట్ లిమిటెడ్ ఓబి కంపెనీలో మెకానిక్ హెల్పర్ గా పనిచేస్తున్న ముని ప్రసాద్ విశ్వకర్మ (35) హత్య కేసులో మిస్టరీ వీడిందని డీఎస్పీ రవీందర్ రెడ్డి తెలిపారు. సోమవారం మణుగూరు డిఎస్పి కార్యాలయంలో డిఎస్పీ రవీందర్ రెడ్డి విలేకరులతో సమావేశం నిర్వహించారు. డిఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం దుర్గా ఇన్ఫ్రా మైనింగ్ ప్రవేట్ లిమిటెడ్ ఓబీ కంపెనీలో మెకానిక్ హెల్పర్లుగా పని చేస్తున్న ఇద్దరు ప్రాణ స్నేహితుల మధ్యలో వాగ్వాదం జరిగి కోపోద్రిక్తుడైన వినోద్ సింగ్ మద్యం మత్తులో ముని ప్రసాద్ విశ్వకర్మ తలపై బండరాయితో బలంగా మోదడం వలన ముని ప్రసాద్ విశ్వకర్మ అక్కడికక్కడే మృతిచెందాడని మణుగూరు డిఎస్పి తెలిపారు. ఫిబ్రవరి 27 రాత్రి మణుగూరు దుర్గా కంపెనీలో మెకానిక్ హెల్పర్ గా పనిచేయుచున్న మధ్యప్రదేశ్ రాష్ట్రంకు చెందిన ముని ప్రసాద్ విశ్వకర్మ క్యాంప్ సమీపంలో హత్యకు గురైన విషయం తెలిసిందేనన్నారు. ఈ సంఘటనపై ఫిబ్రవరి 28 దుర్గా కంపెనీ మేనేజర్ ముత్తుకుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు




నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామని తెలిపారు. దర్యాప్తు లో భాగంగా క్లూస్ టీం, డాగ్స్ స్క్వాడ్ లతో క్యాంప్ చుట్టుప్రక్కల అనుమానితుల ఆధారాల కోసం దర్యాప్తు ముమ్మరం చేశామన్నారు. సీఐ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో ఎస్సైలు ప్రసాద్, రంజిత్, ట్రైనీ ఎస్ఐ మనీషాలతో మూడు బృందాలు గా ఏర్పడి చుట్టు ప్రక్కల బెల్ట్ షాపులు ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో మృతుడు తిరిగిన చోట్ల సీసీ కెమెరాలు అనుమానితుల గురించి వివరాలు సేకరించడం జరిగిందన్నారు. మార్చి 2న అనుమానితులుగా ఉన్న గుజరాత్ రాష్ట్రానికి చెందిన పరం వినోద్ సింగ్ ఆధారాలతో విచారించగా నేరాన్ని ఒప్పుకున్నాడని తెలిపారు. గుజరాత్ రాష్ట్రం పంచ మహా జిల్లా గోగాంబ మండలానికి చెందిన వాడని తెలిపారు. మృతుడు ఇద్దరు ప్రాణ స్నేహితులు ఫిబ్రవరి 27 రాత్రి 7 గంటలకు నేరస్తుడు, మృతుడు తమ డ్యూటీ ముగించుకొని మణుగూరు పూల మార్కెట్ ఏరియాలలో బెల్ట్ షాపులో మద్యం ఫ్రైడ్ రైస్ తీసుకొని క్యాంపు దగ్గరలో గల కాలువలో మద్యం సేవిస్తుండగా ఇద్దరి మధ్యలో వాగ్వాదం జరిగి హత్యకు దారి తీసిందని తెలిపారు. ఈ కేసును సేదించిన సిఐ సతీష్ కుమార్ తో పాటు అతనికి సహకరించిన ఎస్సైలు ప్రసాద్ రంజిత్ , ట్రైనీ ఎస్సై మనీషా సిబ్బంది వీర, షమీం, రామారావు లను డిఎస్పీ అభినందించారు.

### గ్రామీణ ప్రాంతాల రోడ్ల సమస్యను పరిష్కరించడంలో

# ప్రభుత్వం విఫలం

**గ్రామీణ ప్రాంతాల రోడ్ల నిర్మాణం చేపట్టాలని ఎంపీడీవో కార్యాలయం ముందు:డి వైఎఫ్ఐ**

**దేవనకొండ మార్చి 03సూర్య న్యూస్ :** మండలంలోని గ్రామీణ ప్రాంతాల్లో అధ్వానంగా ప్రజానీకానికి తీవ్ర ఇబ్బందికరంగా మరియు ధ్వంసమైన రోడ్లని కొత్త రోడ్డును




వేయడంలోనూ మరమ్మత్తులు చేయడంలోనూ ప్రభుత్వం విఫలమైందని ఈ నేపథ్యంలోనే ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని గ్రామీణ ప్రాంతాల లింక్ రోడ్లను వెంటనే నూతన రోడ్లు వేయడం మరమ్మతులు చేసే పనులు ప్రారంభించాలని డివైఎఫ్ఐ మండల కార్యదర్శి కే శ్రీనివాసులు ,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బి వీరశేఖర్ లు డిమాండ్ చేశారు. సోమవారం నాడు భారత ప్రజాతంత్ర యువజన సంఘం (డివైఎఫ్ఐ )మండల కమిటీ ఆధ్వర్యంలో మండలంలోని గ్రామీణ ప్రాంతాల రోడ్ల నిర్మాణం మరవతులకై స్థానిక ఎంపీడీవో కార్యాలయం దగ్గర ఆందోళన నిర్వహించారు అంతకుముందు స్థానిక బస్టాండ్ నుండి ఎంపీడీవో కార్యాలయం వరకు డివైఎఫ్ఐ కార్యకర్తలు మరియు ఆయా గ్రామాల ప్రజలు ర్యాలీగా వచ్చి ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా డివైఎఫ్ఐ మండల నాయకులు పెద్దయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల కార్యదర్శి కే శ్రీనివాసులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బి వీర శేఖర్ , వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి మహబూబ్ బాషా, సిఐటియు మండల కార్యదర్శి అశోక్ లో మాట్లాడుతూ మండలంలోని రోడ్లు పూర్తిగా ధ్వంసమై రవాణాకు రాకపోకలకు తీవ్ర ఇబ్బందికరంగా ఉన్న పాలకులు పట్టించుకోవడంలేదని కూటమి ప్రభుత్వం మా ప్రాధాన్యత రోడ్లకే అని చెప్పిన అమలులో మాత్రం వెనకబడుతున్నారని వెంటనే మండలంలోని రోడ్ల నిర్మాణం కోసం యుద్ధ ప్రాతిపదికన కృషి చేయాలని వారు డిమాండ్ చేశారు. ప్రజా అవసరాలకు రవాణా వ్యవస్థ కీలకమైంది, గ్రామీణ ప్రాంతాల రోడ్లు మెరుగ్గా ఉండటం వలన అన్ని రకాల రవాణా అవసరాల, అత్యవసర పరిస్థితులలో ఉపయోకరంగా ఉంటుంది ప్రజాజీవనంలో రవాణా వ్యవస్థ అత్యంత కీలకమైంది. మండల కేంద్రం మరియు ఇతర ప్రధాన ప్రాంతాలకు మండలంలోని 44 గ్రామాల నుండి రవాణా సౌకర్యం అస్తవ్యస్తంగా ఉంది ప్రధానంగా ఈదుల బండ నుండి బేతపల్లి ,బండపల్లి రోడ్డు దశాబ్ద కాలంగా నూతన నిర్మాణం కు మరమ్మతులకు నోచుకోగా వేలాదిమంది రవాణా సౌకర్యానికి ఆటంకిగా, తీవ్ర ఇబ్బందికరంగా మారింది పలు ప్రమాదాలకు నిలయమైంది అదేవిధంగా కప్పట్రాళ్ల- నెల్లిబండ- బండగట్టు కు సంబంధించిన రోడ్డు పూర్తిగా ధ్వంసమై అయినా ప్రభుత్వం పట్టించుకునే పాపాన పోలేదు అదేవిధంగా మండలంలో పెద్ద గ్రామమైన తెర్నేకల్ కు పోవాలంటే పుల్లాపురం నుండి వాహనదారులకు చుక్కలు కనపడతాయని, కరివేముల నుండి తెర్నేకల్ మీదుగా బైలుప్పల వరకు రోడ్డు అధ్వాన పరిస్థితిలో ఉంది అదే విధంగా దేవనకొండ -పల్లె దొడ్డి -జిల్లేడు బుడకల -మాదాపురం రోడ్డు ప్రయాణికులకు తీవ్ర అసౌకర్యంగా ప్రమాదాలకు నిలయంగా ఉందని,అదేవిధంగా గుండ్లకొండ నుండి బంటుపల్లి రోడ్డు మరియు కరివేముల జిల్లేడు బుడుకల రోడ్డు కుంకనూరు పొట్లపాడు రోడ్లు దారుణంగా ఉన్నాయని కావున మండలంలోని రోడ్ల నిర్మాణం వెంటనే చేపట్టాలని అందుకు తగ్గ నిధులు కేటాయించాలని ప్రజా రవాణాకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని వారు డిమాండ్ చేశారు ఎన్నికల సందర్భంగా ప్రతి నాయకుడు మాట్లాడడం ఎన్నికల తర్వాత మరిచిపోవడం పరిపాటిగా మారింది గ్రామీణ ప్రాంతాల రోడ్లను వెంటనే నిర్మాణాలు చేపట్టాలని డిమాండ్ చేశారు, అనంతరం డిమాండ్ ల తో కూడిన వినతి పత్రాన్ని ఇన్చార్జి ఎంపీడీవో కి అందజేశారు.ఈ కార్యక్రమంలో తెర్నేకల్ కుంకనూరు పొట్లపాడు బండగట్టు ప్రజలతో పాటుగా డివైఎఫ్ఐ మరియు ప్రజాసంఘాల నాయకులు యూసుఫ్ బాషా, బజారి, శ్రీనివాసులు, సుధాకర్, రవీంద్ర, లోకయ్య, రమేష్, బలరాముడు, మహేష్, రంగడు,రాము, రాయుడు, రాముడు, బండ్లయ్య డివైఎఫ్ఐ కార్యకర్తలు పాల్గొన్నారు.

### స్నేహితుడి పిల్లలకి 50 వేల రూపాయలు ఆర్థిక సహకారం అందజేసిన

# 2007 బ్యాచ్ పూర్వ విద్యార్థులు

**రుద్రవరం మార్చి03 సూర్య న్యూస్** మండల కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2002 నుండి 2007 బ్యాచ్ పూర్వ విద్యార్థులు తమ



తో చదివిన రెడ్డిపల్లె కు చెందిన నాగశేషు అనే విద్యార్థి కొన్ని రోజుల క్రిందట అనారోగ్యంతో మరణించాడు. అతనికి ఒక కుమార్తె మరియు ఇద్దరు కుమారులు ఉన్నారు. స్నేహితుడి మరణవార్త తెలుసుకున్న 2002 నుండి 2007 వ సంవత్సరం పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు తమ వంతు సహాయంగా రూ 51500 రూపాయలు పాప పేరు మీద పోస్టాఫీసు లో డిపాజిట్ చేసి పిల్లల తల్లికి అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో కూడా తమ తోటి విద్యార్థులను ఆపద సమయంలో అండగా ఉన్నామని, భవిష్యత్తులో కూడా మరిన్ని సేవా కార్యక్రమాలు చేయడానికి కృషి చేస్తున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాశీం, సురేంద్ర, మహేష్ రెడ్డి, నేపాల్ రెడ్డి, నరసింహ, మస్తాన్, లక్ష్మీనారాయణ, నాగేంద్ర, హుసేని, బాల చౌడయ్య, ప్రసాద్, ప్రసాద్ రెడ్డి, బాలుడు, బాలా వెంకటయ్య, వెంకట రమణ, రాజేంద్ర, మా బాషా తదితరులు పాల్గొన్నారు.

### ఉపాధి హామీ లో 8 వారాల

# పెండింగ్ వేతనాలు చెల్లించాలి

**వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బి వీర శేఖర్**

**దేవనకొండ మార్చి 03సూర్య న్యూస్** గ్రామీణ ఉపాధి హామీ పథకంలో చేసిన 8 వారాలుగా చేసిన పనికి వేతనాలు బకాయితో కూలీలు తీవ్ర ఇబ్బందులకు



గురవుతున్నారని వెంటనే పెండింగ్ బిల్లులు చెల్లించాలని వ్యవసాయ కారం సంఘం జిల్లా అధ్యక్షులు బి వీరశేఖర్ మండల కార్యదర్శి మహబూబ్ బాషా లు డిమాండ్ చేశారు. సోమవారం నాడు వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో ఇన్చార్జ్ ఎంపీడీవో మరియు ఏపీవో లకు వినతిపత్రం పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాదాపుగా రెండు నెలలుగా చేసిన పనికి వేతనాలు ఇవ్వకుంటే ఎలా బతక బతకాలని ప్రభుత్వము మరియు అధికారులు కూలీలకు వేతనాలు ఇవ్వడంలో తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వారు పేర్కొన్నారు గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ఇట్లాంటి చర్యలు ద్వారా ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే కుట్ర చేస్తుందని విమర్శించారు పెండింగ్ వేతనాలు పని ప్రదేశంలో మౌలిక సదుపాయాలు కల్పించాలని అదేవిధంగా రాజకీయాలకతీతంగా గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వహించాలని వారి కోరారు గ్రామీణ ఉపాధి హామీ పథకం లక్ష కోట్ల బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు పెండింగ్ బిల్లులు చెల్లించుకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సంఘం మండల ఉపాధ్యక్షులు యూసుఫ్ బాషా, బజారి, గాజుల శ్రీనివాసులు, లక్ష్మిరెడ్డి, సిఐటియు మండల కార్యదర్శి అశోక్, ,సుధాకర్, రవీంద్ర, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగులకు మూడు చక్రాల సైకిళ్లు పంపిణీ

**బాల్య వివాహాల నిర్మూలనకు కృషి చేయండి : జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**నంద్యాల మార్చి 03 సూర్య న్యూస్** ప్రజా సమస్యల పరిష్కార వేదికలో మూడు చక్రాల సైకిళ్లు కావాలని దరఖాస్తు చేసుకున్న వికలాంగ లబ్ధిదారులకు వీల్ చైర్ లను పంపిణీ చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో భాగంగా వికలాంగులకు వీల్ చైర్లు, దివ్యాంగ విద్యార్థులకు ల్యాప్ ట్యాప్ లను కలెక్టర్ పంపిణీ చేసారు. జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ రామునాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు జిల్లా అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ పిజిఆర్ఎస్ లో వీల్ చైర్ కావాలని దరఖాస్తు చేసుకున్న ఐదు మంది వికలాంగుల లబ్ధిదారులకు మూడు చక్రాల సైకిళ్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఒక్కో వీల్ చైర్ 8000 రూపాయల విలువగల 5 వీల్ చైర్లను ఐదు మంది వికలాంగ లబ్ధిదారులకు పంపిణీ చేశామన్నారు. అలాగే ఆరు మంది దివ్యాంగ విద్యార్థులకు 30 వేల రూపాయల విలువ చేసే ల్యాప్ ట్యాప్ లను పంపిణీ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఇకనుండి వీల్ చైర్స్ కొరకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు వీల్ చైర్ లను ఇంటి వద్దనే పంపిణీ చేసేలా



చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వికలాంగుల సంక్షేమ అధికారులను ఆదేశించారు.ఈ నెల 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా బాల్య వివాహాల నిర్మూలన కోసం సంతకాల సేకరణ చేపట్టడం జరుగుతోందని... ఈ మేరకు అన్ని మండలాలలో కూడా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం జిల్లా



కలెక్టర్ బాల్య వివాహాలకు వ్యతిరేకంగా కృషి చేస్తానని జిల్లా, డివిజన్, నియోజకవర్గ, మండల స్థాయి అధికారులతో ప్రతిజ్ఞ చేయించారు. పిజిఆర్ఎస్ హాల్ ఆవరణలో ఏర్పాటు చేసిన సంతకాల సేకరణలో కలెక్టర్, జాయింట్ కలెక్టర్ అన్ని శాఖల జిల్లా ఉన్నతాధికారులు సంతకాలు చేసారు.

### జిల్లాలో బాల్య వివాహాల నిర్మూలనకు

# ప్రతి ఒక్కరూ కృషిచేయాలి

**బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ నిర్వహించిన జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

**కర్నూలు మార్చి 03 సూర్య న్యూస్** జిల్లాలో బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పిలుపునిచ్చారు.కలెక్టరేట్ లోని సునయన







ఆడిటోరియంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న వారోత్సవాల్లో భాగం గా బాల్య వివాహాలకు వ్యతిరేకంగా జిల్లా కలెక్టర్ అధికారులతో ప్రతిజ్ఞ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాల్య వివాహాలు ఒక సాంఘిక దురాచారం, నేరం అని తెలిపారు. బాల్య వివాహాల వల్ల బాలికల విద్యా, రక్షణ, ఆరోగ్యం, అభివృద్ధికి ఆటంకం కలుగుతుందని, వారి కలలను సాకారం చేసుకునే అవకాశాలను దూరం చేస్తుందని తెలిపారు. బాల్య వివాహ రహిత ఆంధ్ర ప్రదేశ్ ను తీర్చిదిద్దడంలో భాగంగా జిల్లాలో బాల్య వివాహాలు జరగకుండా చూడాలని కలెక్టర్ కోరారు..గ్రామాల్లో బాల్య వివాహాల వల్ల జరిగే అనర్ధాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.అంతకు ముందు "ఆడపిల్లను రక్షిద్దాం – ఆడపిల్లను చదివిద్దాం" అనే నినాదంతో ఏర్పాటు చేసిన సంతకాల సేకరణ ఫ్లెక్సీ పై జిల్లా కలెక్టర్ సంతకం చేసి, కలెక్టరేట్ ఆవరణ లో మొక్కలు నాటారు.. అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, డిఆర్వో వెంకట నారాయణమ్మ, ఐసిడిఎస్ పిడి నిర్మల, జిల్లా అధికారులు కూడా సంతకాలు చేశారు.

## అభాగ్యలకు అన్న వితరణ కార్యక్రమం : రజిని ట్రస్టు & రక్త బంధం

**ధర్మవరం మార్చి 03 సూర్య న్యూస్** పట్టణంలో రజిని ట్రస్టు /రక్త బంధం ట్రస్ట్ ఆధ్వర్యంలో హిందూపూర్ కి చెందిన దాసరి సత్యనారాయణపుట్టినరోజు సందర్భంగా వారి కుటుంబ సభ్యులు



సహకారం తో ధర్మవరం రైల్వే స్టేషన్ చుట్టుపక్కల నిరాశ యాత్రికులకు అన్నదానము చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కన్నా వెంకటేష్. మాట్లాడుతూ పుట్టినరోజు సందర్భంగా అన్నదానం చేయడం జరిగింది అభాగ్యులకు అన్నదానంచేయడం గొప్పదానం ఇలాంటి కార్యక్రమాలు చేయడం చాలా సంతోషంగా ఉంది.ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు సమాజ సేవకులు నాగరాజు మాట్లాడుతూ మన ఇంట్లో జరిగే ఫంక్షన్లకు కానీ .%ఎ%వర్ధంతి కానీ మనకు ఉన్నదాంట్లో కొంతైనా పేదవారికి పంచడం చాలా సంతోషకరమని తెలియజేశారు ట్రస్ట్ సభ్యులు సురేష్. మాట్లాడుతూ అన్నదానము రక్తదానం చేయాలనుకున్నవాళ్లు 9391553146, 9731135903 ఫోన్ నెంబర్ సంప్రదించాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు కేత లోకేష్, కన్నా వెంకటేష్, నాగరాజు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

### శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ రథ చక్రాల నిర్మాణానికి

# 3 లక్షల రూపాయిలు విరాళం

**కౌతాళం మార్చి 03 సూర్య న్యూస్:** మండల పరిధిలో ని మేలిగనూరు గ్రామం నందు తుంగభద్ర నది తీరాన వెలసిన రామలింగేశ్వర స్వామి దేవాలయ నూతన రథ చక్రాల





నిర్మాణానికి సిరుగుప్ప కాంగ్రెస్ ఎంఎల్ఏ బి.ఎం నాగరాజు 3లక్షల రూపాయిలు ఆలయ పీఠాధిపతులకు అందజేశారు. ఎంఎల్ఏ బి ఎం నాగరాజు అసెంబ్లీ సమావేశాల్లో ఉన్నందున్న వారి కుటుంబ సభ్యులు బి. ఎం అంబికమ్మ, మణికంఠ, మరియు కౌతాళం మండలం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చూడి ఉలిగయ్య అంద చేశారు. అనంతరం ఆలయం పీఠాధిపతులు ఎం ఎల్ ఏ బి ఎం నాగరాజు మరియు వారి కుటుంబ సభ్యులకు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వదించారు. మరియు స్వామివారి ప్రసాదాలను వారికి అందజేశారు. ఎం ఎల్ ఏ బి ఎం నాగరాజు ఆర్థిక సహాయం చేసి గొప్ప మనస్సు చాటుకున్నారని గ్రామ ప్రజలు కొనియాడారు. అర్చకులు మరియు గ్రామ ప్రజలు మండల నాయకులు ఎం ఎల్ ఏ నాగరాజు కుటుంబానికి ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు మరియు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చూడి ఉల్లిగయ్య మరియు కార్యకర్తలు ఉమేష్,పవన్ కుమార్, దేశాయ్ శివ చూడి, కురువ నాగేష్,హనుమంతు, లక్కే గోవిందు, రిషి మొదలగు వారు పాల్గొన్నారు.

# కార్యకర్తలు అందరూ కలిసి రండి

**జిల్లా అధ్యక్షుడు టిసి వరుణ్ పిలుపు**

**పామిడి మార్చి 03 సూర్య న్యూస్** రాష్ట్ర ప్రజల కోసం యువత కోసం నిరుద్యోగుల కోసం జనసేన పార్టీ స్థాపించి 11 సంవత్సరం ఆవిర్భావ దినోత్సవ జనసేన పార్టీ వ్యవస్థాపకుడు



పిఠాపురం ఎమ్మెల్యే ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో జరుపుకుంటున్నందున అధ్యక్షుడు టి సి వరుణ్ ఆదేశాల మేరకు పామిడి మండలంలో ఉన్నటువం టి ప్రతి ఒక్క కార్యకర్త నేడు యాదవ కళ్యాణ మండపం రాంనగర్ నందు ఉన్న కళ్యాణ మండపంలో జరగబోయే సమావేశానికి ప్రతి ఒక్క కార్యకర్త రావాలన్నారు ఎందుకంటే పిఠాపురంలో జనసేన ఆవిర్భావ దినోత్సవం ఎన్నో సంవత్సరాల నుంచి కష్టాలు పడి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆవిర్భావ దినోత్సవ పండగలు జరుపుకునేందుకు మనమందరం కలిసికట్టుగా బయలుదేరి ఎలా పాల్గొనాలని ఉద్దేశంతో నీ సభ జరుగుతున్న ప్రతి కార్యకర్త రావాలని జిల్లా అధ్యక్షుడు తీసి వరుణ్ పిలుపునిచ్చారు.

# కర్నూలు జిల్లాలో నాటుసారాను సమూలంగా నిర్మూలించాలి

**నాటుసారా తయారీపై టోల్ ఫ్రీ నెం : 14405 కు కాల్ చేసి సమాచారమివ్వండి**

**నవోదయం 2.0 పోస్టర్లను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

**కర్నూలు మార్చి 03 సూర్య న్యూస్** జిల్లాను నాటుసారా రహిత జిల్లాగా మార్చడమే.. నవోదయం 2.0 కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం అని, ఆ దిశగా జిల్లాలో.. సమూలంగా నాటుసారాను నిర్మూలించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు.గురువారం కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియం లో జిల్లా ప్రొహిబిషన్ %డ% ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో నాటుసారా నిర్మూలనా కార్యక్రమం "నవోదయం 2.0" పై రూపొందించిన పోస్టర్ ను కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని నాటుసారా రహిత రాష్ట్రంగా మార్చడమే లక్ష్యంగా.. నాటుసారాను నిర్మూలించడానికి ప్రభుత్వం నవోదయం 2.0 కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. ప్రభుత్వ లక్ష్యం నెరవేరేలా.. క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బంది ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలన్నారు.నవోదయం 2.0 కార్యక్రమం ద్వారా గ్రామాలు, పట్టణాలలో అవగాహన సదస్సులు, ప్రచార కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా నాటుసారా వినియోగం వల్ల కలిగే.. ఆరోగ్య, సామాజిక, ఆర్థిక దుష్ప్రభావాలను వివరించాలని, నాటుసారా సేవించడం వల్ల కలిగే తెలియజేసి జిల్లాను నాటుసారా రహితంగా మార్చడంలో తమ వంతు కృషి చేయాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో



ప్రమాదాలపై ప్రజల్లో విస్తృత అవగాహన పెంచాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..జిల్లాను, రాష్ట్రాన్ని నాటుసారా రహితంగా తీర్చిదిద్దాలని లక్ష్యంతో ప్రతి ఒక్కరు పని చేయాలని కలెక్టర్ ఆదేశించారు.జిల్లాలో ఎక్కడైనా నాటుసారా, అక్రమ మద్యం, గంజాయి సరఫరా వంటి సమాచారం తెలిస్తే.. టోల్ ఫ్రీ నెం : 14405 కు కాల్ చేసి అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, డిఆర్ వెంకట నారాయణమ్మ, జిల్లా ప్రొహిబిషన్ %డ% ఎక్సైజ్ సూపరింటెండెంట్ సుధీర్ కుమార్, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ రామకృష్ణారెడ్డి, ఎస్ ఐ ఇంద్రకరణ్ తేజ, హెడ్ కానిస్టేబుల్ సాయి బాబా, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

### రెవిన్యూ అధికారుల నిర్లక్ష్యం పై తాసిల్దార్ కార్యాలయంలో

## బైఠాయించిన సిపిఎం నాయకులు

**దేవనకొండ మార్చి 03 సూర్య న్యూస్** మండలంలో రెవెన్యూ అధికారుల నిర్లక్ష్య ధోరణి పై సిపిఎం జిల్లా నాయకులు బి వీరశేఖర్,మండల కమిటీ సభ్యులు అశోక్, మా



మహబూబ్ బాషా లు తాసిల్దార్ కార్యాలయంలో సోమవారం బైఠాయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెర్నేకల్ గ్రామానికి చెందిన మాభాష అనే రైతుకు381/1 లో 7 ఎకరాలు వ్యవసాయ పొలము లో 27 సెంట్లు హంద్రీనీవా కాలువ కింద పోయిందని, అయితే మిగిలిన 6 ఎకరాల 63 సెంట్లు పట్టాదారు పాసు బుక్కులో ఎక్కించాల్సి ఉండగా రీ సర్వే పేరుతో 6 ఎకరాల 30 సెంట్లు మాత్రమే రెవెన్యూ రికార్డులో ఉందన్నారు. ఇంకా 33 సెంట్లు రావాల్సి ఉందని, 33 సెంట్లు మరో రైతుకు ఎక్కించారని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా 382 – ఏ సర్వే నెంబర్ లో 1.50 ఎకరాలకు గాను 50 సెంట్లు హంద్రీనీవా కాలువ లోకి వెళ్లిందని 50 సెంట్లు పరిహారం ఇవ్వకుండానే ఆన్లైన్ రికార్డులో తొలగించారని ఇది రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యమని విమర్శించారు. రెవిన్యూ కార్యాలయం చుట్టూ పలుమార్లు ప్రదక్షణలు చేసినప్పటికీ సమస్యను పరిష్కరించ లేదన్నారు.సర్వేయర్, విఆర్ఓ నిర్లక్ష్యంతోనే రైతుకు అన్యాయం చేశారని పేర్కొన్నారు. కార్యాలయంలో బైఠాయించిన సిపిఎం నాయకులతో జూనియర్ మల్లికార్జున కలుగజేసుకొని సమస్యను మంగళవారం పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో విరమించారు.

## వార్షిక ఫైరింగ్ ప్రాక్టీస్‌లో జిల్లా ఎస్పీ

**కాకినాడ బ్యూరో/ పెద్దాపురం మార్చి 02 సూర్య న్యూస్** సాయుధ దళాల మొబలైజేషన్ వార్షిక ఫైరింగ్ ప్రాక్టీస్ ను సోమవారం స్థానిక పెద్దాపురం ఫైరింగ్ రేంజ్ లో



నిర్వహించారు.ఈ ఫైరింగ్ ప్రాక్టీస్ కు జిల్లా ఎస్పీ జి బిందు మాధవ్ హాజరైనారు. ఈ సందర్భంగా ఎస్పీ అత్యాధునిక ఎ కె -47, ఇన్సాస్, ఎస్ ఎల్ ఆర్ , ఎస్ ఎం -5 తదితర లాంగ్ రేంజ్ మరియు షార్ట్ రేంజ్ 9ఎం ఎం,పిస్టల్ ఆయుధాలతో ఫైరింగ్ ప్రాక్టీస్ చేయడం జరిగింది. జిల్లాలో సాయుధ దళ అధికారులు, సిబ్బంది చేసిన ఫైరింగ్ ప్రాక్టీస్ పట్ల జిల్లా ఎస్పీ సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ వార్షిక ఫైరింగ్ ప్రాక్టీస్ కార్యక్రమంలో అదనపు ఎస్పీ పరిపాలన ఏంజెవి భాస్కర రావు, అదనపు ఎస్పీ ఏఆర్ శ్రీనివాస రావు, ట్రైనీ ఏఎస్పీ సుస్మిత, ట్రైనీ డిఎస్పీ జీవన, ఆర్ఐ.ఏఆర్. నరసింహ మూర్తి, సాయుధ దళ సబ్ ఇన్స్పెక్టర్లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

### మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ ఆధ్వర్యంలో

## కుక్కలు నరసమ్మకి అంత్యక్రియలు

**యాడికి మార్చి 03 సూర్య న్యూస్** మండలంలోని బోయరెడ్డిపల్లి గ్రామంలో నివసిస్తున్న కుక్కల నరసమ్మ అనారోగ్యంతో సోమవారం ఉదయం మృతి చెందడం జరిగింది.





మృతురాలికి భర్త కొన్నేళ్ల కిందటే మృతి చెందడం జరిగింది.. మృతురాలికి కొడుకులు కూడా ఎవరు లేకపోవడం చేత ఆమె మరిది కుక్కల ఓబులేసు యాడికి మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ వారికి సమాచారం ఇవ్వడం జరిగింది. యాడికి నుంచి బోయరెడ్డిపల్లి గ్రామానికి మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ సభ్యులు వెళ్లి కుక్కల నరసమ్మ అంత్యక్రియలు వారి సాంప్రదాయ పద్ధతిలో పూర్తి చేయడం జరిగింది. అంత్యక్రియల కార్యక్రమానికి ఎవరు లేని వారికి అన్ని మీరే అయ్యి అంత్యక్రియల కార్యక్రమం పూర్తి చేస్తున్నందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని చుట్టుపక్కల వారు తెలియజేశారు. ఈ అంత్యక్రియల కార్యక్రమంలో యాడికి మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ సభ్యులు మరియు వేడుకాపుర ఫౌండేషన్ సభ్యులు బండారు బాలకృష్ణ, చందగాని ధృవ నారాయణ, ఆలూరు చంద్రశేఖర్ రెడ్డి, వంకం కొండయ్య, టి లక్ష్మీకాంతమ్మ పాల్గొనడం జరిగింది.

### సిద్దయ్య గుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని పరిశీలించిన

## టిటిడి ఇంజనీరింగ్ అధికారులు మనోజ్, దివాకర్

**ధర్మవరం మార్చి 03 సూర్య న్యూస్** పట్టణం లో సిద్దయ్య గుట్టలో వెలిసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని టీటీడీ ఇంజనీరింగ్ ఎస్ ఈ.మనోహర్, జే ఈ దివాకర్



పరిశీలించారు. గత కొన్ని నెలల కిందట ఆలయ కమిటీ చైర్మన్ సంకారపు జయశ్రీ, సభ్యులు కలిసి టీటీడీ బిఆర్ నాయుడుకు ఆలయ నిర్మాణమునకు సహకరించాలన్న దరఖాస్తులు అందజేయడం జరిగింది. ఈ నేపథ్యంలో తిరుమల తిరుపతి నుంచి వచ్చిన ఇంజనీరింగ్ అధికారులు కు జయశ్రీ తో పాటు ఆలయ కమిటీ సభ్యులు ఆలయ నిర్మాణపు పనులను వివరించుతూ, ఆలయాన్ని పరిశీలింప చేశారు. ఆలయ కట్టడ నిర్మాణం పట్ల టిటిడి అధికారులు సంతృప్తిని వ్యక్తం చేశారు. అనంతరం చైర్మన్ సంకారపు జయ శ్రీ మాట్లాడుతూ తాము ఇచ్చిన వినతి మేరకు టీటీడీ అధికారులు రావడం శుభ పరిమాణం అని, టీటీడీ అనుగ్రహంతో నిర్మాణం చేపట్టుటకు ఒక సంకేతం రావడం సంతోషించదగ్గ విషయమని తెలిపారు. కంటూర్ మ్యాప్ ద్వారా గుడి స్థల వివరాలను అధికారులకు తెలపడం జరిగిందన్నారు. టీటీడీ ద్వారా మెయిన్ రోడ్డు దగ్గర ఆర్చ్, టీటీడీ కళ్యాణమండపం, ఉంజల సేవ అవసరమని తెలపడం జరిగిందని తెలిపారు. ఆలయ కమిటీ దాతల సహకారంతో గుడి నిర్మాణం జరుగుతోందని, పట్టణ ప్రజలు, భక్తాదులు, దాతలు గుడి నిర్మాణములో భాగస్వాములు ఐ సహాయ సహకారాలు అందించారని తెలిపారు. ఇంకను ఐదు లేదా ఆరు కోట్లతో గుడి నిర్మాణం చేపట్టాల్సిన అవసరం ఉందని, 2026 సంవత్సరం నాటికి పూర్తిచేసే ప్రయత్నంలో నిమగ్నం కావడం జరిగిందని తెలిపారు. ఈ ఆలయం దాదాపు 500సంవత్సరాల కిందట అతి పురాతనమైన ఆలయము అయినందున నూతన నిర్మాణ పనులు చేపట్టడం జరిగిందని తెలిపారు. టీటీడీ ద్వారా ఇప్పుడు వచ్చిన ఇంజనీరింగ్ అధికారుల యొక్క ప్రతిపాదనలతో మాకు తప్పక సహాయం అందుతుందన్న ఆశాభావాన్ని వారు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు నరేందర్ రెడ్డి, గంగిరెడ్డి ,టైలర్ కృష్ణ ,శ్రీనివాసరెడ్డి, పుట్లూరు నరసింహులు, జూజారు ప్రకాష్, అవినాష్ ,కలవల మురళీధర్, డిజైనర్ తపతి నాగరాజు, ఓవి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

### ఆలయ చైర్మన్ ను సన్మానించిన...

## పురం డిఎస్పి మహేష్ లేపాక్షి మండల అధికారులు

**హిందూపురం మార్చి 0 3సూర్య న్యూస్** లేపాక్షి బ్రహ్మతవాలు విజయవంతం కు కృషి చేసిన ఆలయ చైర్మన్ ను పురం డి ఎస్ పి సోమవారం ఘనంగా సన్మానం గావించారు. లేపాక్షి దుర్గా వీరభద్ర పాపనేశ్వర స్వాముల శివరాత్రి బ్రహ్మరథోత్సవాలు విజయవంతం కావడానికి ప్రభుత్వ అధికారులు ప్రత్యేక చొరవ చూపి సహాయ సహకారాలు అందించి ఉత్సవాలను విజయవంతంగా ముందుకు తీసుకెళ్లారని ఆలయ కమిటీ చైర్మన్ కరణం రమా నందన్ పేర్కొన్నారు. సోమవారం మధ్యాహ్నం దేవాలయంలోని నాట్యమండపంలో ప్రభుత్వ అధికారుల ఆత్మీయ అభినందన సభ చైర్మన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. మొదట దేవాలయంలో అధికారులు అందరితో కలిసి దుర్గా వీరభద్ర పాపనేశ్వర స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాదాలు అందించారు. ఆశీర్వాద మండపంలో అధికారులకు ఆలయ అర్చకులు ఆశీర్వాదం చేశారు. అనంతరం చైర్మన్ శాఖల వారిగా పూలమాలలు సెలవులు తోపాటు బ్రహ్మోత్సవాల జ్ఞాపికను అందజేశారు. అనంతరం చైర్మన్ కు డిఎస్పీ మహేష్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున సన్మాన కార్యక్రమం




నిర్వహించారు. ప్రతి ఏడాది శివరాత్రి ఉత్సవాలను తోపాటు దసరా ఉత్సవాలను దేవాలయంలో పెద్ద ఎత్తున నిర్వహించడం జరుగుతుందని భవిష్యత్తులో ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆధ్వర్యంలో మరిన్ని కార్యక్రమాలు చేపడతామని ప్రతి దేవాలయ కార్యక్రమానికి అధికారులు ఇదేవిధంగా సలహాలు సూచనలతో పాటు తమ బాధ్యతలను నిర్వహించాలని ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపిన చైర్మన్ రమ నందన్. ఈ కార్యక్రమంలో కార్య నిర్వహణ అధికారి నరసింహమూర్తి ,సీఐ ఆంజనేయులు, రూరల్ సీఐ జనార్ధన్, సిఐ కరీం, ఎస్ఐ మునీర్ అహ్మద్ నరేంద్ర, ఎంఈఓ నాగరాజు నాయక్, వ్యవసాయ అధికారి శ్రీలత, డిప్యూటీ తాసిల్దార్ కుమార్ రెడ్డి,విద్యుత్ శాఖ ఇంజనీర్ వెంకటేశ్వర్లు, ఎంపీడీవో నరసింహమూర్తి, ఏ పి టూరిజం మేనేజర్ లక్ష్మణరావు,కేంద్ర పురావస్తు శాఖ సిబ్బంది రాము, దేవాదాయ శాఖ సిబ్బంది సహాయ సహకారాలు అందించిన రమా నందన్ మిత్ర మండలి సభ్యులు పేరు పేరున కృతజ్ఞతలు తెలిపారు.

### శ్రీలేఖ కుటుంబానికి

### ఐదు లక్షల రూపాయల చెక్కుల పంపిణీ చేస్తున్న...

## ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి

**సి.బెళగల్ మార్చి 03 సూర్య న్యూస్ :** మండలంలోని పోలకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత శుక్రవారం సైన్స్ డే సందర్భంగా ఎగ్జిబిషన్ నిర్వహిస్తుండగా



ప్రమాదవశాత్తు చెట్టు విరిగి విద్యార్థులపై పడగా 8 మంది విద్యార్థులకు గాయాలైన విషయం తెలిసిందే, ఎనిమిదో తరగతి చదువుతున్న శ్రీలేఖ కర్నూల్ ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ నిన్న ఆదివారం ఉదయం 10 గంటలకు మృతి చెందగా, మృతి చెందిన కుటుంబానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటి, విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ స్పందిస్తూ ఐదు లక్షల రూపాయల చెక్కును ప్రకటించడంతో మృతిచెందిన శ్రీలేఖ కుటుంబానికి కర్నూల్ డిఇఓ శామ్యూల్ పాల్, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి కుటుంబానికి 5 లక్షల రూపాయల చెక్కును మృతి చెందిన శ్రీలేఖ తల్లిదండ్రులు దస్తగిరి శిరీషలకు పంపిణీ చేశారు. చెక్కు పంపిణీ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమాదేవి, స్కూల్ కమిటీ చైర్మన్ చిన్న రామయ్య, సి.బెళగల్ మాజీ జెడ్పిటిసి చంద్రశేఖర్, టిడిపి సీనియర్ నాయకులు తిమ్మప్ప, అమర్నాథ్ టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గాదెలదిన్నెలో ఎద్దుల పరుగు పందె పోటీలు

**విడవలూరు మార్చి03 సూర్య న్యూస్** మహాశివరాత్రిని పురస్కరించుకొని విడవలూరు మండలంలోని గాదెల దిన్నె లో ఆదివారం ఎద్దుల పరుగుపంద పోటీలను నిర్వహించారు.





గ్రామానికి చెందిన ఎల్లంపల్లి దిలీప్,కోడిమెర్లశేషయ్య , కోడిమెర్లవెంకటేశ్వర్ల ఆధ్వర్యంలో మండల స్థాయి ఎడ్ల పరుగు పందాలను నిర్వహించారు. ఈ పోటీలలో మొదటి స్థానంలో ఊటుకూరు పెద్దపాలెం చెందిన అంకయ్య ఎద్దులు మొదటి స్థానంలో నిలువుగా పదివేల రూపాయల నగదు బహుమతిని అందజేశారు. అలాగే రెండో స్థానంలో నిలిచిన రామతీర్థం రాఘవ ఎడ్లకు 8000 రూపాయల నగదు బహుమతిని, మూడవ స్థానంలో నిలిచిన వావిళ్ళ సాయి ఎడ్లకు 6000 నగదు బహుమతిని, అందజేశారు. ఈ బహుమతులలో మొదటి బహుమతికి నగదును గ్రామానికి చెందిన కోడిమర్ల వెంకటేశ్వర్లు , రెండో బహుమతి కింద తిరుమల, మూడో బహుమతి కింద ప్రసాద్ బాబాయ్ అందజేశారు . ఈ కార్యక్రమంలో నిర్వాహకులు శివ, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

### 11,689 మద్యం ,1944,50 లీటర్లు సారా

## ధ్వంసం చేసిన పోలీసులు

**ఆత్రేయపురం/ రావులపాలెం మార్చి 03 సూర్య న్యూస్ :** అక్రమ మద్యాన్ని సోమవారం పోలీసులు జెసిపి మిషన్ తో తొక్కించి ధ్వంసం చేశారు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం గతంలో నమోదైన డిపిఎల్, ఎన్ డి పి ఎల్, ఐడి నికర కేసుల్లో స్వాధీనం పరుచుకున్న, మద్యం, నాటు సారాని, కోనసీమ జిల్లా అమలాపురం ఎస్పీ, డిప్యూటీ కమిషనర్, కాకినాడ ఎక్సైజ్ ఆదేశాల మేరకు, ఆత్రేయపురం, రావులపాలెం, కొత్తపేట, ఆలమూరు, నాలుగు పోలీస్ స్టేషన్లో 296 కేసులు నమోదై సుమారు11,689 మద్యం సీసాలు,1944,50 లీటర్లు , నాటు సారాని






అసిస్టెంట్ సూపర్డెంట్, జి అమర్ బాబు, ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఆధ్వర్యంలో మద్యం సీసాలు ధ్వంసం చేశారు. ఈ కార్యక్రమంలో రావులపాలెం సిఐ విద్యాసాగర్, రావులపాలెం టౌన్ సీఐ శేఖర్ బాబు, ఆలమూరు ఎస్సై కే అశోక్, ఆత్రేయపురం ఎస్ఐ ఎస్ రాము, కొత్తపేట ఎస్సై సురేంద్ర, రెవెన్యూ అధికారి కొండేటి సత్య ప్రసాద్, చింతపర్తి వెంకటేశ్వర పాల్గొన్నారు.

## ప్రతి మహిళా లక్షాది కారిగా ఎదగాలి

### మున్సిపల్ చైర్మన్ రమేష్

**హిందూపురం మార్చి 03సూర్య న్యూస్** పురపాలక సంఘం పరిధిలో 23వ వార్డు సత్యనారాయణ పేట నందు గల గణేష్ మహిళా సమైక్య కార్యనిర్వహణ వర్గ



సమావేశములో పాల్గొన్న మునిసిపల్ చైర్ పర్సన్ డి.ఈ. రమేష్ కుమార్ ఈ కార్యక్రమం గురించి చైర్ పర్సన్ మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదగాలనే ధ్యేయంతో సమైక్య ద్వారా రుణాలు తీసుకొని సంఘంలో ఉన్న ప్రతి మహిళా ఉపాది పొంది లక్షధికారిగా ఎదగాలి అని అన్నారు,ఒక వ్యాపార వేత్త గా తీర్చిదిద్దడమే రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యమని తెలియజేశారు. అనంతరం మహిళా సమైక్య సంఘము లావాదేవీలు తనిఖీ చేసి, లావాదేవాలు సక్రమంగా ఉన్నాయని తెలిపినారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఆయుబ్, ఇంచార్జ్ ఆరిఫ్, టీడీపీ నాయకులు అన్వర్, డీఎంసి గంగులయ్య, సీ.ఓ. లు నాగేశ్వరీ, తౌసిఫ్, ఆర్పీ లు మరియు ఈ.సి. మెంబర్లు, తదితరులు పాల్గొన్నారు.

### చిలకలడోన అంగన్వాడి -1 టీచర్ సుందరమ్మపై...

## విచారణ జరిపి సస్పెండ్ చేయాలి- ఏబీవీపీ

**మంత్రాలయం మార్చి 03 సూర్య న్యూస్** మండల పరిధిలోని చిలకలడోన గ్రామం నందు అంగన్వాడీ -1 సెంటర్లో విధులు నిర్వహిస్తున్న టీచర్ సుందరమ్మ పై విచారణ జరిపించి విధుల నుండి తొలగించాలని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ ఆధ్వర్యంలో ఆదోని సబ్ కలెక్టర్ కి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఏబీవీపీ నాయకులు మారుతి మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి మెనూ పాటించకుండా, ప్రభుత్వ నియమ నిబంధనలను తుంగలోకి తొక్కడం జరుగుతుందని ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా మెనూ పాటించాలని పిల్లలకు నాణ్య మైన భోజనాన్ని అందించి వారికి బాల్యంలోనే మంచి నడవడికలు నేర్పించాల్సిన అంగన్వాడీ టీచర్ సుందరమ్మ ప్రభుత్వ ఆకాంక్షలకు విరుద్ధంగా చిలకలడోన గ్రామం అంగన్వాడి 1 సెంటర్లో విధులు నిర్వహిస్తున్న టువంటి టీచర్ విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని మరియు కోడిగుడ్లను అందించక పోవడం దారుణమని ఇష్టారాజ్యంగా ఆమె వ్యవహరిస్తూ



తనకు నచ్చినట్లుగా విద్యార్థులకు వంట వండించడం జరుగుతుందని అంగన్వాడి మీటింగ్ పేరుతో ఎలాంటి మూమెంట్ లెటర్ లేకపోయినా తమకు నచ్చినట్టుగా వ్యవహరించడం జరుగుతుందని బాలింతలకు, చిన్న పిల్లలకు మంచి అలవాట్లు క్రమశిక్షణ నేర్పించాల్సి నటువంటి టీచర్లే చిన్న పిల్లల పట్ల ఇలా చేయడం దారుణమని చిన్నపిల్లలు అందరూ హాజరు కాకపోయినా, హాజరు అయినట్టు వేసుకొని దుర్వినియోగం చేస్తూ ప్రతిరోజూ పదిమంది పిల్లలు అంగన్వాడీ సెంటరకు వస్తే ముప్పై మంది పిల్లలు వచ్చినట్లు రికార్డులలో చూపిస్తున్నారని అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కావున సంబంధిత అధికారులు ఆమెపై విచారణ జరిపి విధుల నుండి తొలగించాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే విరుపాక్షి జన్మదిన వేడుకలు
# విజయవంతం చేద్దాం

**జెడ్పిటిసి /మండల కన్వీనర్ కిట్టు**

**దేవనకొండ మార్చి 03సూర్య న్యూస్ :** ఆలూరు నియోజకవర్గం ఎమ్మెల్యే విరుపాక్షి జన్మదిన వేడుకలు విజయవంతం చేయాలని మండల జడ్పిటిసి / మండల కన్వీనర్ కిట్టు



సోమవారం విలేకరుల సమావే శంలో ఆయన తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ నేడు ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి జన్మదిన వేడుకలు స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాల యంలో జన్మదిన వేడుకలు విజయవంతం చేయాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సర్పంచులు మరియు ఎంపీటీసీలు వార్డ్ నెంబర్లు,ఎంపీపీ అదేవిధంగా కోఆప్షన్ నెంబర్లు వివిధ పదవుల్లో ఉన్నటువంటి వ్యక్తులు కార్యకర్తలు ప్రతి ఒక్కరు ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని వారు తెలిపారు.

## రామలింగేశ్వర ఆలయ నిర్మాణంకు
# ఐదు లక్షలు విరాళం

**హిందూపురం మార్చి 03 సూర్య న్యూస్ :** నందమూరి బాలకృష్ణ ఆశీస్సులతో శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం అభివృద్ధి కోరకు మాజీ మున్సిపల్ చైర్మన్ రవిళ్ల లక్ష్మి



నాగరాజు 5 లక్షలు రూపాయలు సోమవారం కమిటీ సభ్యులకు అందచేశారు.కంచి సముద్రంలో కొత్తగా నిర్మిస్తున్న శ్రీ రామ లింగేశ్వర స్వామి దేవాలయం సహాయ సహకారాలు అందిస్తున్న నాగరాజు కు కమిటీ సభ్యులు మరియు గ్రామ పెద్దలు కృతజ్ఞతలు తెలిపారు. మాజీ చైర్మన్ లక్ష్మి నాగరాజు మాట్లాడుతూ ఆలయ నిర్మాణానికి భవిష్యత్ లొ మరింత సహాయ సహకారాలు అందిస్తానని మాట ఇవ్వడం జరింగింది.ఈ కార్యక్రమం లొ ఆలయ కమిటీ సభ్యులు హరి, ఈడిగ చంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన నిరుపేదలకు...
# ఇంటి స్థలాలు ఇవ్వాలి : సిపిఎం


**మంత్రాలయం మార్చి 03 సూర్య న్యూస్** మండల పరిధిలోని అర్హులైన నిరుపేద అందరికీ ఇంటి స్థలాలు కేటాయించాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి హెచ్




జయరాజు నాయకులు బి అనిల్ కోరారు. సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాల యంలో తహసీల్దార్ ఎస్ రవి కి డిమాండ్ తో కూడిన వినతి పత్రాన్ని అందజే శారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూలి పనులు చేసుకుంటూ జీవనం గడుపుతున్న వారందరికీ ఇంటి స్థలాలు కేటాయించాలన్నారు. మండల కేంద్రంలో చాలా మంది పేదలకు ఇంటి స్థలాలు లేక ఇల్లు లేక అద్దె ఇళ్లలో జీవనం గడుపుతున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. అలాంటి పేదలని గుర్తించి ఇంటి స్థలాలు కేటాయించాలని కూటమి ప్రభుత్వానికి డిమాండ్.ఈ కార్యక్రమంలో టి. లక్ష్మన్న. దేవిపుత్ర హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## మండల కార్యాలయంలో...
# ప్రజా సమస్యల పరిష్కార వేదిక


**సి.బెళగల్ మార్చి0 3 సూర్య న్యూస్ :** మండలంలోని రెవెన్యూ కార్యాలయంలో నేడు సోమవారం కావడంతో తహసిల్దార్ పురుషోత్తముడు ఆధ్వర్యంలో ప్రజా సమస్యల



పరిష్కార వేదిక నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి మండల స్థాయి అధికారులు మండల అభివృద్ధి అధికారి రాణెమ్మ, మండల వ్యవసాయ అధికారి మల్లేష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు తాహసిల్దార్ పురుషోత్తముడు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి రెండు ఫిర్యాదులు వచ్చాయని అవి ఒకటి అంతర్జాలంలో పేరు మార్చాలని, మరి ఒకటి సదరు అర్జిదారుడు ఇంటి పట్టా ఇవ్వాలని రెండు ఫిర్యాదులు వచ్చాయని ఈ రెండు ఫిర్యాదులను పరిశీలించి త్వరలో పరిష్కరిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొత్తకోట విఆర్ఓ గౌరీ ప్రియ అర్జీదారులు పాల్గొన్నారు.

# ఘనంగా బాలయోగి వర్ధంతి వేడుకలు

**రావులపాలెం మార్చి 03సూర్య న్యూస్ :** స్వర్గీయ పార్లమెంట్ స్పీకర్ జిఎంసి బాలయోగి వర్ధంతి వేడుకలు తెలుగు తమ్ముళ్లు ఘనంగా నిర్వహించారు. సోమవారం మండల



తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గుత్తుల పట్టాభి రామారావు ఆధ్వర్యంలో రావులపాలెం తెలుగుదేశం పార్టీ క్యాంప్ కార్యాలయం వద్ద బాలయోగి చిత్రపటానికి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు పూలదండ వేసి నివాళులర్పించారు . అనంతరం ఆయన చేసిన సేవా కార్యక్రమాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ,కాసా విజయ సాగర్, సిద్ది రెడ్డి శ్రీను కొప్పిశెట్టి ప్రసాద్, గుర్రాల నాగభూషణం ,చేకూరి మురళి సాధనాల శీను, బొంతు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# వాల్మీకులకు ఎస్.టీ రిజర్వేషన్ సాధించేదాకా పోరాడతాం

**వాల్మీకి బోయల ఎస్.టి రిజర్వేషన్ బిల్లు పార్లమెంటులో ఆమోదించేలా ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేయాలి...విఆర్పిఎస్ చలో కలెక్టరేట్ విజయవంతం**

**ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించిన వి ఆర్ పి ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మద్దూరు సుభాష్ చంద్ర బోస్**

**కర్నూలు మార్చి 03 సూర్య న్యూస్:** వాల్మీకులకు ఎస్ టి రిజర్వేషన్ సాధించేదాకా వాల్మీకి రిజర్వేషన్ పోరాట సమితి ఆద్వర్యంలో పోరాటం కొనసాగిస్తామని వీ ఆర్ పి ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మద్దూరు సుభాష్ చంద్రబోస్ తెలిపారు.ఈ మేరకు సోమవారం నాడు వి ఆర్ పి ఎస్ కర్నూలు జిల్లా కమిటీ నేతలు జిల్లా అధ్యక్షులు మొలగవెల్లి రాంజ నేయులు,ఖాసిం నాయుడు,గోనెగండ్ల మురళి నాయుడు, డాక్టర్ రాఘవేంద్ర ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా వి ఆర్ పి ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మద్దూరు సుభాష్ చంద్రబోస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా బోస్ మాట్లాడుతూ గత 18 సంవత్సరాలుగా వి ఆర్ పి ఎస్ ఆధ్వర్యంలో పోరాటం చేస్తున్నామని తెలిపారు. వి ఆర్ పి ఎస్ పోరాటం పలితంగానే రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ తీర్మానం చేసి కేంద్రానికి సిఫారసు చేసిందని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు వాల్మీకుల అభివృద్ధి







పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా కేంద్రప్రభుత్వంతో మాట్లాడి వాల్మీకుల ఎస్ టి రిజర్వేషన్ బిల్లు పార్లమెంటు లో అమోదించేలా కృషి చేయాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం వాల్మీకుల డిమాండ్ ను నిర్లక్ష్యం చేస్తే త్వరలో వాల్మీకుల చలో అసెంబ్లీ కార్యక్రమానికి పిలుపిస్థామని బోస్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వి ఆర్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు మొలగవెల్లి రామాంజ నేయులు,, వి ఆర్ పి ఎస్ నేతలు గోనెగండ్ల మురళీ నాయుడు,ఖాసిం నాయుడు,డాక్టర్ రాఘవేంద్ర,మాట్లాడుతూ ఎస్ టి రిజర్వేషన్ సాధించడం కోసం ఎటువంటి త్యాగాలకైనా సిద్దపడతామని హెచ్చరిం చారు. అనంతరం జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందించారు.ఈ కార్యక్రమం లో వి ఆర్ పి ఎస్ నేతలు గుడిమిరాళ్ళ తిరుమలేశ్, చిన్నమరివీడు కేషన్న,,ఆలూరు శివ, బ్రాహ్మణదొడ్డి సర్పంచ్ దస్తగిరి,ఎమ్మిగనూరు శ్రీరాములు, నరసరాజు, కటారుకొండ వెంకటేష్,మునగాల శ్రీను, బేతంచెర్ల మురళీ, తదితరులు పాల్గొన్నారు.

## రైతలకు 300 మినిగోకులాలను అందించిన
# ఘన చరిత్ర ఎమ్మెల్యే పులివర్తి నానిది...!

**పాడే రైతుల అభివృద్ధే తెలుగుదేశం పార్టీ దేయం**

**ఉపాధి హామీతో సంక్షేమాభివృద్ధిని సాధిద్దాం- మండల పార్టీఅధ్యక్షుడు బెల్లంకొండ మురళి**

**చిన్నగొట్టిగల్లు మార్చి03 సూర్య న్యూస్:** చిన్నగొట్టిగల్లు మండలంలోని పాడి రైతులకు 300 మిని గోకులాలను అందించిన ఘనత ఎమ్మెల్యే పులివర్తి నానిదేనని తెలుగుదేశం




పార్టీ మండల అధ్యక్షుడు బెల్లంకొండ మురళి అన్నారు. సోమవారం దిగవూరు పంచాయతీ నగరికి చెందిన పాడి రైతు ఉమాపతినాయుడు,ఉపాధి నిధులతో నిర్మించిన మినీ గోకులాన్ని పార్టీ అధ్యక్షుడు బెల్లంకొండ మురళి,ఉపాధి ఏపీవో భార్గవి ల సంయుక్త ఆధ్వర్యంలో ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు బెల్లంకొండ మురళి మాట్లాడుతూ పాల ఉత్పత్తితో జీవనాధారం కొనసాగిస్తున్న పాడి రైతుల పశు సంరక్షణ కోసం 300 మినీ షెడ్లను మంజూరు చేసిన ఘనత ఎమ్మెల్యే పులివర్తి నానికే దక్కుతుందని అన్నారు. ఉపాధి హామీ నిధులతో చేపడుతున్న సిసి రోడ్లు, మినీ గోకులాలు వంటి అభివృద్ధి సంక్షేమాలతో గ్రామీణ ప్రాంతాల పల్లెలు ప్రగతిని సాధిస్తున్నాయని అన్నారు. గతంలో పశువులకు తగిన షెడ్ సౌకర్యాలు లేకపోవడం తో వానకు తడిచి, ఎండ వేడికి తట్టుకోలేక పశువులు క్షిణ దశకు చేరుకున్నాయని అన్నారు. ప్రస్తుతం మినీ గోకులాల వల్ల పశు సంరక్షణతో పాటు వాటి నుంచి వచ్చే వ్యర్థాలను సేంద్రియ ఎరువులుగా ఉపయోగించి రైతులు వ్యవసాయ సాగును చేస్తున్నట్లు తెలిపారు. **రైతు ఉమాపతి నాయుడు వివరణ:-** ఎమ్మెల్యే పులివర్తి నాని ప్రత్యేక చొరవతో పశు సంరక్షణ కోసం 300మిని గోకులాలను అందించడం రైతులు పాలిట వరంగా మారిం దన్నారు. రైతులకు మినీ గోకులాలు సహాయంతో పశు సంరక్షణకు ఎంతో ఉపయోగ కరంగా ఉందనితెలుపుతూ, రైతుల బాగోగులను చూసేది ఒక తెలుగుదేశం పార్టీ మాత్రమే నన్నారు.రైతులు ఎల్లప్పుడూ తెలుగుదేశం పార్టీకి రుణపడి ఉంటామని ఆయన పేర్కొన్నా రు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో విద్యాభివృద్ధికి కృషి చేయండి

**- తెదేపా ఇన్చార్జి వీరభద్ర గౌడ్**

**ఆలూరు (రూరల్) మార్చి 03 సూర్య న్యూస్:** ఆలూరు నియోజకవర్గంలోని ఆరు మండలాలలో విద్యాభివృద్ధికి అధికారులు కృషి చేయాలని ఆలూరు తెదేపా ఇన్చార్జి వీరభద్ర గౌడ్ అధికారులను



సూచించారు. సందర్భంగా సోమవారం ఆయన ఆలూరు ప్రత్యేక అధికారిగా నియామకమైన అజయ్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసి కూటమి ప్రభుత్వం రద్దు చేసిన పాఠశాలల విలీనం జీవోను అందజేశారు. అలాగే మంత్రి లోకేష్ అసెంబ్లీలో టిఎస్సి నోటిఫికేషన్ విడుదల చేస్తామని ప్రకటించడం హర్షనీయమన్నారు అలాగే విద్యావ్యవస్థను గత వైసిపి ప్రభుత్వం నిర్వీరం చేస్తే కూటమి ప్రభుత్వం విద్యాభివృద్ధికి పెద్దపీట వేసిందన్నారు. కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చిన ప్రకారం ప్రతి ఒక్కరికి తల్లికి వందనం తప్పక అందిస్తుందని అన్నారు. అలాగే రాష్ట్ర బడ్జెట్ అన్ని సామాజిక వర్గాలకు ఆమోదయోగ్యంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలూరు విద్యాశాఖ అధికారి 2 చిరంజీవి రెడ్డి, మరియు విద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు .

## సెయింట్ అన్స్ పాఠశాలలో ఘనంగా
# నేషనల్ సైన్స్ డే


**పులివెందుల మార్చి 03సూర్య న్యూస్:** పట్టణంలోని స్థానిక సెయింట్ అన్స్ పాఠశాల నందు సోమవారం నేషనల్ సైన్స్ డే ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా రేవ ఫాదర్ విజయ్, రేవ ఫాదర్ వన చిన్నప్ప, రేవ ఫాదర్ సైలేంద్ర, రేవ సిస్టర్ మరియా సుశీల పాల్గొన్నారు. ఈ




కార్యక్రమంలో వారు మాట్లాడుతూ సైన్స్ అనేది మన దైనందిన జీవితంలో అత్యంత కీలకమైన అంశమని ఆధునిక ప్రపంచంలో శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం లేకుండా మనం జీవితాన్ని ఊహించలేమని అన్నారు. ఈ ప్రపంచాన్ని శాసిస్తూ, నడిపించే శక్తిగా సైన్స్ కీలకపాత్ర పోషిస్తోందని తెలియజేయడంలో నేషనల్ సైన్స్ డే ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తోందని తెలిపారు. ఇక ఈ నేషనల్ సైన్స్ డే పుట్టుక విషయానికి వస్తే భారతదేశానికి గర్వకారణమైన శాస్త్రవేత్త సర్ సీవీ రామన్ 1928 ఫిబ్రవరి 28న తన ప్రఖ్యాత రామన్ ఎఫెక్ట్ ను కనుగొన్నారని ఈ ప్రాచుర్యం చెందిన శాస్త్రీయ పరిశోధనకు గౌరవసూచకంగా భారత ప్రభుత్వం 1987 నుండి ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ డేను జరుపుకుంటోందని వివరించారు. జాతీయ విజ్ఞాన దినోత్సవం జరుపుకోవడం ద్వారా ప్రజలకు సైన్స్ ప్రాముఖ్యత, సాంకేతిక వినియోగం దాని ఉపయోగాల గురించి అవగాహన కల్పించడం ప్రధాన లక్షమని ముఖ్యంగా విద్యార్థులు యువత శాస్త్ర పరిశోధనల పట్ల ఆసక్తి కనపరిచేలా ప్రోత్సహించడం దేశంలో కొత్త ఆవిష్కరణలు రావడానికి పునాది వేయడం దీని ముఖ్య ఉద్దేశమని అన్నారు. అనంతరం విద్యార్థులు తయారు చేసినటువంటి సైన్స్ ప్రాజెక్టులను పరిశీలించి వాటి పనితీరు గురించి తెలుసుకుని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్.ఎం సిస్టర్ దయా కుమారి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రక్తహీనత నివారణపై...
# అవగాహన కార్యక్రమం


**పులివెందుల మార్చి 03సూర్య న్యూస్ :** పులివెందుల పట్టణం లోని ఆహార విజ్ఞాన శాస్త్ర సాంకేతిక కళాశాలలో గ్రామ దత్తత కార్యక్రమంలో భాగంగా సోమవారం కౌమారదశ బాలికలకు రక్తహీనత నివారణ అవగాహన కార్యక్రమం బ్రాహ్మణపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకురాలు అరుణ రక్తహీనత నివారణ గురించి సుదీర్ఘంగా ప్రసంగించారు. ముఖ్యంగా బాలికలలో ఐరన్,



హెమోగ్లోబిన్ శాతం తక్కువగా ఉండటం వలన కళ్ళు తిరిగిపడిపోవటం, అలసటరావటం మొదలగు ఆరోగ్య సమస్యలు వస్తాయని అన్నారు. ఆకు కూరలు, పండ్లు, కూరగాయలు, డ్రై ఫ్రూట్స్ లో ఐరన్ పోషకాలు పుష్కలంగా ఉంటాయి కనుక బాలికలు వాటిని రోజు వారి ఆహారంలో తప్పనిసరిగా తీసుకోవటం ద్వారా రక్తహీనత నివారించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు అరుణ, డాక్టర్ సాయి శ్రీనివాస్, హైస్కూల్ ప్రధానో పాధ్యాయురాలు మారతమ్మ, కళాశాల విద్యార్థులు భాస్కర్, గిరీష్ పాల్గొన్నారు.

# చారిత్రక కాకినాడ పురపాలక భవనాన్ని పరిరక్షించాలి

**కాకినాడ బ్యూరో మార్చి 03సూర్య న్యూస్ :** 159 సంవత్సరాల ఘనచరిత్ర కలిగిన కాకినాడ పురపాలక పూర్వసమావేశ మందిరం నేడు డంపింగ్ యార్డ్ తరహాగా బూత్ బంగ్లాగా మారిపోయిందని పౌర సంక్షేమ సంఘం ఆవేదన వ్యక్తం చేసింది. శతాధిక సంవత్సరాల క్రితం ఫ్రెంచ్ డచ్ బ్రిటీష్ వారు పరిపాలించిన హయాంలో ప్రఖ్యాతి రాతి కట్టడంతో పటిష్టంగా నిర్మించిన పురపాలక సమావేశ మందిర భవనం జిల్లా కలెక్టరేట్ నిర్మాణ హయాంలోనే నిర్మించ బడిందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో 19సంవత్సరాల క్రితం రూ.2కోట్లు వెచ్చించి పురావస్తు భవనాన్ని కాపాడటానికి అప్పటి ఎమ్మెల్యే ముత్తా గోపాలకృష్ణ ప్రత్యేక చర్యలు తీసుకున్నారన్నారు. గత పదేళ్లుగా కార్పోరేషన్ ఉన్నతాధి కారులెవరూ ఇక్కడి సినిమారోడ్ లోని కార్యాలయ భవనాల్లో వుండక పోవడం వలన ఆవరణ యావత్తూ డంపింగ్ యార్డ్ గా మారిందన్నారు. అసాంఘిక శక్తులు రాత్రివేళల్లో ఇక్కడి కార్యాలయం లోపల ఆనంద భారతి గ్రౌండ్ ను అడ్డాగా చేసుకుని మద్యం మాదక ద్రవ్యాలు సేవిస్తున్న దుస్థితి ఏర్పడిందన్నారు. అసాంఘిక కృత్యాలు కూడా జరుగుతున్నాయన్నారు. పురాతన భవనం కు చెందిన రాతి కట్టడం చెక్కు చెదర లేదని పై కప్పు చుట్టూ పూర్తి స్థాయిగా శిథిలం అవ్వడం వలన పలు చోట్ల కూలిపోయిందని పూర్తిగా వర్షం కురిసే దుస్థితి వుందన్నారు.



ఇలాగే వదిలేస్తే రానున్న భారీ వర్షాలకు పైకప్పు పూర్తిగా నేల మట్టం అవుతుందన్నారు. ప్రత్యేక అధికారి కాకినాడ జిల్లా కలెక్టర్ సగిలి షాన్ మోహన్, సిటీ ఎమ్మెల్యే వనమాడి వేంకటేశ్వర రావు (కొండబాబు), రూరల్ ఎమ్మెల్యే పంతం వేంకటేశ్వర రావు (నానాజీ),ఎంపీ తంగెళ్ల ఉదయ శ్రీనివాస్, జిల్లా ఇన్ ఛార్జ్ మంత్రి పొంగూరు నారాయణ, జిల్లా మంత్రి డిప్యూటీ సి ఎం కొణిదెల పవన్ కళ్యాణ్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యక్ష సందర్శన చేసి చారిత్రాత్మక పురపాలక మందిర నిర్మాణం పరిరక్షించే చర్యలు తీసుకోవాలని కోరారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు వినతి పత్రాలు పంపించడం ద్వారా నగర చరిత్రను సంరక్షించాలని పౌర సంక్షేమ సంఘం కన్వీనర్ సామాజిక వేత్త దూసర్లపూడి. రమణ రాజు కోరారు. 1947 కి ముందు జవహర్ లాల్ నెహ్రూ, సరోజినీ నాయుడు, దుర్గాబాయి దేస్ ముఖ్, వంటి జాతీయ స్వాతంత్ర్య సమర యోధులు దామోదరం సంజీవయ్య, మర్రి చెన్నారెడ్డి, ఎన్ టి రామారావు, వంటి ప్రసిద్ధ మాజీ ముఖ్యమంత్రులను పౌరసన్మానాలతో సత్కరించు కున్న చారిత్రాత్మక ప్రదేశమన్నారు. స్వాతంత్ర్య సమరంలో గాంధీ నగర్ పార్కులో సిద్ధమైన సమావేశానికి ముందుగా బులుసు సాంబమూర్తి ప్రసిద్ధజాతీయ నేతలతో అజెండా సమావేశం నిర్వహణకు పురపాలక సమావేశ హాలులో కొలువైన గొప్పప్రదేశ మని ప్రధాని పి.వి. నరసింహారావు విదేశాంగ మంత్రిగా ఉన్న హయాంలో ఇక్కడే సత్కారం అందుకున్నారని తెలిపారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

### పానకాలు తరలింపు కార్యక్రమంలో పాల్గొన్న
# వాల్మీకి సంఘం అధ్యక్షులు

**రాయదుర్గం మార్చి 03 సూర్య న్యూస్ :** రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప మధ్యానేశ్వర స్వామికి భక్తులు



సమర్పించు పానకాలు కార్యక్రమంలో పాల్గొన్నారు. సోమవారం రాయదుర్గం పట్టణంలోని రాజీవ్ గాంధీ కాలనీకి చెందిన రాయదుర్గం మండలం 74 ఉదయ ఉడేగోళం లో వెలసిన మద్యానేశ్వర స్వామి భక్తులైన వాల్మీకి సామాజికవర్గం సోదరుల ఆహ్వానం మేరకు వారు నిర్వహించిన పానకాలు తరలింపు కార్యక్రమంలో పాల్గొని కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఆ సామాజికవర్గం సహోదరులు శివరాత్రి అనంతరం స్వామివారి ఉత్సవాలు సందర్భంగా స్వామివారికి పానకాలు సమర్పించడం పూర్వీకుల నుండి ఈ సాంప్రదాయం ఆనవాయితీగా కొనసాగుతోంది. ప్రత్యేకంగా ఎద్దుల బండ్లను అలంకరించి స్వామివారికి సమర్పించే పానుకాలను ఎద్దుల బండిలో ఎక్కించి మహిళలు కళాశాలు, డప్పులతో ఊరేగింపుగా కదులుతూ స్వామి వారి ఆలయముకు తరిలారు. ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ సనాతన ధర్మాన్ని పాటిస్తూ పూర్వీకుల నుండి ఆనవాయితీగా వస్తున్న స్వామివారికి పానకాలు సమర్పణ కార్యక్రమం చేసి ఆ భగవంతుడు ఆశీస్సులు పొందడం భక్తుల ఉత్తమ మార్గానికి నిదర్శనమని ఆయన తెలిపారు. భక్తితోనే మానవులకు ముక్తి లభిస్తుందని ఎలాంటి కల్మషం లేని భక్తితో మానవులు ఆ భగవంతుని కృపకు పాత్రులు అయితే భగవంతుడు కర్మ ఫలాలను సిద్ధింప చేస్తారని ఈ విషయం అందరూ దృష్టిలో ఉంచుకొని దైవ భక్తుల కొనసాగాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సంక్షేమ సేవా సమితి ప్రధాన సలహాదారులు తలారి రాజప్ప, మీడియా సలహాదారులు తలారి మల్లయ్య, సభ్యులు అజయ్ టైలర్ రఘు, లాలెప్ప, శ్రీనివాసులు, శివన్న, శ్రీరాములు, నాగరాజు, చిన్నా, మిత్రులు భీమరాజులు, గొల్ల బండి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

### విచారణ జరిపి చట్టపరంగా
# న్యాయం చేస్తాం

**: జిల్లా యస్.పి.జి. కృష్ణ కాంత్**





**నెల్లూరు మార్చి 03 సూర్య న్యూస్ :** ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్ నందు నిర్వహించిన 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమానికి 85 ఫిర్యాదులు శ్రీకరించరు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదులపై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని పోలీసు అధికారులను ఆదేశాలు ఇచ్చిరు.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాదిదారులతో జిల్లా యస్.పి. మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి మొత్తం 85 ఫిర్యాదులు వచ్చాయి.

**వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని :-** దర్గామిట్ట పరిధికి చెందిన మహిళకు ఇనిస్టాగ్రాములో బారకాసు సెంటర్ కు చెందిన సునీల్ అనే వ్యక్తి పరిచయమై, ఆడిషన్స్ పేరుతో హైదరాబాదుకుతీసుకెళ్ళాడని,మత్తుపానియాలు ఇచ్చి అత్యాచారం చేసి, అసభ్యకరమైన పొటోలు వీడియోలు తీసి సోషల్ మీడియాలో పెడతానని బ్లాక్ మెయిల్ చేయగా చాలా సార్లు నగదు ఇచ్చానని, అంతేకాకుండా నాపై దాడి చేసి నా మొబైల్ పగలగొట్టాడని, విచారించి న్యాయం చేయాలని కోరారు.పొదలకూరు పరిధికి చెందిన వ్యక్తిని, అదే గ్రామానికి చెందిన సునీల్ అనే వ్యక్తి హైదరాబాదు ఎయిర్ పోర్టు లో సూపర్ వైజర్ గా పని చేస్తున్నట్లు, తన కుమారునికి ఎయిర్ పోర్టులో ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మించి 1,43,000/- నగదు తీసుకొని, జాబ్ ఇప్పించకుండా, నగదు తిరిగి ఇవ్వకుండా మోసం చేసారని విచారించి న్యాయం చేయాలని కోరారు.దుత్తలూరు పరిధికి చెందిన వ్యక్తి, తన కుమార్తె 27.01.25 న ఉదయగిరి ఆనకట్టలో దూకి మరణించినట్లు, తన మరణానికి భర్త అత్తమామలపై అనుమానంగా ఉందని, మరణానికి కారణమైన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని, విచారించి న్యాయం చేయాలని కోరారు.టి పి గూడూరు పరిధికి చెందిన వృద్ధుని, తన చిన్న కుమారుడు వృద్ధాప్యంలో చూస్తానని నమ్మించి పేరుమీద ఇంటికి రాయించుకొని, ఇప్పుడు అసలు పట్టించుకోకుండా ఇబ్బంది పెడుతున్నాడని, విచారించి న్యాయం చేయాలని కోరారు.వేదాయపాలెం పరిధికి చెందిన వ్యక్తిని, కోవూరుకు చెందిన చెంచులక్ష్మి అను మహిళ గతంలో తన కుమారునిపై కేసు పెట్టినట్లు, మాకు మా బంధువులకు పరువు ప్రతిష్టలు భంగం కలిగేలా సోషల్ మీడియాలో పొటోలు, మెసేజ్ లు పంపి నగదు డిమాండ్ చేస్తున్నట్లు, విచారించి న్యాయం చేయాలని కోరారు.నెల్లూరు నగరానికి చెందిన మహిళను తన భర్త తాగి, శారీరకంగా, మానసికంగా వేధిస్తున్నట్లు, తనను, తన పిల్లలను పట్టించుకోవడంలేదని, అదేవిధంగా పొదలకూరు పరిధికి చెందిన మహిళను భర్త అత్తమామలు వేధిస్తున్నారని, కౌన్సెలింగ్ నిర్వహించి కుటుంబాన్ని చక్కదిద్దాలని కోరారు.నెల్లూరు రూరల్ పరిధికి చెందిన వ్యక్తిని, వడ్డిపాలెం వద్ద దేవిరెడ్డి. శ్రీనివాసులురెడ్డి అనే అతని వద్ద ఫ్లాట్ కొన్నానని, తీరా విచారించగా డబల్ రిజిస్ట్రేషన్ జరిగినట్లు తెలిపారని, మోసపోయానని, విచారించి న్యాయం చేయాలని కోరారు.టి పి గూడూరు పరిధికి చెందిన మహిళ, ఓ రొయ్యల ఫ్యాక్టరీలో పనిచేస్తున్నట్లు, కంట్రాక్టర్ ముత్తుంగారి రమేష్ అనే వ్యక్తి తన కోరిక తీర్చాలని అడగగా, నిరాకరించడంతో మనసులో పెట్టుకొని, సాటి కూలీలతో పని చేస్తున్నపుడు దాడి చేసాడని, అవమానకరంగా మాట్లాడాడని, విచారించి న్యాయం చేయాలని కోరారు.ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా జిల్లా ఎస్పీ జి. కృష్ణ కాంత్ ఐపియస్ హామీ ఇచ్చారు.ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా యస్.పి.అడిషనల్ యస్.పి.(అడ్మిన్) సి హ్ సౌజన్య , టౌన్ డిఎస్పి సింధు ప్రియ ,ఎస్ డి ఎస్ పి శ్రీనివాసరావు , లీగల్ అడ్వైజర్ శ్రీనివాసులు రెడ్డి, %హదీ-2 జ×% శ్రీనివాసరెడ్డి మరియు కంప్లైంట్ సెల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజాసమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించండి

### అధికారులను ఆదేశించిన కలెక్టర్ ఆనంద్...ప్రజాసమస్యల పరిష్కార వేదికకు 436 అర్జీలు

**నెల్లూరు మార్చి 03 సూర్య న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పలు సమస్యలపై ప్రజలు అందిస్తున్న అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో కలెక్టర్ ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. కలెక్టర్ తో పాటు డిఆర్వో ఉదయభాస్కర్‌రావు, జడ్పీ సిఇవో విద్యారమ, జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్ రెడ్డి, డ్వామా పీడీ గంగాభవాని ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ సమస్యలపై ప్రజలు అందించిన అర్జీలను నిర్దిష్ట గడువులోగా పరిశీలించి పరిష్కరించేందుకు ఆయాశాఖల అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో రెవెన్యూ అంశాలకు సంబంధించి అర్జీలు ఎక్కువగా వస్తున్నాయని వాటిని పరిష్కరించే దిశగా అధికారులు ప్రత్యేక శ్రద్ధపెట్టాలన్నారు.

**డప్పు కళాకారులకు ఇంటి స్థలాలు ఇవ్వాలి...** నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో సుమారు 500 డప్పుకళాకారుల కుటుంబాలు నివసిస్తున్నాయని, తమకు కొత్తూరు నుంచి ఆమంచర్లలోపు ఎక్కడ్కెనా డప్పుకళాకారుల కాలనీ ఏర్పాటు చేసి ఇంటి స్థలాలు మంజూరు చేయాలని డప్పుకళాకారులు కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు. చాలీచాలనీ సంపాదనతో తామంతా చాలా ఇబ్బందులు పడుచున్నామని, ఉండటానికి ఇళ్లు కూడా లేదని, మానవతాదృక్పథంతో డప్పు





కళాకారుల కాలనీని ఏర్పాటు చేసి తమకు ఇంటి స్థలాలు ఇవ్వాలని వారు కలెక్టర్‌కు విన్నవించారు.

**అసంపూర్తి ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలి : బిజెపి**
గత ప్రభుత్వం అసంపూర్తిగా వదిలేసిన పేదల ఇళ్ల నిర్మాణాలను వెంటనే పూర్తిచేయాలని బీజేపీ నాయకులు కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు. పిఎంఎవై-ఎన్‌టిఆర్ గృహాలను అసంపూర్తిగా వదిలేయడంతో అవి అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారిపోయాయని చెప్పారు. జిల్లాలో హౌసింగ్ అధికారుల నిర్లక్ష్యం వలన పనులు జరగడం లేదని, కోట్లల్లో హౌసింగ్ అక్రమాలు జరిగాయని, వెంటనే జిల్లాలో గృహనిర్మాణాలు పూర్తయ్యేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు.

**ప్రజాసమస్యల పరిష్కార వేదికకు 436 అర్జీలు...**ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి 436 అర్జీలను ప్రజలు అందజేశారు. వీటిలో ఎక్కువగా రెవెన్యూశాఖకు సంబంధించి 169, పోలీసు శాఖకు 61, మున్సిపల్‌శాఖకు సంబంధించి 36, సర్వేకు 36,పంచాయతీరాజ్‌శాఖకు 34, విద్యుత్ శాఖకు సంబంధించి 9 అర్జీలు అందాయి. ఈ అర్జీలపై సానుకూలంగా స్పందించిన కలెక్టర్ నిర్దిష్ట గడువులోగా అర్జీలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాల ని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పలువురు జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

## అక్రమ కట్టడం కూల్చివేసిన అధికారులు

**రావులపాలెం మార్చి 03 సూర్య న్యూస్:** నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన అక్రమకట్టడం అధికారులు కూల్చివేశారు. గ్రామ కార్యదర్శి ఎల్. దుర్గాప్రసాద్ వివరాలు తెలుపుతూ



రావులపాలెం గ్రామ పంచాయతి పరిధిలో శెట్టిబలిజ నగర్లో ఒక భవనంపై నిర్మించిన అదనపు అంతస్తులను తొలగించినట్లు ఆయన అన్నారు. జి ప్లస్ టూ ( గ్రౌండ్, ఫస్ట్, సెకండ్ ఫ్లోర్లు) భవన నిర్మాణానికి అనుమతులు పొంది దానికి విరుద్ధంగా అనధికారికంగా జి ప్లస్ సిక్స్ భవన నిర్మాణం చేయడంతో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు వారి ఉత్తర్వులు మేరకు రెవిన్యూ, పోలీసు సిబ్బంది సహకారంతో సోమవారం అనధికారికంగా నిర్మాణం చేసిన సదరు మూడు అంతస్తులను తొలగించామని ఒక ప్రకటనలో తెలిపారు.

### అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు
# అనుమతి ఇవ్వాలి

**ఆలూరు మార్చి 03 సూర్య న్యూస్ :** రాజ్యాంగ నిర్మాత దళితుల ఆరాధ్య దైవమైన డా.బి ఆర్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ సోమవారం ఆలూరు



ఎంపీడీవో, తహశీల్దార్ కార్యాల యాల వద్ద మరకట్టు గ్రామ మలమహానాడు నాయకులు ఆందోళన చేపట్టారు.. ఈ సందర్భంగమాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి వనూరప్ప, సహాయ కార్యదర్శి మల్లికార్జున మాట్లాడుతూ ప్రపంచ దేశాలు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను విగ్రహాలు ఏర్పాటు చేస్తుంటే మండల స్థాయి అధికార్లు తమకు సంబందం లేదంటూ చెప్పడం సారి కాదన్నారు. మరకట్టు గ్రామంలో విగ్రహ ఏర్పాటుకు స్థలం కేటాయించి అనుమతి ఇవ్వక్కపోతే ఆందోళన ఉధృతం చేస్తామన్నారు. జిల్లా. కలెక్టర్ దృష్టికి సమస్యను తీసుకెళ్లి అనుమతి వచ్చేలా చూస్తామని తహశీల్దార్ గోవింద్ సింగ్ హామీ ఇచ్చారు.కార్యక్రమం లో నాయకులు వెంకట రాముడు,మల్లప్ప ,కృష్ణ, యల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ హాస్పిటల పై డి యం హెచ్ ఓ నిర్లక్ష్య వైఖరి విడనాడాలి

**భారత విప్లవ కమ్యూనిస్ట్ పార్టీ జిల్లా కార్యదర్శి గాలి రవిరాజ్**

**నంద్యాల మార్చి 03సూర్య న్యూస్ :** జిల్లాలో ప్రైవేట్ హాస్పిటల్ లలో లక్షలు లక్షలు రూపాయలు తీసుకొని ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న డి యం హెచ్ ఓ గారు




నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని భారత విప్లవ కమ్యూనిస్ట్ పార్టీ (%= ఞూ×%) జిల్లా కార్యదర్శి గాలి రవిరాజ్ ఆరోపించారు నంద్యాల పట్టణంలో వున్న ప్రైవేట్ హాస్పిటల్ లను జిల్లా అయినా తరువాత ఏనాడైనా తనిఖీలు నిర్వహించ్చారా అని వారు సూటిగా ప్రశ్నించారు ప్రభుత్వ హాస్పిటల్ లో సరైన వసతులు లేవని ప్రయివేట్ హాస్పిటల్ లను ఆశ్రయిస్తే లక్షలు లక్షలు రూపాయలు తీసుకొని శవాలను అప్పజేపుతున్నారని వారు ఆరోపించారు ఒక హాస్పిటల్ నుండి వేరొక హాస్పిటల్ కు సిఫ్ట్ అయితే మళ్ళీ మొదటి నుండి పరీక్షలు నిర్వహించాలని లేకపోతే వెనక్కి తీసుకెళ్లాలని దూరభూషనాలు ఆడుతున్నారని నిర్లక్ష్యం తో ప్రాణాలు పోతే హాస్పిటల్ డబ్బులు చెల్లించనిదే మృతదేహాన్ని కూడా ఇవ్వమని దాడులు జరిగిన సందర్భాలు కోకొల్లలుగా వున్నా ఇక్కడి అధికారులు మాత్రం అలాంటి వారి పట్ల ప్రేమ ఓలకబోస్తు మృతదేహాల మీద తాండవం ఆడుతున్నారని వారు ఏద్దేవా చేశారు. డి యం హెచ్ ఓ కి ఏమాత్రం చిత్తశుద్ధి వున్న వెంటనే ప్రైవేట్ హాస్పిటల్ లపై తనిఖీలు నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**కాకినాడ బ్యూరో మార్చి 03సూర్య న్యూస్ :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా ఉద్యోగులకు సాంస్కృతిక ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్లు ఏపీ ఎన్జీవో సంఘం






మహిళా విభాగం చైర్ పర్సన్ బి.సుజాత పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ వారిచే మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా ఉద్యోగులకు క్రీడా పోటీలకు సంబంధించిన పోస్టర్ ను ఆవిష్కరింప చేయడం జరిగినది మరియు 5వ తారీఖున జరిగే ప్రారంభోత్సవ సభకు జిల్లా కలెక్టర్ ని ఆహ్వానించడం జరిగినది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 5వ తేదీన ఉదయం 9 గంటల నుండి స్థానిక జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ఎన్ ఎఫ్ సి ఎల్ రోడ్, కాకినాడ నందు జరిగే క్రీడా పోటీలలో మహిళా ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరి ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు గుద్దటి రామ్మోహన్ రావు మరియు కార్యదర్శి పేపకాయల వెంకట కృష్ణ రాష్ట్ర ఉపాధ్యక్షులు పసుపులేటి శ్రీనివాస్ కోశాధికారి వై పద్మ మీనాక్షి , సహాధ్యక్షులు మట్టపర్తి వెంకటేశ్వరరావు రాష్ట్ర మహిళా విభాగపు ఉపాధ్యక్షురాలు వి.జయలక్ష్మి కన్వీనర్ దేవి మరియు కాకినాడ టౌన్ అధ్యక్షులు అరదాడి సత్తిరాజు కార్యదర్శి వై రామకృష్ణ మరియు మహిళా కార్యవర్గ సభ్యులు పాల్గొని యున్నారు.

### దొంగ బంగారం కలకలం,పలు షాపులపై...
## దాడులు నిర్వహించిన కర్ణాటక పోలీసులు


**హిందూపురం మార్చి 03 సూర్య న్యూస్ :** పట్టణంలో బంగారు దుకాణాలపై కర్ణాటక పోలీసులు సోదాలు కలకలం రేపింది. కర్ణాటక రాష్ట్రం చిత్రదుర్గలో దొంగలించిన బంగారం




హిందూపురం పట్టణంలో రెండు షాపులలో విక్రయాలు జరిగినట్లు గుర్తించారు. కర్ణాటక పోలీసుల రాకను గుర్తించిన హిందూపురం బంగారు షాపుల వ్యాపారులు దుకాణాలకు తాళాలు వేసి పరుగులు పెట్టారు. దొంగ బంగారం విక్రాయలు జరిపిన రెండు దుకాణాలపై పోలీసులు నోటీసులు ఇచ్చినట్లు సమాచారం. దొంగలించబడిన బంగారు ఆభరణాలు, దొంగసొత్తు విక్రయాలు, నకిలీ బంగారు ఆభరణాల విక్రయాలు, పన్ను ఎగవేత వంటి నేరాలను అరికట్టడానికి కర్ణాటక పోలీసులు ఈ తనిఖీలు నిర్వహించారు. హిందూపురం పట్టణంలోని షరాఫ్ బజార్ లో ఉన్న కొన్ని దుకాణాలలో కర్ణాటక పోలీసులు స్థానిక పోలీసుల సహకారంతో తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీలు దొంగ బంగారు కొన్నారన్న ఆరోపణలతో నిర్వహించారు.ఇలాంటి తనిఖీలు బంగారు దుకాణాలలో అక్రమ కార్యకలాపాలను అరికట్టడానికి, వినియోగదారులకు నాణ్యమైన బంగారు ఆభరణాలు లభించేలా చేయడానికి సహాయపడతాయి.

# మాయ మాటలతో మోసగిస్తున్న సోలార్ కంపెనీలు – ఏపి రైతు సంఘం

**ఆలూరు (రూరల్) మార్చి03 సూర్య న్యూస్:** రైతుల ఆర్థిక ఇబ్బందులను ఆసరాగా చేసుకొని మాయమాటలతో మోసగిస్తూ పొలాలను సొంతం చేసుకుంటున్న సోలార్ కంపెనీల నుండి జాగ్రత్త వహించాలని ఏపి రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పి.హనుమంతు, మండల కార్యదర్శి యు. ఈరన్న రైతులకు సూచించారు. సోమవారం సోలార్ కంపెనీల నుండి మోసపోయి భూములు కోల్పోవద్దని ఏపి రైతుసంఘం ఆధ్వర్యంలో మండలంలోని కరిడిగుడ్డం, కురుకుంద, కమ్మరచేడు, ముసానహళ్లి, మరకట్టు, పెద్దహొతురు, మొలగవల్లి, హత్తిబెళగల్, కురవల్లి గ్రామాలలో జీపు జాత నిర్వహించి కరపత్రాలను పంచారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలోని వెనుకబడిన నియోజకవర్గంలో రైతులు వర్షదారంపై ఆదారపడి జీవించడం, కరువు ప్రాంతం కావడం, వలసలతో గ్రామాలు వదిలిపోవడంతో గత్యంతరం లేక భూములు అమ్ముతారని, లీజుకు ఇస్తారని ప్రభుత్వం సోలార్ కంపెనీలకు




అనుమతులు ఇచ్చిందన్నారు.ఇదే సాకుగా సోలార్ కంపెనీలు మధ్యవర్థులను పెట్టుకొని తక్కువ మొత్తములో భూములు రైతులనుండి కొనుగోలు చేస్తున్నారని,లీజుకు ఏడాదికి 30వేలు ఇస్తామని ఆశా చూపి అగ్రిమెంట్ వ్రాయించుకుంటున్నారని వీటి వెనుక పెద్ద మోసం ఉందని రైతులకు షరతులు ఏవి వివరించకుండ తక్కువ ధరకే భూములు కొట్టేస్తున్నారన్నారు. సోలార్ కంపెనీలకు భూములు విక్రయించడం, లీజుకు ఇవ్వడం మంచిదా కాదా అనే విషయాలపై రైతులకు వివరించేందుకు ఈ నెల 6న ఆలూరు 10గంటలకు గెస్ట్ హౌస్ ఆవరణలో ఏపీ రైతు సంఘం ఆద్వర్యంలో సద్దస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యనేతలు రాష్ట్ర కార్యదర్శి కె. ప్రభాకర్ రెడ్డి,జిల్లా కార్యదర్శి జి. రామకృష్ణ పాల్గొంటారని తెలిపారు.ఈ సదస్సుకు నియోజకవర్గ రైతు సోదరులు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. ఈ జీపు జాతలో నాయకులు కె పి. నారాయణ స్వామి, క్రిష్ణ, ధనుంజయ,మైన పాల్గొన్నారు.

శ్రీ శివలక్ష్మి చెన్నకేశవ స్వామి ఉత్సవాల సందర్భంగా

# అత్యధిక ధర పలికిన టెంకాయల వేలం

**యాడికి మార్చి 03 సూర్య న్యూస్** మండల కేంద్రంలోని శ్రీ శివలక్ష్మి చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలు సందర్భంగా సోమవారం దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో టెంకాయల





వేలం నిర్వహించడం జరిగింది.. టెంకాయల వేలంలో స్థానిక ప్రజా ప్రతినిధులు గ్రామ ప్రజలు వ్యాపారస్తులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది. వేలంలో ముందుగా దేవాదాయ నియమ నిబంధనలు టెంకాయ లో వేలంలో పాల్గొని వారందరికీ తెలియజేయడం జరిగింది. ప్రస్తుతం ధరలు పెరిగి నందున దేవాదాయ నియమ నిబంధనల ప్రకారం టెంకాయను అమ్మితే నష్టం వస్తుందని అందరూ ముకుమ్మడిగా తెలపడంతో వ్యాపారస్తుల మాట ప్రకారం టెంకాయను 50 రూపాయలు అమ్మే విధంగా నిర్ణయించడం జరిగింది. ఆ తర్వాత టెంకాయల వేలం కొనసాగించగా గార్లదిన్నె గ్రామానికి చెందిన హరినాథరెడ్డి 2,40,000 కు పాటను దక్కించుకోవడం జరిగింది. క్రితం సంవత్సరం కన్నా ఈ సంవత్సరం టెంకాయల వేలం అత్యధికంగా పోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ ఈవో దుర్గాప్రసాద్, అశ్వర్థం ఈవో ఎం సుబ్రహ్మణ్యం, మండల టిడిపి నాయకులు గోర్తి రుద్రమ నాయుడు, మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య, రూపునేని రాజశేఖర్, బంగారు బాల, యాడికి ఎస్ఐ రమణ, పోలీస్ సిబ్బంది తదితరులు వేలంపాటలో పాల్గొనడం జరిగింది.

మహా కుంభమేళా పవిత్ర అమృత పుణ్య స్తానాలు ఆచరించిన

# జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి ఉల్లి సీతారాం

**రంపచోడవరం మార్చి 03సూర్య న్యూస్ :**మరియు వారి కుటుంబ సభ్యులు, మరియు వారణాసి పుణ్య క్షేత్రాలు దర్శించుకోవడం జరిగింది. వివరాల్లోకి వెళితే ఉల్లి సీతారాం





మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుక మహా కుంభమేళా భక్తజనంతో కిక్కిరిసిపోయిందని అన్నారు. ఇలాంటి అవకాశం నాకు మా కుటుంబసభ్యులకు రావడం పూర్వ జన్మ సుకృతం గా భావిస్తున్నానన్నారు. కొన్ని కోట్ల మంది భక్తులు త్రివేణి సంగమానికి తరలివచ్చి పుణ్యస్తానాలు ఆచరించినట్టు అని అలాగే మహా కుంభమేళా ప్రపంచంలోనే అతిపెద్ద హిందూ ఉత్సవం అధ్యాత్మిక పరిమళలు వెదజల్లే మహోత్తర సమ్మేళనం అని, 144 ఏళ్లకొకసారి వచ్చే అధ్యాత్మిక సమ్మేళనం అని, ఆహ్వానం లేకుండానే కోట్లాదిమంది హాజరయ్యే వేడుక అని, భారతీయ ఆద్యాత్మికతకు, ఆత్మకు ప్రతిరూపంకంగా భావించే మహా కుంభమేళాకు భారత దేశం హిందూసమాజానికి ప్రత్యేకమైనదని అన్నారు. అలాగే జనసేన పార్టీ అధ్యక్షులు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ ఆశయాలు ముందుకు వెళ్లాలని, ఆయనకు ఆయురారోగ్యాలు,అష్టైశ్వర్యాలు,ప్రసాదించాలని ఆ స్వామి వారిని మొక్కు కోవడం జరిగింది. భారతదేశ చరిత్రలో కుంభమేళాకు ఎంతో ప్రాధాన్యత ఉంటుందని, ప్రయోజరాజ్ నిర్వహించనున్న ఈ మహా కుంభమేళా ప్రపంచవ్యాప్తంగా ఉన్న హిందూ భక్తులకు, సాధువులకు, ఒక పెద్ద ఆధ్యాత్మిక సదస్సుగా నిలుస్తుందని, ఈ మహా కుంభమేళాకు 850 ఏళ్లకు పైగా చరిత్ర ఉందని,చెబుతుంటారు.. ఈ మహా కుంభమేళాను ఆదిశంకరాచార్యులు ప్రారంభించారని తెలిపారు.అలాగే గిరిజన ప్రాంత ప్రజలపై ఆ స్వామి వారి యొక్క ఆశీస్సులు ఉండాలని, గిరిజన ప్రజానీకం కి ఆరోగ్యం ప్రసాదించాలని కోరుకుంటున్నాం అన్నారు. అలాగే స్వామి వారి విశిష్ట తెలుపుతూ ఖగోళ శాస్త్రం ప్రకారం కుంభం అనేది ఒక రాశిని సూచిస్తుందని, ఈ రాశిలో కుంభమేళాను నిర్వహిస్తారని, సూర్యుడు, బృహస్పతి సంచారం ఆధారంగా ఈ కుంభమేళా తేదీలు నిర్ణయిస్తారు అని తెలిపారు.సూర్యుడు, బృహస్పతి సింహరాశిలో ఉన్నప్పుడు.నాసిక్ త్రయంబకేశ్వర్ లో కుంభమేళా నిర్వహిస్తారు అని అన్నారు. సనాతన ధర్మన్ని రక్షించడం హిందూ యొక్క బాధ్యత అని, ధర్మో రక్షతి రక్షితః అని వివరణ ఇచ్చారు. అలాగే మన మతాన్ని గౌరవించడం మన సంప్రదాయం అని పర మతాన్ని ప్రేమించాలని అన్నారు. కులాలకు మతాలకు అతీతమైన పార్టీ జనసేన పార్టీ అని జనసేన పార్టీ స్థాపన నుండి జనసేన పార్టీ సిద్ధాంతాలలో ఒక సిద్ధాంతం కులాలను మతాలను కలిపే ఆలోచన విధానం అని అన్నారు. హిందూ సాంప్రాదాయ్యాన్ని ప్రేమిస్తాను, పరమతాన్ని గౌరవిస్తానన్నారు..కులాలకు మతాలకు అతీతంగా కుటుంబ సభ్యులుగా ముందుకు వెళ్ళి రాష్ట్రాన్ని కాపాడుకోవాలని రాష్ట్ర ప్రజానికానికి పిలుపునిచ్చారు.

# ఆర్టీసీ బస్టాండ్ నందు మౌలిక వసతులు కల్పించాలి

**బస్టాండ్ నందు మౌలిక వసతులు కల్పించడంలో ఆర్టీసీ అధికారుల నిర్లక్ష్యం**

**అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా**

**దేవనకొండ మార్చి03సూర్య న్యూస్** మండల కేంద్రమైన దేవనకొండ ఆర్టిసి బస్టాండ్ నందు ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా మౌలిక వసతులు కల్పించాలని ఏఐవైఎఫ్





మండల అధ్యక్ష, కార్యద ర్శులు బి. రవికుమార్, ఎమ్.రామాంజనేయులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సోమవారం అఖిల భారత యువజన సమాఖ్య ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ధర్నాను ఉద్దేశించి వారు మాట్లాడుతూ..మండల కేంద్రమైన దేవనకొండ ఆర్టీసీ బస్టాండ్ నందు మౌలిక వసతులు లేక గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే ప్రయాణికులకు తీవ్ర అసౌకర్యంగా ఉందన్నారు. వృద్ధులు, గర్భిణీలు, బాలింతలు మలమూత్ర విసర్జన కోసం బస్టాండ్ కి వెళ్తే అక్కడ సరైన సదుపాయాలు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. 44 గ్రామాలకు కేంద్ర బిందువైన దేవనకొండ ఆర్టిసి బస్టాండ్ నందు వసతులు కల్పించాలని గతంలో అనేక మార్లు యువజన సమాఖ్య ఆధ్వర్యంలో ఆర్టీసీ అధికారులకు విన్నవించినప్పటికీ పట్టించు కోకపోవడం వల్ల ఆర్టీసీ బస్టాండ్ లో సమస్యలు ఎక్కువ అయ్యాయని ఆరోపించారు. బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో దుర్గంధ భరితంగా ఉండడం వలన ప్రయాణికులు కూడా బస్టాండ్లో కూర్చోవడానికి విముఖత చూపడం పరిపాటిగా మారిందన్నారు. తక్షణమే సంబంధిత ఆర్టీసీ యాజమాన్యంతో మాట్లాడి దేవనకొండ ఆర్టీసీ బస్టాండ్ నందు మౌలిక సదుపాయాలు కల్పించి ప్రయాణికులకు అసౌకర్యం లేకుండా తగు చర్యలు తీసుకునేలా చొరవ చూపాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) ఆధ్వర్యంలో ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం నాయకులు మహబూబ్ బాషా, నరేష్, భాస్కర్, వీరాంజనేయులు, రామంజి, కృష్ణ, చాంద్ బాషా, రవికుమార్, మధుబాబు, మిన్నల్లా తదితరులు పాల్గొన్నారు.

శ్రీ చైతన్య హైస్కూల్లో పోలీస్ అధికారుల...

# అవగాహన సదస్సు

**వేంపల్లి మార్చి 03సూర్య న్యూస్:** వేంపల్లి లో శ్రీ చైతన్య హైస్కూల్లో నేడు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేష్ రెడ్డి (సిఐ) సబ్ ఇన్స్పెక్టర్ తిరుపాల్ నాయక్( ఎస్సై) ఇతర పోలీస్ సిబ్బంది హాజరై, విద్యార్థులను ప్రోత్సహిస్తూ కీలక అంశాలపై ప్రసంగించారు. పోలీస్ అధికారులు క్రీడలు మరియు వ్యాయామం శారీరక, మానసిక ఆరోగ్యానికి ఎంతో అవసరమని వివరించారు. విద్యార్థులు రోజు కనీసం కొన్ని నిమిషాలపాటు వ్యాయామం, క్రీడా కార్యక్రమాల్లో పాల్గొంటే మంచిది అని సూచించారు. ముఖ్యంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ మీ భవిష్యత్తును మెరుగుపరిచేందుకు క్రమశిక్షణతో చదవాలి. తల్లిదండ్రులు గర్వించేలా మంచి ప్రవర్తన మరియు విజయం సాధించాలి, అని సూచించారు. ఈ సందర్భంగా చైతన్య హైస్కూల్ చైర్మన్ బి. చక్రపాణి రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులు క్రమశిక్షణ, పరస్పర గౌరవం మరియు చదువుపై దృష్టి పెడితే, వారు భవిష్యత్తులో గొప్ప స్థాయికి చేరుకోవచ్చు అని చెప్పారు. అలాగే, పోలీస్ శాఖ విద్యార్థులకు ఇచ్చిన మార్గదర్శకాన్ని పాటించి, సమాజానికి ఉపయోగపడేలా ఎదగాలని సూచించారు. పోలీస్ అధికారులు విద్యార్థులతో ఒక ఆటను నిర్వహించారు. విజేతలకు ప్రత్యేకంగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమం విద్యార్థులకు కొత్త ఉత్సాహాన్ని ఇచ్చింది. విద్యార్థులు పోలీస్ అధికారుల సందేశాన్ని శ్రద్ధగా విన్నారు మరియు వారితో సంభాషించి తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఈ అవగాహన కార్యక్రమం విజయవంతంగా సాగగా, స్కూల్ సిబ్బంది, విద్యార్థులు, పోలీస్ అధికారులు అందరూ దీని గురించి హర్షం వ్యక్తం చేశారు.




కలెక్టరేట్ లోని కార్యాలయాలు, పరిసరాలు

# పరిశుభ్రముగా ఉంచాలి

**జిల్లా రెవెన్యూ అధికారి సి.వెంకట నారాయణమ్మ**

**కర్నూలు మార్చి 03 సూర్య న్యూస్** కలెక్టరేట్ లోని కార్యాలయాలు మరియు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కార్యాలయ సముదాయం లోని





కార్యాలయాల అధికారులను జిల్లా రెవెన్యూ అధికారి కోరారు. సోమవారం సాయంకాలం డిఆర్ఓ ఛాంబర్ లో కలెక్టరేట్ లోని కార్యాలయాల అధికారుల సమావేశం నిర్వహించి అన్ని కార్యాలయాలలో ఫైల్స్ దుమ్ము – ధూళి , బూజు లేకుండా చూసుకోవాలని అందుకు కార్యాలయంలోని అటెండర్ లను బాధ్యులుగా చేసి పరిశుభ్రంగా ఉంచుకోవాలని మరియు కార్యాలయాల వెలుపల కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. ముఖ్యంగా కాంప్లెక్స్ లోని మొదటి అంతస్తు మరియు రెండవ అంతస్తులలో ఉన్న కార్యాలయాల కిటికీల నుండి చెత్త బయటకి వేస్తున్నట్లు తెలుస్తున్నది , కాబట్టి ఆ కార్యాలయాల అధికారులు ఆ విధంగా జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. కలెక్టరేట్ కాంప్లెక్స్ లోని క్యాంటీన్ నిర్వా హకులు తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని మరియు జంతువులను ఆకర్షించే విధంగా తినుబండారాలు పడవే యరాదని ఆ విధంగా చేయనిచో వారిని ఖాళీ చేయించవలసి వస్తుందని హెచ్చరించారు.కలెక్టర్ కార్యాలయాల సముదాయం ను పరిశుభ్రంగా ఉంచే సూచనలు తెలుపు సైన్ బోర్డులు మరియు అవసరమైన ప్రదేశాలలో డస్ట్ బిన్ ల ఏర్పాటు చేయవలసిందిగా కలెక్టరేట్ ఏవో జయశ్రీ ని ఆదేశించారు.ఈ సమావేశానికి ట్రైనీ కలెక్టర్ చల్లా కళ్యాణి, డిపిఓ భాస్కర్, డి సి ఓ రామాంజనేయులు ,డి ఆర్ డి ఎ పిడి వెంకటరమణయ్య, కలెక్టరేట్ ఏవో జయశ్రీ , ఇతర కార్యాలయాలు పరిపాలన అధికారులు పాల్గొన్నారు.

ఉమ్మడి తూర్పు,పశ్చిమ గోదావరి జిల్లాల

# పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్

**నిరవధికంగా కొనసాగనున్న కౌంటింగ్ ప్రక్రియ ..షిఫ్టుల వారీగా 700 మంది సిబ్బంది నియామకం**

**కౌంటింగ్ ప్రక్రియను పర్యవేక్షిస్తున్న ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఏలూరు జిల్లా కలెక్టర్ వేట్రి సెల్వి**

**రాజమహేంద్రవరం (సిటీ ) మార్చి 03సూర్య న్యూస్:** ఉమ్మడి తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు ఏలూరులో ప్రారంభం అయింది. ఏలూరు సర్ సీ.ఆర్.రెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో కౌంటింగ్ ప్రక్రియకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. కౌంటింగ్ ప్రక్రియను ఎన్నికల రిటర్నింగ్ అధికారి / ఏలూరు జిల్లా కలెక్టర్ వెట్టర్ సెల్వి పర్యవేక్షిస్తున్నారు. ఓట్ల లెక్కింపు కేంద్రం వద్ద పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఫిబ్రవరి 27వ తేదీ జరిగిన ఉమ్మడి తూర్పు పశ్చిమగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల






పోలింగు లో 2 లక్షల 18 వేల 902 మంది పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఏలూరులో మొదలైన ఎన్నికల కౌంటింగ్ ఫలితం కోసం 35 మంది అభ్యర్థులు ఎంతో ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు.ప్రాధాన్యత క్రమంలో జరగనున్న ఈ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ పూర్తి కావడానికి దాదాపు 36 గంటల సమయం పట్టే అవకాశం ఉంది. ఇందుకోసం నిరవధికంగా కౌంటింగ్ ప్రక్రియను కొనసాగిస్తూ షిఫ్టుల వారీగా 700 మంది సిబ్బందిని ఎన్నికల అధికారులు నియమించడం జరిగింది.

ట్రాన్స్కో ఏఈ తీరుపై...

# నేమకల్ గ్రామస్తులు ఆగ్రహం

**ఆర్ ఓ ప్లాంట్ కు విద్యుత్ కలెక్షన్ కట్**

**త్రాగు నీరు లేక గ్రామస్తుల ఇబ్బంది**

**పంచాయతీ అధికారులు చెబుతున్న నిర్లక్ష్యం**

**చిప్పగిరి మార్చి 03 సూర్య న్యూస్ :** మండల పరిధిలోని నేమకల్లు గ్రామ పంచాయతీలో ఆర్వో వాటర్ ప్లాంట్ కు విద్యుత్తు సరఫరా ఆపివేయడం తో గ్రామ ప్రజలు ట్రాన్స్ కో ఏఈ ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం గ్రామ ప్రజలు విలేకరులతో మాట్లాడుతూ నేమకల్లు గ్రామపంచాయతీలో వాటర్ ప్లాంట్ ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. అయితే ఈ ప్లాంట్ నుండి త్రాగునీటి సమస్య తలెత్తకుండా పంచాయతీ అధికారులు త్రాగునీరు మినరల్ వాటర్ సరఫరా చేస్తున్నారని పేర్కొన్నారు. కరెంట్ బిల్లు కట్టలేదని సాకుతో, విద్యుత్ సరఫరా ఆపివేయడం తో పంచాయతీ అధికారులు బిల్లు కడతామని చెప్పినప్పటికీ వినకుండా, ప్రజల ఇబ్బందులతో ట్రాన్స్కో ఏఈ చెలగాటపడుతున్నారని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. విద్యుత్ కట్ చేయడంతో ఆర్వో మినరల్ వాటర్ ప్లాంట్ కు త్రాగునీరు నిలిపివేయబడిందని ఆరోపించారు. ఈ విషయంపై గ్రామస్తులు గ్రామ పంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లగా, డిమాండ్ నోటీసు పంపించారు. విద్యుత్ ఏఈ బిల్లు గ్రామపంచాయతీ నుండి కడతామని చెప్పినప్పటికీ వినకుండా ట్రాన్స్కో ఏఈ విద్యుత్తు మినరల్ వాటర్ ప్లాంట్ కు తొలగించడం బాధాకరమని అన్నారు.దీంతో గ్రామస్తులు వెంటనే నేమకలు వాటర్ ప్లాంట్ కు తొలగించిన విద్యుత్ కలెక్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ట్రాన్స్కో ఏఈ తీరుపై పెద్ద ఎత్తున గ్రామస్తులందరితో కలిసి ఆందోళన చేపడుతామన్నారు. ఈ విషయంపై ట్రాన్స్ ఏఈ నీ వివరణ కొరగా విద్యుత్తు బిల్లు చెల్లించనందుకు తొలగించినట్లు నిర్లక్ష్య సమాధానం చెప్పారు. ఇన్చార్జి ఈఓఆర్డి వివరణ కోరగా నేమకల్ గ్రామంలో వాటర్ ప్లాంట్ కు విద్యుత్ తొలగించి, త్రాగునీటి ఇబ్బందులు పడుతున్నారని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారన్నారు.విద్యుత్ ఏఈ కి గ్రామపంచాయతీ నుండి కరెంట్ బిల్లు కడతామని చెప్పినప్పటికీ వినకుండా కనెక్షన్ తొలగించారని,ఇది చాలా బాధాకరమన్నారు. గ్రామపంచాయతీలో వాటర్ ప్లాంట్ ఉందని, బిల్లు చెల్లించాల్సిన బాధ్యత కూడా గ్రామపంచాయతీకి ఉందన్నారు. కచ్చితంగా విద్యుత్ బిల్లు చెల్లిస్తామన్నారు. అయితే ఏఈ వినకుండా విద్యుత్ వ్యాపారం చేస్తున్నారని,ఇది సమంజసం కాదన్నారు. గ్రామాల్లో విద్యుత్ వ్యాపారం చేసేటప్పుడు గ్రామపంచాయతీ కూడా చలానా చెల్లించాల్సి ఉందన్నారు. అలాంటిది కష్టమర్ల దగ్గర కరెంట్ బిల్లు కట్టించుకుంటూ విద్యుత్ అధకారులు పంచాయతీలకు మాత్రం ఎలాంటి రుసుము చెల్లించడం లేదన్నారు. ఇవన్నీ పెట్టుకొని నిర్లక్ష్యంగా త్రాగునీటి వాటర్ ప్లాంట్ కు విద్యుత్ కట్ చేయడంతో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారని పేర్కొన్నారు.

యం.యల్.సి గా అవకాశం దక్కనున్న

# తెలుగుదేశం పార్టీ నెట్టెం రఘురాం..!

**ఎన్టీఆర్ బ్యూరో మార్చి 03 సూర్య న్యూస్ :** ఎమ్మెల్యే కోటా లో ఎమ్మెల్సీ ఎన్నికల పై ప్రధానంగా అసెంబ్లీ ఆవరణలో ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు తో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ల భేటీ



గంటపాటు చర్చలు కొనసాగాయి.ఈ చర్చలలో కొలిక్కి వచ్చిన అభ్యర్థులు వీరేనని విశ్వనీయ సమాచారం ,తెలుగుదేశం నుండి నెట్టెం రఘురాం,బీటీ నాయుడు మళ్లీ కొనసాగింపు జనసేన పార్టీ నుండి నాగేంద్రబాబు బీజేపీ నుంచి మాధవ్ లున్నారు.జగ్గయ్యపేట నియోజకవర్గానికి ఎమ్మెల్యే కోటా లో యం.యల్.సి ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రివర్గ విస్తరణలో సుమారు ఇరవై ఐదు సంవత్సరాలుగా నియోజకవర్గానికి దక్కని మంత్రి పదవులు నెట్టెం రఘురాం కి ఎమ్మెల్యే కోటా లో యం.యల్.సి చేయడం ద్వారా తెదేపా అధిష్టానం మళ్ళి మంత్రి గా చేస్తే నియోజకవర్గం మంత్రి పదవి అలంకరించడంతో నెట్టెం రఘురాం చరిత్ర తిరిగి రాసే అవకాశం ఉంటుందని,తెలుగు దేశం పార్టీ అభిమానులు తెదేపా అధిష్టానాన్ని కోరుకుంటున్నారు.

# పొగాకు కోనుగోలు కమిషన్ ఏజంట్ల ధగా..!

**తూకంలో తేడాల గుట్టు రట్టు..!**

**పల్నాడు మార్చి 03సూర్య న్యూస్ :** తూకల్లో అవకతవకలకు పాల్పడు రైతులను మోసం చేస్తున్న కమిషన్ ఏజెంట్ల బండారాన్ని సోమవారం తూనికల కొలతల శాఖ అధికారి బట్టబయలు చేశారు. సత్తెనపల్లి రూరల్ మండలం కట్టవారిపాలెం మెయిన్ రోడ్డు పక్కన పొగాకు పొలాల్లో రైతుల వద్ద నుండి కమిషన్ ఏజెంట్లు పొగాకు కొనుగోలు చేస్తున్నారు. అటుగా వస్తున్న తూనికల కొలతల శాఖ అధికారి గమనించి, కమీషన ఏజెంట్ల వద్ద ఉన్న కాటాలను ఆకస్మికంగా తనిఖీ చేయడంతో కమిషన్ ఏజెంట్ల గుట్టురట్టయింది. రైతులను 10 కేజీలకు ఒకటి,



రెండు కేజీల చొప్పున తూకంలో తేడా చూపిస్తూ రైతులను కమిషన్ ఏజెంట్లు దగా చేస్తున్నారని, తూనికల కొలతల శాఖ అధికారి సీఐ ఎస్ కే జాన్ సైదా అన్నారు. రిమోట్ కంట్రోల్ ద్వారా వేయింగ్ మిషన్ లను ఆపరేట్ చేస్తున్నారని, ఇలాంటి కార్యక్రమాలకు పాల్పడిన వారిపై చట్టపరమైన, శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని, తూనికల కొలతల శాఖ అధికారి సీఐ ఎస్ కే జాన్ సైదా వారిని హెచ్చరించారు. రైతులు ఎవరు మోసపోవద్దని ఏదైనా అనుమానం వస్తే వెంటనే మమ్మల్ని సంప్రదించాలని రైతులను కోరారు.